WWW.VAARTHA.COM epaper.vaartha.com

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మహబూబ్‌నగర్ : fb.com/vaartha

PUBLISHED FROM MAHABUBNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

12-1-2023 గురువారం సంపుటి : 28 సంచిక : 343, పేజీలు : 10+4 వెల : 6.50

మొజాయిక్ గత వారం రోజుల్లో...

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



ప్రపంచ వ్యాప్తంగా వసూళ్లలో సునామి సృష్టించిన ట్రిపుల్ ఆర్ చిత్రం మరో విశిష్ట పురస్కారం దక్కించుకుంది. ప్రపంచ చలన చిత్రరంగంలో ప్రతిష్టాత్మకంగా భావించే గోల్డెన్‌గ్లోబ్ అవార్డును ఆర్‌ఆర్‌ఆర్ సొంతంచేసుకుంది. ఒరిజినల్‌సాంగ్ విభాగానికిగాను ట్రిపుల్ ఆర్‌నుంచి 'నాటు నాటు' పాటకు పురస్కారం వరించింది.

# తెలుగుపాటకు 'గోల్డెన్ గ్లోబ్'

## 'ఆర్ఆర్ఆర్' చిత్రంలోని 'నాటునాటు' పాటకు అంతర్జాతీయ పురస్కారం

## అమెరికా వేడుకల్లో అవార్డు అందుకున్న సంగీత దర్శకుడు కీరవాణి

## వేడుకల్లో పాల్గొన్న దర్శకుడు రాజమౌళి, రామ్‌చరణ్, ఎన్టీఆర్ తదితరులు

**న్యూఢిల్లీ,జనవరి 11:** ప్రపంచ వ్యాప్తంగా వసూళ్లలోసునామి సృష్టించినట్రిపుల్ ఆర్ చిత్రం మరో విశిష్ట పురస్కారం దక్కించుకుంది. ప్రపంచ చలనచిత్రరంగంలో ప్రతిష్టాత్మకంగా భావించే గోల్డెన్‌గ్లోబ్ అవార్డును ఆర్‌ఆర్‌ఆర్ సొంతంచేసుకుంది. ఒరిజినల్‌సాంగ్ విబాగానికిగాను ట్రిపుల్ ఆర్‌నుంచీ నాటు నాటు' పాటకు పురస్కారం వరించింది. ≫2

# కొత్త చీఫ్ సెక్రెటరీగా శాంతికుమారి

## సోమేశ్ కుమార్ స్థానంలో నియమితురాలైన సీనియర్ ఐఎఎస్ అధికారి

## తెలంగాణకు తొలి మహిళా సిఎస్ ఆమె.. 2025 వరకు పదవిలో కొనసాగింపు



కొత్త సిఎస్‌గా నియమితులైన శాంతికుమారిని అభినందిస్తున్న సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి11:** తెలంగాణకు తదుపరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎవరన్న దానిపై ఉత్కంఠ వీడింది. సోమేశ్‌కుమార్ స్థానంలో కొత్త సిఎస్‌గా సీనియర్ ఐఎఎస్ అధికారి శాంతికుమారి పేరును ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఖరారు చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా శాంతికుమారి 2025 ఏప్రిల్ వరకు కొనసాగనున్నారు. 1989 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి శాంతి కుమారి.. గతంలో సిఎం కార్యాలయంలో పనిచేశారు. తెలంగాణ తొలి మహిళా సిఎస్‌గా శాంతి కుమారి రికార్డు సృష్టించారు. ప్రస్తుతం ఆమె అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. గతంలో వైద్యారోగ్య శాఖ బాధ్యతలను నిర్వర్తించారు. సిఎంవోలో స్పెషల్ ఛేజింగ్ సెల్ బాధ్యతలను కూడా నిర్వహించారు. కెసిఆర్ మంత్రిగా ఉన్న సమయంలో మెదక్ కలెక్టర్‌గా శాంతికుమారి సేవలందించారు. డీఓపీటి ఆదేశాలకు అనుగుణంగా సోమేశ్‌కుమార్‌ను విధుల నుంచి రిలీవ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు కొత్త సిఎస్‌ను నియమించాల్సి వచ్చింది. ఈ విషయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఏ నిర్ణయం తీసుకుంటారన్న దానిపై తొలి నుంచి ఆసక్తి నెలకొంది. రాష్ట్ర కేడర్‌లో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హోదాలో వసుధా మిశ్రా,రాణి కుమిదిని,శాంతికుమారి,శశాంక్ గోయల్.. సునీల్ శర్మ, రజత్‌కుమార్, ≫2



బుధవారం తుమ్మల నివాసంలో మంత్రి పువ్వాడ తదితరులు

# తుమ్మల ఇంటికి హరీష్, పువ్వాడ

## 18న ఖమ్మం సభ జయప్రదం కోసం రంగంలోకి మంత్రులు

**ఖమ్మం, ప్రభాతవార్త:** ఈ నెల18న ఖమ్మంలో జరపతల పెట్టిన బీఆర్ఎస్ జాతీయ సభకు ముమ్మర ఏర్పాటు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం ఖమ్మం వచ్చిన హరీష్‌రావు కొంత కాలం నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న మాజీ మంత్రి తుమ్మలను కలవడంపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. తుమ్మలతో మంత్రి హరీశ్‌రావు కాసేపు ముచ్చటించారు. 18న సభ విజయవంతానికి కృషి చేయాలని కోరారు. తొలుత ఖమ్మంలో బహిరంగ సభ ప్రదేశాన్ని పరిశీలించిన అనంతరం మంత్రి హరీశ్‌రావు మధిరకు వెళ్లారు. అక్కడ జనసమీకరణ కోసం సభ నిర్వహించి తిరుగు ప్రయాణంలో జిల్లాకు చెందిన మంత్రి పువ్వాడతో కలిసి తుమ్మల స్వగ్రామమైన దమ్మపేట మండలం గండుగలపల్లిలోని తుమ్మల నివాసానికి వెళ్లారు. అక్కడే డిన్నర్ చేసిన మంత్రులు సభ విజయవంతానికి గాను తుమ్మల సహకారాన్ని కోరారు. కాగా సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకే గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న తుమ్మలను హరీశ్‌రావు కలిసినట్లు తెలుస్తోంది.

# వివాదాలకు ఇక చెక్!



కాంగ్రెస్ కొత్త ఇన్‌చార్జి మాణిక్‌రావుకు స్వాగతం పలుకుతున్న రేవంత్ తదితరులు

## గెలుపే లక్ష్యంగా అంతా పనిచేయాలి

## కాంగ్రెస్ కొత్త ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే

## నేతలతో వరుస భేటీలు

## నేడు జిల్లా అధ్యక్షులు.. అనుబంధ కమిటీల చైర్మన్లతో భేటీ

## గాంధీభవన్‌కు రానన్న కోమటిరెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి11:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీగెలుపే లక్ష్యంగా పనిచేయాలని నేతలకు నూతన కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలను అడిగి తెలుసుకోవడంతో పాటు పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్పష్టం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్‌గా నియమితులైన తర్వాత తొలిసారిగా బుధవారం ఉదయం మాణిక్‌రావు థాక్రే హైదరాబాద్‌కు వచ్చారు. వరుస అపజయాలు,పార్టీలో అంతర్గత కుమ్ములాటలు,మరికొన్ని నెలల్లో అసెంబ్లీ ఎన్నికల పోరు నేపథ్యంలో రాష్ట్ర కాంగ్రెస్‌లో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టిన కాంగ్రెస్ అధిష్ఠానం మాణిక్కం ఠాగూర్ స్థానంలో మహారాష్ట్రకు చెందిన మాణిక్‌రావు ఠాక్రేకు బాధ్యతలు అప్పగించింది.తొలిసారిగా రాష్ట్రానికి వచ్చిన థాక్రేకు కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు. శంషాబాద్ ఏయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయనకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నేత భట్టి విక్రమార్కతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గాంధీభవన్‌కు చేరుకున్నారు. గాంధీభవన్‌లో సైతం ఆయనకు ఘన స్వాగతం పలికారు. గాంధీభవన్‌లో లాల్ బహుదూర్ శాస్త్రీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రెండు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటించనున్న మాణిక్‌రావు ఠాక్రే.. తొలి రోజు నేతలతో వరుస భేటీలతో తీరిక లేకుండా గడిపారు. తొలుత రాష్ట్ర ఇన్‌చార్జ్ ఎఐసిసి కార్యదర్శులు బోసురాజు, నదీమ్ జావిద్, రోహిత్ చౌదరిలతో గంట పాటు సమావేశమైన ఆయన ≫7

# గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాలకు హైకోర్టు అనుమతి

## వారంలోపు ఫలితాలు విడుదలకు టిఎస్‌పిఎస్‌సి కసరత్తు

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాలు వెల్లడించేందుకు రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ)కు హైకోర్టు అనుమతి ఇచ్చింది. ప్రిలిమ్స్ ఫలితాల వెల్లడికి హైకోర్టు అనుమతించడంతో వారం రోజుల్లోపు గ్రూప్-1 ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల చేయడానికి టీఎస్‌పీఎస్‌సీ కసరత్తు చేస్తోంది. గ్రూప్-1 ఉద్యోగాలకు తనను స్థానికురాలిగా పరిగణించాలని 6వ తరగతి మినహా ఒకటి నుంచి పీజీ వరకు తెలంగాణలో చదివిన పి నిహారిక అనే అభ్యర్థి జులైలో హైకోర్టును ఆశ్రయించారు. రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం 7వ తరగతికి ≫2




# 15న వందేభారత్ రైలు ప్రారంభం

## తెలుగు రాష్ట్రాలకు సంక్రాంతి కానుక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి11:** తెలుగు రాష్ట్రాల ప్రజలకు కేంద్రం సంక్రాంతి కానుక అందజేయనుంది. సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య నడవనున్న' వందేభారత్ ఎక్స్‌ప్రెస్' రైలు ప్రారంభోత్సవం షెడ్యూల్ మారింది. ఈనెల 19న సికింద్రాబాద్ స్టేషన్ నుంచి వందే భారత్ రైలును మోడీ ప్రారంభిస్తారని తొలుత ప్రకటించారు. కానీ ప్రధాని మోడీ హైదరాబాద్ పర్యటన వాయిదా పడింది. దీనికి తోడు పండుగ సమయంలో తెలుగు ప్రజలకు కానుక ఇచ్చేందుకు నాలుగు రోజుల ముందే ఈ రైలును ప్రారంభించనున్నారు, ఈనెల 15న ఉదయం 10 గంటలకు ఢిల్లీ నుంచి ప్రధాని మోడీ వర్చువల్‌గా వందే భారత్ రైలును ప్రారంభించనున్నారు. సికింద్రబాద్ రైల్వే స్టేషన్‌లో జరిగే కార్యక్రమాల్లో రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి పాల్గొంటారని రైల్వే శాఖ అధికారులు తెలిపారు. దేశంలోని 8వ వందే భారత్ రైలు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి వరంగల్,ఖమ్మం,విజయవాడ, రాజమహేంద్రవరం మీదుగా దాదాపు 8.40 గంటల్లో విశాఖపట్నం చేరుకోనుంది. తెలుగు రాష్ట్రాలు ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ నిర్వహణ పర్యవేక్షణలో భాగంగా బుధవారం విశాఖ రైల్వే స్టేషన్‌కు చేరుకుంది. పూర్తిగా చైర్ కార్ బోగీలున్న ఈ రైలుఅత్యంత వేగంగా గమ్యస్థానాలకు చేర్చుతుందని, అందువల్లే వందే భారత్ రైలుకు ప్రయాణికుల తాకిడి అధికంగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.



# బీజాపూర్ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్

## మావోయిస్టు కీలక నేత హిడ్మా హతం?

## ప్రకటన చేయని పోలీసులు, మావోయిస్టులు

**హైదరాబాద్, చర్ల, జనవరి 11, ప్రభాతవార్త:** నక్సలైట్లకు పెట్టనికోటగా వుంటూ వస్తున్న ఛత్తీస్‌ఘఢ్‌లో మావోయిస్టులకు మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. బీజాపూర్ అడవుల్లో బుధవారం ఉదయం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ కీలకనేత, కేంద్ర కమిటీ సభ్యుడు, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఎ) కమాండర్‌గా వున్న మడివి హిడ్మా సహా పలువురు నక్సలైట్లు మరణించినట్లుగా తెలుస్తోంది. అయితే హిడ్మా మృతిచెందిన విషయమై అటు ఛత్తీస్‌ఘఢ్, తెలంగాణ పోలీసులు ఎటువంటి ప్రకటన విడుదల చేయకపోవడం గమనార్హం. మావోయిస్టు పార్టీ నుండి కూడా మీడియాకు ఎలాంటి సమాచారం అందలేదు. మరోవైపు ఈ ఎన్‌కౌంటర్ పై బస్తర్ ఐజి సుందర్‌రాజ్ స్పందిస్తూ ఎదురు కాల్పులు జరిగిన మాట నిజమేనని, ఇందులో పోలీసుల తరపున ఎలాంటినష్టం జరగలేదని, నక్సల్స్‌కొందరు మరణించిన మాట వాస్తవమేనని, చనిపోయిన నక్సలైట్లను గుర్తించే పనిలో వున్నామని తెలిపారు.

ఛత్తీస్‌ఘఢ్‌లోని బీజాపూర్ అడవుల్లో సిఆర్‌పిఎఫ్ బలగాలు మావోయిస్టులపై మరోసారి పైచేయి సాధించాయి. కేంద్ర బలగాలతో పాటు స్థానిక పోలీసులు బుధవారం ఉదయం కూంబింగ్ చేబట్టారు. ఈ ప్రాంతంలో నక్సలైట్లు సమావేశమవుతున్నారని పక్కా సమాచారం అందడంతో పోలీసు బలగాలు వ్యూహాత్మకంగా ఆ ప్రాంతాన్నిచుట్టుముట్టారు. అయితే పోలీసు బలగాల మొహరింపును చివరి నిమిషంలో గుర్తించిన మావోయిస్టులు ఎదురు తిరగడంతో కాల్పులు చోటుచేసుకున్నాయి. పోలీసులతో పాటు మావోయిస్టులు పరస్పరం కాల్పులు జరపడంతో ఆ ప్రాంతం రెండు గంటలకు పైగా కాల్పుల మోతతో దద్దరిల్లి పోయిందని స్థానికులు చెబుతున్నారు. ఎదురు కాల్పులు జరిగిన అటవీ ప్రాంతం బీజాపూర్, సుక్మా జిల్లాలకు సరిహద్దులో వుంటుంది. కాగా ఎదురు కాల్పుల సమయంలో పోలీసులపై ఎదురుదాడి చేసి ≫2



# 26వేల వజ్రాలతో ఉంగరం

**లక్నో, జనవరి11:** ఉత్తరప్రదేశ్‌లోని మేరఠ్‌కు చెందిన డాజ్లింగ్ జ్యువెలరీ అనే ఆభరణాల తయారీ సంస్థ ప్రపంచంలోని ఎక్కువ వజ్రాలు పొదిగిన ఉంగరాన్ని తయారుచేసింది. 26,200 వజ్రాలతో పువ్వు ఆకారంలో ఉన్న ఉంగరం చూపరులను ఆకట్టుకుంటోంది. సంస్థ యజమాని విపుల్ అగర్వాల్ ఈ ఉంగరానికి 'దేవ్ ముద్రిక' అని పేరు పెట్టారు. ఇంతకుముందు దక్షిణాదికి చెందిన ఓ సంస్థ 24వేల వజ్రాలు పొదిగిన ఉంగరాన్ని తయారుచేసిందని విపుల్ తెలిపారు. ఉంగరం డిజైన్‌ను మొదట సాఫ్ట్‌వేర్ ద్వారా రూపొందించి తర్వాత కళాకారులతో తయారు చేయించినట్లు వివరించారు. 8 నుంచి 10 మంది కళాకారులు మూడు నెలల పాటు కష్టపడ్డారు. దీన్ని రెండు వేళ్లకు పెట్టుకోవచ్చు. ఈ ఉంగరానికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో చోటు కోసం దరఖాస్తు చేశామని, స్థానం సంపాదించాక ధర నిర్ణయిస్తామని విపుల్ అగర్వాల్ తెలిపారు.

# బీజాపూర్ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్

తప్పించు కునేందుకు నక్సలైట్లు ప్రయత్నించినట్లుగా తెలుస్తోంది. అయితే పోలీసు బలగాల సంఖ్య భారీగా వుండడం, వారు వ్యూహాత్మకంగా వ్య వహరించడంతో నక్సలైట్ల తర పున భారీ నష్టం వాటిల్లిందని సమాచారం. ఇదే సమయంలో ఘ టనా స్థలంలో నక్సలైట్లకు చెందిన ఆయుధాలు భారీగా పడివుండగా వాటిని సిఆర్‌పిఎఫ్ బలగాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. కూంబింగ్ సమయంలో పోలీసుల తరపున హెలికాప్టర్ ఉపయోగించారని సమాచారం.

బీజాపూర్, సుక్మా జిల్లాల సరిహద్దులో అటవీ ప్రాంతంలో బుధవారం జరిగిన ఎదురు కాల్పుల్లో మరణించినట్లుగా వార్తలు వస్తున్న మావోయిస్టు నేత హిడ్మాది ఛత్తీస్ ఘడ్‌లోని జేగురుగొండ పోలీసుస్టేషన్ పరిధిలోని పువ్వర్తి గ్రామం. హిడ్మా 17ఏళ్ళ వయస్సులో తుపాకీ చేతపట్టి ఉద్యమంలో అంచెలంచెలుగా ఎదిగి కేంద్ర కమిటీ స భ్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. పీఎల్‌జీఏ బెటాలియన్ దళాలకు ఆయుధాల వినియోగ శిక్షణ హిడ్మా నేతృత్వంలో జరుగుతుందని తెలిసింది. హిడ్మా భార్య కూ డా దళంలోనే పనిచేస్తుంది. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో భద్రతా బలగాలపై హిడ్మా నేతృత్వంలో మావోయిస్టులు ఇప్పటి వరకు సుమారు 22 సార్లు దాడులు చేసి వంద మం దికి పైగా పోలీసులను హత్యచేశారు. ఇందులో మూడేళ్ల క్రితం రహదారి నిర్మాణంలో భద్రత కోసం వున్న 22 మంది సిఆర్‌పిఎఫ్ బలగాలను ఒకేసారి చంపడం ద్వారా హిడ్మా ఒక్కసారిగా వార్తల్లో నిలిచాడు. హిడ్మా కోసం ఛత్తీస్‌ఘడ్‌తో పాటు కేంద్ర పోలీసు బలగాలు దశాబ్దంన్నరగా గాలిస్తున్నా అతని ఆచూకీ ఇప్పటి వరకు తెలియ రాలేదు. హిడ్మాపై 45 లక్షల రూపాయల రివార్డు వుంది. ఛత్తీస్‌ఘడ్‌తో పాటు కేంద్ర బలగాలు హిడ్మాను టార్గెట్ చేస్తూ ఇప్పటి వరకు అనేక ఆపరేషన్లు నిర్వహించినా ప్రతీసారి అతను తప్పించుకున్నాడు. కాగా తాజాగా జరిగిన ఎదురు కాల్పుల్లో హిడ్మా మృతిచెందాడని వార్తలు వస్తున్నాయి. దీనిపై ఇప్పటి వరకు ఎటువంటి స్పష్టత రాలేదు. కాగా బీజాపూర్ ఎన్‌కౌంటర్ పై బస్తర్ ఐజి సుందర్‌రాజ్ స్పందిస్తూ ఎదురు కాల్పులు జరిగిన మాట నిజమేనని, ఇందులో పోలీసుల తరపున ఎలాంటి నష్టం జరగలేదని అన్నారు.

## వారం - వర్జ్యం

**12-1-2023 గురువారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, పుష్య మాసం, కృష్ణ పక్షం, కార్తి ఉత్తరాషాఢ
పంచమి మ.12-48; పుబ్బ ఉ.11-26
వర్జ్యం సా.07-05 ల 08-47
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. చిరు వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**వృషభం:** స్త్రీలకు ఆర్థికంగా బాగుంటుంది. వ్యాపారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**మిథునం:** దేవాలయాలు సందర్శిస్తారు. ఆలోచనలు ఫలిస్తాయి. చర్చలు వాయిదా.

**కర్కాటకం:** కుటుంబంలో శుభ కార్య ప్రస్తావన వస్తుంది. వాహన యోగం.

**సింహం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. అకారణంగా మనోవేదనకు లోనవుతారు.

**కన్య:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృత్తి కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**తుల:** వివాదాలకు దూరంగా ఉంటే మంచిది. శత్రువులు మిత్రులవుతారు. గృహ ప్రాప్తి.

**వృశ్చికం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. ఆకస్మిక ప్రయాణ సూచనలున్నాయి.

**ధనుస్సు:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. ఆదాయానికి తగిన ఖర్చులు.

**మకరం:** కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**కుంభం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. సంయమనంతో వ్యవహరించండి.

**మీనం:** భూ తగాదాలు తీరుతాయి. ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# కొత్త సిఎస్ శాంతికుమారి

రామకృష్ణారావు, అశోక్‌కుమార్,, అర్వింద్‌కుమార్ ఉన్నారు. వీరిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రేసులో తొలి నుంచి రామకృష్ణారావు, శాంతికుమారి పేర్లు బలంగా వినిపించగా... సీనియర్ మహిళా అధికారి అయిన శాంతికుమారి వైపే ముఖ్యమంత్రి మొగ్గు చూపారు. ఎమ్మెస్సీ మెరైన్ బయాలజీ చదివిన శాంతికుమారి అమెరికాలో ఎంబిఏ కూడా పూర్తి చేశారు. గత మూడు దశాబ్దాలుగా ఐఏఎస్‌గా పేదరిక నిర్మూలన, సమ్మిళిత అభివృద్ధి, విద్య, వైద్య ఆరోగ్య రంగాలు, స్కిల్ డెవలప్‌మెంట్, అటవీ శాఖల్లో వివిధ హోదాల్లో సేవలందించారు. ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమాల్లో రెండేళ్ల పాటు పనిచేశారు. సిఎం కార్యాలయంలో ప్రిన్సిపల్ సెక్రటరీగా, టిఎస్-ఐపాస్‌లో ఇండస్ట్రీ ఛేజింగ్ సెల్ స్పెషల్ సెక్రటరీగా కూడా సేవలందించారు. గతంలో కెసిఆర్ మంత్రిగా ఉన్న సమయంలో మెదక్ కలెక్టర్‌గా ఆమె పనిచేశారు. శాంతికుమారి ప్రస్తుతం అటవీశాఖలో స్పెషల్ చీఫ్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. సిఎస్‌గా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడే ముందు శాంతికుమారి ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా సిఎం ఆమెకు అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు శాంతికుమారి....కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చాక సిఎస్‌గా బిఆర్‌కేఆర్ భవన్‌లో మధ్యాహ్నం తర్వాత 3 గంటల 15 నిమిషాలకు శాంతికుమారి బాధ్యతలు స్వీరించారు.

తనపై ఎంతో నమ్మకంతో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా తనకు అవకాశం ఇవ్వడం పట్ల సిఎం కెసిఆర్‌కు సిఎస్ శాంతికుమారి కృతజ్ఞతలు తెలిపారు. సిఎస్‌గా బాధ్యతల స్వీకరణ తర్వాత ఆమె మీడియాతో మాట్లాడుతూ తొలి మహిళా సిఎస్‌గా బాధ్యతల స్వీకరణ సంతోషంగా ఉందని తెలిపారు. సిఎం కెసిఆర్ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలు దేశానికే తలమానికం అని, ప్రాధాన్య కార్యక్రమాలతో పాటు అన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. సహచర అధికారులతో సమన్వయంతో ప్రజాప్రతినిధుల సహకారంతో విజయవంతంగా అమలు చేయడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఆమె సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు జరగనుండటంతో అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని ముఖ్యమంత్రి కెసిఆర్ కొత్త సిఎస్‌ను నియమించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నియామకంతో పాటు ప్రస్తుత సోమేశ్‌కుమార్ చూస్తున్న రెవెన్యూ, వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, సిసిఎల్‌ఏ, గనుల శాఖ బాధ్యతను ఇతర అధికారులకు అప్పగించాల్సి ఉంటుంది. సిఎస్ ఎంపిక పూర్తియినందున సంబంధిత అంశాలపై సిఎంఓ అధికారులతో ముఖ్యమంత్రి కెసిఆర్ చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. శాంతికుమారి ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం వాస్తవ్యురాలు. కాపు వర్గానికి చెందినవారు. తెలంగాణ తొలి మహిళా సిఎస్‌గా శాంతికుమారిని సిఎం కెసిర్ నియమించడం పట్ల పలువురు కాపు నేతలు హర్షం వ్యక్తం చేశారు.

# ఫోక్సో కేసులో నిందితునికి జీవితఖైదు

## రూ.2లక్షల41వేల జరిమానా

**విజయవాడ క్రైం, జనవరి 11, ప్రభాతవార్త:** భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలోని విద్యాధరపురం లేబర్ కాలనీకి చెందిన మైనరు బాలికపై లైంగిక దాడికి పాల్పడిన షేక్ అయాజ్ అహ్మద్‌పై నేరం రుజువుకావడంతో అతనికి జీవితఖైదుతో పాటు రూ.2లక్షల41వేల జరిమానాను విధిస్తూ, దాని నుండి మైనరు బాలికకు రూ.1,66వేలు చెల్లించాలని, నిందితుడు సదరు బాలికకు రూ.5లక్షల నష్టపరిహారాన్ని చెల్లించాలని, భాధిత బాలికకు రూ.4లక్షలు పరిహారం వచ్చే విధంగా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారిని ఆదేశిస్తూ ఫోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి బుధవారం ఆదేశాలు జారీ చేశారు.

2021 జనవరి 30న మైనరు బాలికను మాయమాటలతో మోసగించి అక్కడి నుండి తీసుకువెళ్ళిన నిందితుడు సదరు 11 సంవత్సరాల మైనరు బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడైన షేక్ అయాజ్ అహ్మద్‌ను అరెస్ట్ చేశారు. విచారణ అనంతరం కోర్టులో ఛార్జిషీటును దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున 15 మంది సాక్షులను విచారించగా నేరం రుజువైంది.

# నేడు ఎపి ప్రభుత్వానికి రిపోర్ట్ చేయనున్న సోమేశ్‌కుమార్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి11:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఐఏ ఎస్ అధికారి సోమేశ్‌కుమార్ గురువారం నాడు రిపోర్ట్ చేయనున్నారు. డీవోపీటీ ఆదేశాల మేరకు ఏపీ ప్రభుత్వానికి రిపోర్ట్ చేయనున్నారు. ఇప్పటికే సోమేశ్‌కుమార్‌ను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు మంగళవారం సమర్థించిన విషయం తెలిసిందే. ఈ విషయంలో కేంద్ర పరిపాలన ట్రిబ్యు నల్(క్యాట్) ఇచ్చిన తీర్పును రద్దు చేస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. హైకోర్టు తీర్పు వెలువడిన కొన్ని గంటల వ్యవధి లోనే... సోమేశ్‌కుమార్ తెలంగాణ నుంచి రిలీవ్ కావాలంటూ కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ (డీవోపిటీ) లిఖిత పూర్వక ఆదేశాలు జారీ చేసింది. ఇవి తక్షణమే అమల్లోకి వస్తాయని పేర్కొంది. ఈ నెల 12లోగా ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో చేరాలని ఆదేశించింది. కొత్త సిఎస్ నియామకంపై ఇప్పటికే కసరత్తు ప్రారంభించింది. సిఎస్‌గా మూడేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న సోమేశ్‌కుమార్‌కు మరో 11 నెలల సర్వీసు ఉంది. ఈ నేపథ్యంలో హైకోర్టు తీర్పు ఆయనను దిగ్భ్రాంతికి గురి చేసింది. 1989 బ్యాంచ్‌కు చెందిన ఆయన అనంతపురం కలెక్టర్ సహా వివిధ ప్రభుత్వ బాధ్యతలు నిర్వర్తించారు. తెలంగాణ ఆవిర్భావ సమయంలో ఆయన జిహెచ్‌ఎంసీ కమిషనర్‌గా ఉన్నారు. తర్వాత గిరిజన సంక్షేమ ప్రధాన కార్యదర్శిగా, 2016లో అబ్కారీ శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. అనంతరం రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పదోన్నతి పొందారు. మరో ఎనిమిది మంది సీనియర్లు ఉన్నా... కెసిఆర్ 2019లో సిఎస్‌గా సోమేశ్‌నే నియమించారు. సిఎస్ పదవినుంచి వైదొలగాక సోమేశ్‌కుమార్ భవి తవ్యంపై పలు అంచనాలు సాగుతున్నాయి. ఏపీలో సిఎస్‌గా నియమించే అవకాశాలు లేనందున ఆయన అక్కడికి వెళ్లరాదనే భావనతో ఉన్నట్లుతెలిసింది. గురువారం ఉదయం 11 గంటలకు ఏపీకి చేరుకోనున్న సోమేశ్ రిపోర్ట్ ఇచ్చిన తర్వాత వెంటనేహైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. డిప్యూటేషన్‌పై తెలంగాణలో ఉంచాలని ఆయన కోరుకున్న ప్పటికీ ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వంతో రాజకీయ విభేదాల నేప థ్యంలో కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వడం అనుమానమే. మరోచోట పనిచేయడం ఇష్టంలేని పక్షంలో సోమేశ్‌కుమార్ స్వచ్ఛంద పదవీ విరమణ లేదా రాజీనామా చేసే అవకాశం ఉందని సమాచారం. అప్పుడు తెలంగాణప్రభుత్వం ఆయనను ప్రభుత్వ సలహాదారుగా లేదా ఢిల్లీలో ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమించవచ్చనే ప్రచారం జరుగుతోంది.

**డీజీపిపైనా చర్చ....**

సోమేశ్‌పై హైకోర్టు ఉత్తర్వులిచ్చిన నేపథ్యంలో తెలంగాణలో కొనసాగుతున్న మరికొందరు ఏపీ క్యాడర్ అధికారుల విషయంలో చర్చ మొదలైంది. తెలంగాణ డీజిపి అంజనీకుమార్, ఐపిఎస్ అభిలాష బిస్త్, ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ, కాట ఆమ్రపాలి, ప్రశాంతి, రొనాల్డ్ రోస్, వాణీ ప్రసాద్ తదితరులు కూడా ఏపీ కేడర్‌కు చెందిన వారే. డీవోపీటీ సోమేశ్‌కుమార్‌కు అమలు చేసిన నిబంధనలనే వర్తింపజేస్తే వారు కూడా తక్షణం తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లాలి. ఈ నేపథ్యంలో గురువారంనాడు ఏపీ ప్రభుత్వానికి సోమేశ్‌కుమార్ రిపోర్ట్ చేయనున్నారు.

# ఎపి హైకోర్టుకు కొత్తగా ఇద్దరు న్యాయమూర్తులు!

**విజయవాడ, జనవరి11, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ఇద్దరు న్యాయమూర్తులను నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టు కొలిజీయం సిఫార్సు చేసింది. ప్రస్తుతం వీరిద్దరు న్యాయాధికారులుగా పనిచేస్తున్న పి.వెంకట జ్యోతిర్మయి.వి.గోపాలకృష్ణారావులకు హైకోర్టు న్యాయమూర్తులుగా పదోన్నతి కల్పించాలని భారత అత్యున్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో సమావేశమైన కొలిజియం నిర్ణయం తీసుకుంది. 37మంది న్యాయమూర్తులు ఉండాల్సిన ఏపీ హైకోర్టులో జనవరి1వ తేది నాటికి 30మంది సేవలందిస్తున్నారు. ఖాళీగా ఉన్న ఏడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఈ ఇద్దరి నియామకానికి కేంద్రం ఆమోద ముద్ర వేస్తే మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 32కు చేరుతుంది. మంగళవారం దేశంలోని మొత్తం 5 హైకోర్టులకు 9 మంది పేర్లను కొలిజీయం సిఫార్సు చేసింది. అందులో కర్ణాటక హైకోర్టుకు ముగ్గురు. ఆంధ్రప్రదేశ్, మణిపూర్ హైకోర్టులకు ఇద్దరు చొప్పున బాంబే, గువాహటి హైకోర్టులకు ఒక్కొక్కరి చొప్పున పేర్లను ప్రతిపాదించింది. ఏపీ హైకోర్టుకు నియమితులు కానున్న వెంకట జ్యోతిర్మయి గుంటూరు జిల్లా తెనాలికి చెందిన వారు. 2008లో నేరుగా జిల్లా జడ్జి క్యాడర్‌లో ఎంపికయ్యారు. ఫ్యామిలీ, ఎస్సీ, ఎస్టీ, సీబీఐ కోర్టులో పని చేసారు. వ్యాట్ ట్రిబ్యునల్ చైర్మన్‌గా. విశాఖ, ప్రకాశం జిల్లాలకు ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించారు. ప్రస్తుం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో పీడీజెగా పనిచేస్తున్నారు. మరో న్యాయాధికారి వెణుతురుమల్లి గోపాలకృష్ణారావు స్వస్థలం కృష్ణాజిల్లా చల్లపల్లి, అవనిగడ్డ బార్ అసోషియేషన్‌లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసారు. 1994లో జూనియర్ సివిల్ జడ్జిగా పదొన్నతి పొందారు. 2016లో పదొన్నతిపై శ్రీకాకుళం, తిరుపతిల్లో అదనపు జిల్లా జడ్జిగా సేవలందించారు. ప్రస్తుతం గుంటూరు మొదటి అదనపు జిల్లా జడ్జిగా పనిచేస్తున్నారు.

# తెలుగుపాటకు 'గోల్డెన్ గ్లోబ్'

బుధవారం కాలిఫోర్నియాలోని ది బెవర్లీ హిల్టన్ హాల్ వేదికగాజరిగిన ఈ అవార్డులప్రధానోత్స వంలో రాజమౌళి, చరణ్, ఎన్టీఆర్, కీరవాణిలు కుటుంబసమేతంగా పాల్గొని సందడిచేసారు. 'నాటు నాటు'కు పురస్కారంన రపకటించిన సమయంలో తారక్, రాజమౌళి, చరణ్ చప్పట్లు కొడుతూ సందడిచేసారు. అవార్డు తీసుకున్న అనంతరం కీరవాణి మాట్లాడుతూ గోల్డెన్ గ్లోబ్ అవార్డును అందుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందించిన హెచ్‌ఎఫ్‌పిఎకు ధన్యవాదాలన్నారు. సంతోషసమయాన్ని నా సతీమణితో పంచుకోవడం ఆనందంగా ఉందని, నా సోదరుడు రాజమౌళికి ఈ అవార్డు దక్కాలని, పాటలోభాగస్వామ్యం అయిన రాహుల్ సిప్లిగంజ్‌కు ధన్యవాదాలన్నాడు. నా శ్రమను, నాకు మద్దతు ఇచ్చినవారిని నమ్ముకున్నానని, ఈ పాట విషయంలో నా కుమారుడు కాలభైరవ అద్భుత సహకారం అందించాడని తెలిపారు. ఎన్టీఆర్, రామ్‌చరణ్ ప్రధాన పాత్రల్లో రాజమౌళి తెరకెక్కించిన చిత్రం ఆర్ఆర్ఆర్ కుమొరంభీమ్, అల్లూరి సీతారామరాజులను ఉద్దేశిసస్తూ కల్పిత కథగా ఇది రూపొందించారు. యాక్షన్, ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమా గత ఏడాది మార్చినెలలో విడుదలయి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు దక్కించుకుంది. ముఖ్యంగా సినిమాలోని నాటునాటు పాటకు అంతటాకూడా మంచి స్పందన వచ్చింది. విదేశీయులనుసైతం ఈ పాట ఉర్రూతలూగించింది. చంద్రబోస్ ఈపాటను రచించగా ప్రేమ్‌రక్షిత్ నృత్యదర్శకత్వం వహించారు.

అవార్డుపై ప్రధానిమోడీ అభినందనలు

ఆర్ఆర్ఆర్‌చిత్రంలోని నాటునాటు పాటకు ప్రతిష్టాత్మక గోల్డెన్‌గ్లోబ్ అవార్డు దక్కడంపై ప్రధాని నరేంద్రమోడీ స్పందించారు. ట్విట్టర్‌వేదికగా ఆయన హర్షం ప్రకటించారు. ప్రతిభారతీయుడిని గర్వించేలా చేసిందని మ్యూజిక్ డైరెక్టర్‌కీరణవాణి, రచయిత చంద్రబోస్, గాయకులు రాహుల్ సిప్లిగంజ్, కాలభైరవ, నృత్యదర్శకుడు ప్రేమ్‌రక్షిత్‌తోపాటు దర్శకుడు రాజమౌళి, హీరోలు రామ్‌చరణ్, ఎన్టీఆర్‌పేర్లప్రస్తావిస్తూ చిత్రబృందానికిప్రధాని శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఉపరాష్ట్రపతి ఎంవెంకయ్యానాయుడు కూడా అవార్డుదక్కడంపై ప్రశంసించారు. ఈ గీతానికి ప్రపంచఖ్యాతిరావడం తెలుగువారందరికీ గర్వకారణమని అన్నారు. సంగీత దర్శకుడు కీరవాణిసహా ట్రిపుల్ ఆర్ చిత్రబృందానికి తన అభినందనలని వెంకయ్య పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కూడా చిత్రబృందానికి ప్రత్యేకించి సంగీత దర్శకుడు కీరవాణికి అభినందనలు తెలిపారు. అలాగే నటీనటులు తారక్, రామ్‌చరణ్, దర్శకుడు రాజమౌళితోపాటు మొత్తం చిత్రబృందానికి తన అభినందనలు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుసైతం ఆర్ఆర్ఆర్ సంగీత దర్శకుడు రూపొందించిన నాటునాటుపాటకు గోల్డెన్‌గ్లోబ్ అవార్డురావడం పట్ల అభినందనలు తెలిపారు. ప్రతి తెలుగువాడు గర్వించేలా ఈ పాట అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించేవిధంగా చిత్రీకరణ, రూపకల్పన, గేయరచనకు మచ్చుతునకగా నిలిచిందని ఆయన కొనియాడారు.



# ఆసుపత్రినుంచి సోనియా డిశ్చార్జి

**న్యూఢిల్లీ, జనవరి 11:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ ఎఐసిసి అధినేత్రిసోనియా గాంధీని ఆసుపత్రినుంచి డిశ్చార్జిచేసారు. సర్‌గంగారామ్ ఆసుపత్రిలో ఆమె ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రిలోచేరారు. ఆసుపత్రి చైర్మన్ డా.అజయ్‌స్వరూప్ బుధవారం ఒక ప్రకటనచేస్తూ సోనియాను డిశ్చార్జిచేసామని, బుధవారంమధ్యాహ్నం మూడు గంటలకు ఆమె ఆసుపత్రినుంచి వెళ్లిపోయారని చెప్పారు. ప్రస్తుతం సోనియా ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. గత వారంలోనే సోని యా ఇదే ఆసుపత్రికి నెలవారీపరీక్షల నిమిత్తం వచ్చారు. సోనియాతోపాటు ఆమె కుమార్తె ప్రియాంక గాంధీ వాద్రా కూడా ఆమె వెంట ఉన్నారు. సోనియాకు కొవిడ్ అనంతర సమస్యలు వేధిస్తున్నాయి. కరోనానుంచి కోలుకున్న తర్వాత సోనియాకు వివిధ ఆరోగ్య సమస్యలు తలెత్తాయి. ఆమెకు తరచూ శ్వాసకోశవ్యాధుల సమస్యలు కూడా వస్తున్నట్లు పరీక్షల్లో తేలింది. వైద్యపరీక్షలకోసం ఆమె విదేశాలకు సైతం వెళ్లారు.

# హైకోర్టు అనుమతి

ముందు వరుసగా నాలుగేళ్లు ఇక్కడ చదివిన వారికే తెలంగాణ స్థానికత వర్తిస్తుందని ప్రభుత్వం వాదించింది. ఇరువైపుల వాదనలు విన్న సింగిల్ జడ్జి.. గ్రూప్-1 పరీక్షలకు నిహారికను స్థానికురాలిగా పరిగణించాలని టీఎస్‌పీఎస్‌సీని ఆదేశించారు. సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేస్తూ టీఎస్‌పీఎస్‌సీ నవంబర్‌లో వేసిన అప్పీలుపై బుధవారం మరోసారి విచారణ జరిగింది. సింగిల్ జడ్జి తీర్పు వల్ల ఫలితాలు వెల్లడించలేకపోతున్నామని.. టీఎస్‌పీఎస్‌సీ తరపు న్యాయవాది హైకోర్టు ధర్మాసనానికి తెలిపారు. స్పందించిన ధర్మాసనం ఫలితాలు వెల్లడించవచ్చని స్పష్టం చేసింది. అభ్యర్థి మార్కులు, రిజర్వేషన్, ఇతర వివరాలను తమకు సమర్పిస్తే.. స్థానికత వివాదంతర్వాత తేలుస్తామని హైకోర్టు పేర్కొంది. స్థానికత వివాదానికి సంబంధించిన పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని టీఎస్‌పీఎస్‌సీని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 20కి వాయిదా వేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 503 పోస్టుల భర్తీకి మొదటి గ్రూప్-1 నోటిఫికేషన్ను జారీ చేసిన విషయం తెలిసిందే. గ్రూప్-1కు సంబంధించిన ప్రిలిమ్స్ పరీక్షను అక్టోబర్ 16న నిర్వహించగా.. పరీక్షకు 2,85,916 మంది హాజరయ్యారు. అనంతరం అక్టోబర్ 29న ప్రాథమిక కీని విడుదల చేసింది.

## SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:11/01/23

DAY - SINGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 373586
2nd Prize Rs.7000/- 09648
3rd Prize Rs.3500/-
24161 25857 29749 43383 47017
70952 80180 87420 92187 97590
4th Prize Rs.200/-
0313 0940 1658 1692 3034 4531 4605
4943 8957 8979
5th Prize Rs.100/-
2719 4088 4140 5727 7441 7558 9054
9171 9213 9507
6th Prize Rs.50/-
0095 1929 3029 4795 6200 7474 8850
0331 1969 3035 4846 6205 7695 8852
0357 1970 3216 4945 6275 7859 8971
0431 1973 3426 5064 6301 7902 8996
0730 2190 3489 5079 6498 7915 9205
0874 2261 3587 5086 6505 7966 9376
0987 2347 3601 5382 6610 8019 9469
1048 2581 3626 5514 6881 8147 9506
1124 2658 3786 5791 7062 8199 9633
1205 2678 4052 5915 7107 8211 9835
1281 2694 4304 6023 7163 8327
1291 2696 4340 6037 7206 8386
1592 2702 4383 6083 7303 8532
1593 2814 4468 6127 7317 8630
1726 2961 4586 6155 7323 8804

DAY - KUIL SERIES Dr No:169
1st Prize Rs.100000/- 862649
2nd Prize Rs.7000/- 12218
3rd Prize Rs.3500/-
02898 18276 36377 54435 54502
59081 74347 77139 78125 80027
4th Prize Rs.200/-
0243 2047 3289 3905 4020 4125 7165
7279 8887 9225
5th Prize Rs.100/-
0945 2733 2864 3019 3345 4413 6035
6133 6210 9001
6th Prize Rs.50/-
0020 1443 2524 4297 5723 6930 8683
0066 1534 2533 4305 5760 6963 8686
0095 1630 2629 4391 5799 7007 8782
0106 1654 2757 4455 5828 7181 8843
0145 1779 2888 4603 5854 7356 9045
0212 1794 2974 4620 5906 7425 9066
0360 1809 2995 4665 5969 7618 9204
0458 1905 3015 4694 6003 7659 9576
0540 2007 3108 4741 6167 7696 9666
0722 2042 3363 4762 6193 7968 9990
0750 2050 3378 4891 6326 8097
1036 2253 3990 5147 6553 8171
1136 2266 4164 5156 6756 8178
1137 2361 4200 5206 6806 8266
1313 2397 4259 5397 6901 8398

## ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:11/01/23

DAY - ROSA SERIES Dr No:169
1st Prize Rs.100000/- 247718
2nd Prize Rs.7000/- 83187
3rd Prize Rs.3500/-
09456 16343 21417 40167 45096
70991 78760 81096 83022 99676
4th Prize Rs.200/-
0479 0819 1190 2080 4002 4353 5301
6539 9393 9487
5th Prize Rs.100/-
0849 2848 3926 4396 7058 7237 7798
7908 8484 8646
6th Prize Rs.50/-
0455 1916 3410 5137 6675 8059 9312
0458 2033 3483 5223 6950 8206 9322
0467 2314 3538 5303 7038 8349 9323
0634 2379 3761 5468 7053 8437 9431
0812 2443 3778 5530 7238 8485 9475
0853 2539 3785 5534 7269 8546 9741
0914 2670 3979 5558 7450 8596 9798
1188 2672 4380 5584 7496 8657 9915
1323 2680 4465 5667 7678 8824 9918
1360 2682 4532 5809 7818 8836 9998
1448 2781 4589 6015 7841 8956
1661 3041 4778 6091 7880 8981
1699 3125 4796 6121 7978 9035
1739 3137 4798 6122 8015 9114
1754 3212 4892 6450 8024 9282

DAY - DEER SERIES Dr No:169
1st Prize Rs.100000/- 943427
2nd Prize Rs.7000/- 50798
3rd Prize Rs.3500/-
00945 16228 17822 25064 31445
43351 70971 77975 91861 99591
4th Prize Rs.200/-
0619 2088 2564 3273 4669 6440 7391
8684 8755 8954
5th Prize Rs.100/-
0207 1883 1977 2503 3446 6519 6866
8144 8184 8410
6th Prize Rs.50/-
0006 1406 3198 5037 6278 7584 8802
0249 1507 3431 5063 6532 7588 8814
0256 1557 3465 5073 6560 7606 8861
0272 1624 3793 5105 6599 7652 8975
0277 1725 3938 5178 6601 7689 8988
0376 1816 3939 5372 6696 7950 9024
0444 1899 4244 5414 6759 8094 9115
0469 2007 4427 5738 6766 8113 9195
0486 2071 4704 5771 6768 8368 9308
0752 2387 4788 5894 6834 8381 9682
0842 2479 4809 6018 7108 8395
0921 2535 4894 6046 7121 8397
1126 2657 4951 6061 7165 8610
1272 3132 4960 6183 7328 8656
1275 3190 5006 6220 7413 8730

## THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:11/01/23

DAY - THANGAM SERIES Dr No:169
1st Prize Rs.100000/- 442175
2nd Prize Rs.7000/- 45651
3rd Prize Rs.3500/-
10551 16803 21082 24386 26730
29109 35766 47706 49323 98284
4th Prize Rs.200/-
0298 1069 1124 3026 3549 4802 6516
6844 7313 9094
5th Prize Rs.100/-
3007 3142 3765 5345 5625 6160 6163
6528 9283 9671
6th Prize Rs.50/-
0067 1748 3733 4838 6047 7306 8797
0232 1755 3770 4972 6053 7448 8928
0270 1889 3811 5089 6132 7655 8940
0289 2403 3981 5154 6181 7746 9256
0574 2449 4047 5167 6259 7879 9271
0733 2761 4103 5188 6322 8001 9383
0846 2772 4139 5609 6369 8055 9402
0861 2824 4211 5696 6533 8083 9512
1018 3161 4304 5738 6807 8129 9697
1085 3391 4542 5784 6808 8200 9734
1163 3397 4575 5821 6886 8365
1272 3522 4610 5955 6971 8367
1330 3524 4661 5974 7029 8416
1436 3614 4814 5978 7185 8440
1670 3670 4816 6010 7226 8768

DAY - VAIRAM SERIES Dr No:28
1st Prize Rs.50000/- 528634
2nd Prize Rs.7000/- 84810
3rd Prize Rs.3500/-
08457 08894 11237 16598 31761
55221 69386 82486 85359 87755
4th Prize Rs.200/-
0015 0668 0941 1215 1733 2480 4980
5748 5882 6411
5th Prize Rs.100/-
0726 2970 3020 4521 4874 6095 7379
7514 8241 9622
6th Prize Rs.50/-
0006 1218 2444 3415 4975 6775 8760
0024 1222 2501 3585 5089 6808 8847
0080 1425 2640 3630 5100 7361 9476
0112 1482 2658 3677 5364 7423 9593
0391 1700 2702 3825 5457 7644 9601
0417 1950 2735 3940 5507 7703 9681
0423 2071 2736 4124 5597 7844 9740
0788 2078 2758 4464 5695 7927 9835
0850 2104 2787 4529 5835 8049 9904
0931 2215 2928 4566 5846 8451 9953
0984 2238 2948 4595 6301 8492
1078 2241 2953 4809 6400 8505
1103 2357 3071 4858 6445 8533
1187 2362 3150 4890 6729 8608
1194 2428 3273 4913 6735 8655

## NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:11/01/23

DAY - NALLANERAM SERIES Dr No:169
1st Prize Rs.50000/- 538143
2nd Prize Rs.7000/- 57350
3rd Prize Rs.3500/-
01674 16593 18306 34953 41674
46603 61736 66790 67067 95446
4th Prize Rs.200/-
1936 2666 3650 4011 5924 6095 6681
6690 8789 9785
5th Prize Rs.100/-
0788 1112 6219 6588 7061 7243 8405
9370 9821 9910
6th Prize Rs.50/-
0009 1840 2608 4976 6212 7661 9085
0097 1853 2690 5024 6266 7782 9108
0209 1861 2792 5261 6367 7824 9152
0359 1873 2813 5324 6494 7857 9324
0547 1921 2822 5419 6512 8060 9437
0602 2010 3127 5550 6604 8082 9462
0623 2072 3197 5648 6618 8155 9566
0705 2131 3436 5876 6623 8361 9797
1042 2216 3544 5883 6675 8471 9859
1061 2296 3603 5929 7018 8578 9998
1079 2304 3909 5938 7047 8643
1310 2425 4115 5984 7049 8773
1332 2487 4254 6089 7290 8779
1421 2522 4268 6161 7340 8801
1701 2573 4783 6171 7609 9040

DAY - MANI SERIES Dr No:28
1st Prize Rs.50000/- 746899
2nd Prize Rs.7000/- 72554
3rd Prize Rs.3500/-
05597 24486 28428 43992 58396
61932 68464 69625 96292 98456
4th Prize Rs.200/-
0802 0904 1339 1478 2798 2987 6436
7044 7652 8316
5th Prize Rs.100/-
0305 0353 0384 1474 4078 4981 7879
8771 9172 9971
6th Prize Rs.50/-
0251 1456 3711 5208 6389 7785 9231
0342 1753 3980 5250 6536 7788 9233
0546 1839 3987 5345 6666 7910 9322
0606 1843 4049 5394 6755 7983 9421
0619 1844 4196 5420 6852 8006 9448
0637 1987 4642 5431 6873 8116 9453
0638 2082 4766 5438 6967 8353 9572
0699 2247 4784 5508 6996 8430 9702
0817 2538 4927 5590 7035 8431 9740
0877 2691 5001 5871 7137 8786 9754
0964 2696 5047 5873 7219 8833
1166 2710 5049 5901 7354 8852
1178 2786 5137 6051 7388 8884
1271 3178 5156 6186 7513 9045
1361 3484 5180 6284 7622 9072

## KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:11/01/23

DAY - KUMARAN SERIES Dr No:169
1st Prize Rs.50000/- 236621
2nd Prize Rs.7000/- 33257
3rd Prize Rs.3500/-
00079 15077 22124 22173 26828
37589 51815 70775 70836 75103
4th Prize Rs.200/-
0365 0797 1762 2213 2215 2497 4764
5288 5803 7162
5th Prize Rs.100/-
0176 2387 3306 4373 6066 7309 7582
8309 8384 8970
6th Prize Rs.50/-
0389 1391 3059 4241 6078 7556 9518
0419 1504 3545 4322 6109 7624 9521
0426 1829 3581 4503 6235 7764 9547
0532 1899 3631 4638 6282 7978 9625
0541 1914 3698 4802 6504 8032 9634
0614 1986 3713 5148 6516 8072 9681
0717 1994 3736 5399 6518 8096 9742
0754 2135 3796 5558 6809 8727 9821
0874 2291 3922 5627 6816 9001 9984
1105 2618 4019 5826 6927 9027 9993
1114 2646 4020 5863 7079 9032
1124 2668 4054 5967 7164 9081
1240 2719 4089 5968 7215 9101
1279 2975 4105 6017 7236 9228
1378 3054 4111 6048 7338 9297

DAY - VISHNU SERIES Dr No:169
1st Prize Rs.50000/- 632867
2nd Prize Rs.7000/- 56136
3rd Prize Rs.3500/-
22343 24267 36932 41458 42504
60640 61907 80558 90540 92700
4th Prize Rs.200/-
0780 1395 2733 6152 6348 6726 7508
8020 8742 8850
5th Prize Rs.100/-
0236 0434 0488 0567 4377 6061 6160
6476 7116 9288
6th Prize Rs.50/-
0083 1840 3230 3990 6107 7544 9265
0224 1877 3320 4471 6147 7742 9324
0227 1900 3322 4506 6254 7794 9465
0244 1915 3323 4671 6260 7851 9520
0391 2137 3335 4982 6288 7897 9541
0415 2295 3364 5019 6636 7900 9552
0463 2311 3426 5077 6798 8121 9722
0499 2321 3464 5100 6818 8559 9763
0645 2336 3466 5135 6835 8719 9959
0775 2345 3723 5157 6872 8833 9994
0797 2514 3763 5326 6952 8954
1063 2635 3773 5352 7292 9086
1547 2710 3798 5378 7361 9202
1677 2764 3846 5592 7389 9231
1795 2886 3935 5631 7430 9237

## SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:11/01/23

SWARNALAXMI SERIES Dr No:169
1st Prize Rs.50000/- 948302
2nd Prize Rs.7000/- 37109
3rd Prize Rs.3500/-
15335 26499 37535 48625 59703
61809 72207 72885 83343 94507
4th Prize Rs.200/-
0861 2440 2652 6530 7548 8039 8239
8343 8593 9016
5th Prize Rs.100/-
5056 5951 6460 6900 7014 7385 8424
8817 9335 9877
6th Prize Rs.50/-
0043 1302 3024 4312 5925 7340 9258
0200 1356 3058 4636 5941 7382 9383
0231 1379 3093 4677 6011 7591 9443
0308 1467 3115 4801 6148 7802 9723
0353 1589 3583 4842 6447 8007 9819
0418 1835 3669 4975 6538 8010 9887
0518 1851 3771 4998 6579 8213 9913
0556 1951 3867 5120 6660 8228 9951
0614 2154 3920 5208 6915 8329 9968
0686 2194 3939 5210 6943 8516 9999
0828 2498 3968 5380 7028 8586
0958 2656 4030 5413 7113 8854
1081 2803 4082 5512 7300 8977
1085 2812 4125 5650 7313 9015
1116 2985 4151 5886 7332 9047

DAY - LION SERIES Dr No:28
1st Prize Rs.50000/- 725123
2nd Prize Rs.7000/- 36806
3rd Prize Rs.3500/-
14710 25575 36622 47137 47484
58234 69187 71553 82791 93522
4th Prize Rs.200/-
0019 0617 2400 2476 2867 3229 4015
4617 4854 7014
5th Prize Rs.100/-
0070 1092 1215 2065 4615 6860 6987
8098 9509 9971
6th Prize Rs.50/-
0005 0872 2626 3933 4809 6501 8920
0017 0873 2740 3979 4913 6909 9308
0076 0902 2748 4056 4978 7100 9338
0118 0978 2852 4109 5248 7179 9552
0196 1358 2860 4166 5308 7588 9556
0198 1696 3174 4181 5310 7644 9698
0301 1908 3188 4187 5327 7983 9700
0422 2055 3199 4228 5363 7990 9800
0425 2111 3346 4252 5507 8026 9825
0429 2304 3487 4332 5602 8071 9930
0446 2309 3606 4423 5619 8324
0526 2397 3632 4429 5790 8345
0607 2434 3668 4648 5990 8434
0741 2530 3773 4769 6194 8574
0838 2603 3813 4784 6485 8799

# ఎఫ్‌సిఐ అవినీతికేసులో దేశవ్యాప్తంగా 50చోట్ల సిబిఐ సోదాలు

**న్యూఢిల్లీ, జనవరి 11:** భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ)లో జరిగిన అవినీతి కుంభకోణాలకు సంబంధించి కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ దేశంలోని 50చోట్ల ఏక కాలంలో సోదాలు, దాడులు నిర్వహించింది. పంజాబ్,హర్యానా ఢిల్లీ మరికొన్ని ప్రాంతాల్లో ఎఫ్‌సిఐలో జరిగిన అవినీతిపై నిఘావేసింది. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఎఫ్‌సిఐ డిజిఎం స్థాయి అధికారిని అరెస్టుచేసింది. ఎఫ్‌సిఐ అధికారులు, ధాన్యం వ్యాపారులు, ఆహార ఉత్పత్తుల పంపిణీదారులతో కుమ్మక్కయి తక్కువ నాణ్యత ఉన్న ఆహార ఉత్పత్తులను అధిక ధరలకు తరలించారని, భారీ ఎత్తున అవినీతిచోటుచేసుకుందని ఆరోపణలు వెల్లువెత్తాయి. అంతేకాకుండా వివిధ ప్రాంతాల్లోని ఎఫ్‌సిఐ అధికారులు సిబ్బంది మిల్లు యజమానులు, ధాన్యం వ్యాపారులతోకూడా కుమ్మక్కయిందని సిబిఐ దర్యాప్తులో తేలింది. కొనుగోళ్లు, నిల్వ, పంపిణీలపరంగా భారీ అవినీతి చోటుచేసుకన్నట్లు తేలింది. ఇప్పటికే ఎఫ్‌సిఐ డిజిఎం ఒకరు 50 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా సిబిఐ నేరుగా పట్టుకుని అరెస్టుచేసింది. దీనితోనే ఎఫ్‌సిఐలో జరుగుతున్న అవినీతిభాగోతం మొత్తం బైటపడింది. ఈ ఆపరేషన్‌మొత్తం పంజాబ్ హర్యానాలోని ఎక్కువ నగరాల్లో చోటుచేసుకోగా ఢిల్లీలోని రెండు ప్రాంతాల్లోనూ సిబిఐ సోదాలు నిర్వహించి కొన్ని కీలకమైన ఆధారాలను సేకరించినట్లు తెలుస్తోంది.

# సబ్జెక్టుల వ్యాసరూప ప్రశ్నల్లో ఛాయిస్

## 6 ప్రశ్నలకుగాను 4 ప్రశ్నలకే జవాబులు రాయాలి

## రెండేళ్లపాటు 9, 10 తరగతుల విద్యార్థులకు వెసులుబాటు

## ఉత్తర్వులిచ్చిన సర్కార్

**హైదరాబాద్, జనవరి 11, ప్రభా తవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 9, 10 తరగతుల విద్యార్థులకు సబ్జె క్టుల్లో వ్యాస రూప ప్రశ్నలకు ఛాయిస్‌లు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణం తీసుకుంది. ఈ వెలుసుబాటును రెండేళ్ల పాటు కొనసాగించనున్నట్టు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. 2022-23 విద్యా సంవత్సరం తోపాటు 2023-24 విద్యా సంవత్సరంలోనూ ఈ వెసులు బాటును కొనసాగించనున్నారు. ఇందుకు సంబంధించిన మెమో నంబర్ 14572ను విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ బుధ వారం జారీ చేశారు. గణితం, సామాన్యశాస్త్రం, సాంఘికశాస్త్రం ప్రశ్నాపత్రం విధానంలో మార్పు లు చేస్తున్నట్టు ప్రభుత్వం ప్రక టించింది. 6 మార్కుల వ్యాస రూప ప్రశ్నలు 6 ఇస్తారని.. వాటిలో 4 ప్రశ్నలకు విద్యార్థులు సమాధానాలు రాయాలని ఉత్త ర్వుల్లో పేర్కొన్నారు. 4 మార్కు లకు సంబంధించిన షార్ట్ ఆన్సర్ ప్రశ్నలు 6 ఇస్తారని.. 6 ప్రశ్నల కు సమాధానాలు రాయాల్సి ఉంటుంది. 2 మార్కుల వెరీ షార్ట్ ఆన్సర్ ప్రశ్నలు 6 ఇస్తా రని.. వాటిలో 6 ప్రశ్నలకు సమా ధానాలు రాయాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. 1 మార్కు మల్టీ పుల్ ఛాయిస్ ప్రశ్నలు 20 ఇస్తా రు.. 20 ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. మారిన ప్రశ్నా పత్రాల విధానాలను పాఠ శాల విద్య డైరక్టర్ అమలు పరి చేలా చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ కార్య దర్శి వాకాటి కరుణ ఉత్తర్వులో పేర్కొన్నారు.

# ఎస్టీ రిజర్వేషన్ల పెంపుపై సుప్రీంలో పిటీషన్

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాత వార్త :** తెలంగాణలో ఎస్టీ రిజర్వేషన్ల పెంపును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలైంది. జీవో నెంబరు 33పై స్టే విధించాలని ఆదివాసీ ఉద్యోగ సంఘాల జెఏసీ బుధవారం దాఖలు చేసిన పిటీషన్‌లో ధర్మా సనాన్ని కోరింది. రిజర్వేషన్లు 50 శాతం మించొద్దన్న సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించారని అందులో పేర్కొంది. లంబాడీలు, సుగాలీలను ఎస్టీ జాబితాలో చేర్చవద్దన్న పిటీషన్ పెండింగ్‌లో ఉండగా రిజర్వేషన్ల పెంపు నిర్ణయంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. కాగా షెడ్యూల్డ్ ట్రైబ్స్ కేటగిరీ కింద గిరిజనులకు కేటా యించిన రిజర్వేషన్ల శాతాన్ని పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం గతంలో నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం తెలంగాణలో గిరిజను లకు 6 శాతం రిజర్వేషన్లు అమలవుతుండగా, తాజాగా దానిని రాష్ట్ర ప్రభుత్వం 10 శాతానికి పెంచింది. ఫలితంగా తెలంగాణ లో భర్తీ అయ్యే ప్రతీ పదో ఉద్యో గం ఎస్టీలకు దక్కనుంది. దానికి సంబంధించి జీవో 33ను తీసుకొ చ్చింది. కాగా ఎస్టీ రిజర్వేషన్లను పెంచిన ప్రభుత్వం అందుకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో సబార్డినేట్ సర్వీస్ రూల్స్‌ను సవరించింది. అంతేకాకుండా ఉద్యోగాల భర్తీకి సంబంధించి రోస్టర్ పాయింట్లను కూడా ప్రభు త్వం ఖరారు చేసింది. ఈ పరిస్థితుల్లో జీవో 33ను రద్దు చేయాలని కోరుతూ ఆదివాసీ ఉద్యోగ సంఘాల జెఏసీ సుప్రీం కోర్టులోపిటీషన్ దాఖలు చేసింది.

# 'జూ' సందర్శకులకు మోనోరైలు ఎప్పుడో!

## ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న ఎపి ప్రభుత్వం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుపతి:** రోజువారీగా సుమారు ఐదువేలమంది లోపు సందర్శకులు...వారాంతం శని,ఆదివారాల్లో ఈ సందర్శకులు సంఖ్య మరింత పెరుగుతుంది. యాత్రాస్థలం, ఆధ్యాత్మిక క్షేత్రం తిరుపతి నగరానికి నాలుగుకిలోమీటర్లు దూరంలో వున్న శ్రీవేంకటేశ్వర జంతు ప్రదర్శన శాలలో



సందర్శకులకు సౌకర్యంగా మోనోరైలు నడపాలనే ప్రతిపాదనలు టిటిడి నుంచి ప్రభుత్వానికి అందాయి. ఇప్పటికీ జూ పార్కును సందర్శించే యాత్రికులు, సందర్శకులు వారి వారి సొంత వాహనాలకు టోల్‌ఫీ చెల్లించి లోపలకు వెళ్లాలి. పైగా సింహాల సఫారీ సందర్శనకు ప్రత్యేక వాహనం అందుబాటులో ఉంది. ఇక్కడ సందర్శకులకు సౌలభ్యంగాఉండేందుకు మోనోరైలు ప్రాజెక్టు తీసుకువచ్చే దిశగా జూ అథారిటీ కమిషన్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధంచేసి పంపింది. దీనికి సంబంధించి మెట్రోరైల్ ప్రాజెక్టు లిమిటెడ్ ఎండి ఎన్వీఎస్ రెడ్డికిప్రతిపాదనలు వెళ్లాయి. ఆసియాలోనే తిరుపతి ఎస్వీజూపార్కు విస్తీర్ణం 2,212 హెక్టార్లలో ఏర్పాటుచేయబడింది. అన్ని రకాల జంతువులు జూలో సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. ఇప్పుడు సందర్శకుల సంఖ్యకు తగ్గట్లు మోనోరైలు ఏర్పాటు అవసరాన్ని పరిశీలిస్తున్నారు.

# పూర్వ విద్యార్థులు వర్సిటీ బ్రాండ్ అంబాసిడర్‌లు

## ఎఎన్‌యు విసి రాజశేఖర్

## రెండు ఇన్‌క్యుబేషన్ సెంటర్‌లు ప్రారంభం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జనవరి11, ప్రభాతవార్త:** వర్సిటీలోని వైఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం రెండు ఇంక్యుబేషన్ సెంటర్‌లు ప్రారంభమయ్యాయి. జెస్‌విద్ క్రియో టెక్నాలజీ ప్రవేట్ లిమిటెడ్ సంస్థ 'క్లీన్ అండ్ క్లియర్ డిజైన్ ఇంకుబేషన్ సెంటర్'ను ఏర్పాటుచేయగా, త్రీ -డి హబ్స్ సంస్థ 'డ్రోన్ టెక్నాలజీ' ఇంక్యుబేషన్ సెంటర్‌ను ప్రారంభించింది. ఈ రెండు ఇంక్యుబేషన్ సెంటర్‌లను వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ వర్సిటీ అభివృద్ధిలో ఇంకుబేషన్ సెంటర్‌ల ఏర్పాటు ముఖ్యభూమిక పోషించాలన్నారు.

# ఇక సంక్షేమ జల్లు

## కొత్త, పాత పథకాల అమలు షురూ

## సంక్రాంతి తదుపరి పక్కా ప్రణాళిక సిద్ధం

## దళితబంధు పంపిణీకి ఏర్పాట్లు

## పాత పద్ధతిలోనే గొర్రెల పంపిణీ

## గృహాలు, రెండో దశ కంటి వెలుగుకు శ్రీకారం

## జనాల్లోకి విస్తృతంగా ముఖ్యమంత్రి కేసీఆర్

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** గత కొంత కాలంగా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) విస్తరణ పనుల్లో చురుకుగ్గా నిమగ్నమైన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఇక తెలంగాణలో సంక్షేమ కార్యక్రమాలపై దృష్టిసారించనున్నారు. ఈ నెల నుండి కంటి వెలుగు, డబుల్ బెడ్ రూమ్‌లు, స్థలాలు ఉన్న వారికి గృహ నిర్మాణం, గొర్రెల పంపిణీ, దళిత బంధు తదితర పథకాలను అమలు చేసేందుకు అవసరమైన పక్కా కార్యాచరణ సైతం సిద్ధమైనట్లు సమాచారం. సంక్రాంతి పండుగ తదుపరి కొత్త, పాత సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాల ప్రయోజనాలను లబ్దిదారులకు అందించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఈ నెల 18వ తేదీన కంటి వెలుగు 2.0ని ప్రారంభించనున్నారు. దాదాపు 200 కోట్ల రూపాయలతో ఈ నెల 18వ తేదీన లబ్దిదారులకు ఉచిత కంటి తనిఖీలు, శస్త్ర చికిత్సలు, కళ్లద్దాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అలాగే దాదాపు గత ఏడాదిగా నిలిచిపోయిన గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని కూడా చేపట్టాలని నిర్ణయించారు. తమ వాటాగా భరించాల్సిన సొమ్ముకు సంబంధించి డిడిలు తీసి సంవత్సర కాలంగా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న రెండో దశ గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ఫిబ్రవరి నెలలో నిర్వహించనున్నారు. ఎమ్మెల్యేల సిఫార్సుల ద్వారా కాకుండా జిల్లా స్థాయి అధికారుల కమిటీ ద్వారా ఎంపికలు నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా దళిత బంధు పథకానికి లబ్దిదారులను ఎంపిక చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సరికొత్త మార్గదర్శకాలను రూపొందించే పనిలో నిమగ్నమైంది. ఇందుకు జరుగుతున్న కసరత్తు కూడా చివరి దశకు చేరింది. ఇటీవల నల్లగొండ, భువనగిరి జిల్లాల పరిధిలోని మునుగోడు అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నిక సందర్భంగా గొర్రెలను సొంతంగా కొనుగోలు చేసేందుకు వీలుగా లబ్దిదారుల ఖాతాలకు డబ్బును బదిలీ చేయడం ద్వారా ఈ పథకాన్ని డిబిటి (ప్రత్యక్ష ప్రయోజన బదిలీ) పథకంగా మార్చాలని నిర్ణయించారు. ఈ సమయంలో నల్లగొండ, భువనగిరి జిల్లాల్లో లబ్దిదారుల వాటాతో సంబంధం లేకుండా ప్రభుత్వ వాటా ధనం కింద ఒక్కొక్కరికి 1.58 లక్షల రూపాయలను 4,699 మంది లబ్దిదారులకు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. అయితే ఇప్పుడు డీబీటీని విధానాన్ని రద్దు చేసి మళ్లీ పాత పద్దతిలోనే గొర్రెల యూనిట్లను ప్రభుత్వమే కొనుగోలు చేసి లబ్దిదారులకు అందచేయాలని నిర్ణయించింది. కాగా రాష్ట్రంలోని 118 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 500 మంది లబ్దిదారులకు ప్రయోజనం చేకూరేలా ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి దశ దళిత బంధు అమలును మార్చి నెల నాటికి ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. ఆ తర్వాత హైదరాబాద్‌తో పాటు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోని పేదలకు రెండు పడకల గృహాలను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. హైదరాబాద్, దాని చుట్టుపక్కల జిల్లాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకానికి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ ఇప్పటికే జరుగుతోంది. గ్రామాలు, పట్టణాలు, నగరాల్లో అధికారులు గ్రామ, వార్డు సభలను నిర్వహించి లబ్దిదారులను ఎంపిక కార్యక్రమం జరుగుతోంది. ఇప్పటికే 1 లక్షకు పైగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తియింది. వీటిలో సగం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఉన్నాయి. అలాగే స్థలాలు ఉన్న పేదలకు ఇళ్ల నిర్మాణం నిమిత్తం ఒక్కో లబ్దిదారునికి 3 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నారు.

# చైనా దారం ఉపయోగిస్తే కఠిన చర్యలు

## అమ్మినా, రవాణా చేసినా ఐదేళ్ల జైలు, లక్షరూపాయల జరిమాన

## రవాణా చేసే వాహనాలను సీజ్ చేస్తాం: పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్

**హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త:** చైనీజ్ మాంజా అనర్థాలపై ప్రచారం చేయడంతో పాటు, ఎన్‌జిఓల సహకారం పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు. చైనా మాంజా అమ్మినా, నిలువ, రవాణా చేసిన ఐదేళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమాన ఉంటుందని పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్ హెచ్చరించారు. మంజా వాడకం వల్ల మనుషులకు, పక్షులకు హాని జరిగితే మూడు సంవత్సరాల నుంచి ఏడు సంవత్సరాల వరకు జైలుశిక్ష రూ.10వేల రూపాయల జరిమానా ఉంటుందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రూ.28లక్షల విలువైన 1381 కిలోల చైనీస్ మాంజా సీజ్ చేశామని తెలిపారు. చైనా దారం దిగుమతి వల్ల స్థానికంగా కాటన్‌తో పతంగుల దారం తయారుచేసే వాళ్ల ఉపాధి కోల్పోతున్నారన్నారు. చైనా మాంజా రవాణా చేస్తే వాహనాలను సీజ్ చేస్తామన్నారు. పండగ సీజన్‌లో నిగా కోసం ప్రత్యేకంగా ఐదు టీంలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. చైనా దారం అమ్మకం గురించిన వివరాలు తెలిస్తే టోల్ ఫ్రీ నెంబరు040 23231440, 1800 4255 364కు తెలియజేయాలన్నారు. సంక్రాంతి పండగను అందరూ ఆనందగా జరుపుకోవాలన్నారు. కానీ పండగ సందర్భంగా ఎగురవేసే పతంగుల వల్ల పర్యావరణం, పక్షులకు హాని జరగకుండా చూడాలన్నారు. పతంగులతో పాటు పక్షులనూ ఎగురనిద్దాం అనే నినాదంతో పండగ జరుపుకోవాలని అటవీశాఖ అధికారులు పిలుపు నిచ్చారు. నైలాన్, సింథటిక్ మాంజా వాడకం వల్ల అనర్థాలపై అందరూ



అవగాహన కలిగి ఉండాలని అటవీశాఖ కోరింది. పతంగులను ఎగురవేసేందుకు ఉపయోగించే చైనీజ్ మాంజా వల్ల తీవ్ర అనార్థాలు జరుగుతున్నాయని అటవీశాఖ తెలిపింది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఉత్తర్వులు-2016 ప్రకారం కేంద్ర పర్యావరణ చట్టం ప్రకారం చైనీస్ మాంజా వాడకాన్ని నిషేదించినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. పతంగులు ఎగురవేసేందుకు గ్లాస్ కోటింగ్‌తో ఉన్న నైలాన్, సింథటిక్ తాడును కొందరు వాడుతున్నారని, పండగ తరువాత ఎక్కడికక్కడే ఈ వ్యర్థాలు మిగిలపోయి పర్యావరణ, పక్షులకు హాని జరుగుతుందన్నారు. దారంలో చిక్కుకున్న పక్షుల విలవిల్లాడి, చనిపోతున్నాయి. మనుషులు కూడా గడపడుతున్నారు. చైనీస్ మాంజా బదులు సంప్రదాయ కాటన్ దారాలకు పతంగుల కోసం వాడాలని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి ఆర్ఎం డోబ్రియాల్ సూచించారు. సంక్రాంతి పండగ సీజన్‌లో దేశవ్యాప్తంగా జరిగే సంఘటనల్లో చైనా మాంజా బారినపడిన మరణాలు నమోదవుతున్న విషయాన్ని అధికారులు గుర్తు చేశారు. జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో కూడా చైనా మాంజా వినియోగాన్ని నిషేదించామని పిసిసిఎఫ్ వెల్లడించారు. పోలీసులతో పాటు ఇతర శాఖల సమన్వయంతో మాంజా వాడకాన్ని అడ్డుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# గృహా విద్యుత్‌పై ఎసిడి షాక్

## కొత్త రకం చార్జీల దోపిడీ

## రూ.300 నుండి రూ.3 వేల వరకూ దరువు

## పేదల నుండి అన్ని వర్గాల పైనా తెలంగాణ డిస్కంల మోత

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** ప్రభుత్వ శాఖల నుండి వేల కోట్ల రూపాయలు ఏళ్ల తరబడి బకాయిలు ఉన్నా వసూలు చేయకుండా, ప్రభుత్వం నుండి రావాల్సిన సబ్సిడీలు రాకున్నా మిన్నకుంటున్న తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు వినియోగదారులే లక్ష్యంగా రక రకాల చార్జీల పేరుతో అదనపు భారాలు మోపి వేల కోట్ల రూపాయల మేర నిలువు దోపిడీ చేస్తున్నాయి. తాజాగా ఏసీడీ (అడ్వాన్స్ కన్సంప్షన్ డిమాండ్) చార్జీల పేరుతో విద్యుత్ పంపిణీ సంస్థలు గృహ విద్యుత్ వినియోగదారులపై మరో దిమ్మతిరిగే బాదుడును ప్రారంభించాయి. కరెంటు వినియోగం ఎన్ని యూనిట్లు అయినా ఏసీడీ 300 రూపాయల నుండి 3 వేల రూపాయల వరకూ ముక్కు పిండి మరీ వసూలు చేసేందుకు సిద్దమయ్యాయి. గతంలో పరిశ్రమలు, వ్యాపార, వాణిజ్య తదితర కమర్షియల్ కనెక్షన్లకు మాత్రమే ఏసీడీ చార్జీలు వసూలు చేస్తుండగా, తాజాగా గృహ విద్యుత్ వినియోగంపై కూడా వసూలు చేస్తుండం పట్ల సర్వత్రా అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో 500 యూనిట్లకు పైబడి కరెంటు వాడిన వారిపై ఏసీడీ చార్జీలు వసూలు చేస్తుండగా, ఈ నెల నుండి గృహోపయోగ విద్యుత్ కనెక్షన్లన్నింటికీ ఈ చార్జీలను వేస్తున్నారు. డిసెంబరు నెలకు సంబంధించి ఇప్పుడు ఇస్తున్న బిల్లులో 300 యూనిట్ల లోపు కరెంటు వాడిన వారికి కూడా ఏసీడీ చార్జీలు వేస్తున్నారు. దీంతో డిసెంబరు నెల కరెంటుకు సంబంధించి తాజాగా ఇస్తున్న బిల్లులో గతం కంటే రెండు రెట్లు వరకూ వస్తుండడంతో ప్రధానంగా పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారు. గత ఏడాది ఇదే సమయంలో డెవలప్‌మెంట్ చార్జీల పేరిట అదనంగా బిల్లులు వసూలు చేసిన తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రస్తుతం డిసెంబరు నెలకు సంబంధించి ఇప్పుడు ఇస్తున్న బిల్లుల్లో సాధారణ చార్జీలతో పాటు, ఏసీడీ చార్జీలను కూడా కలిపి జారీ చేస్తుండటంతో గృహ వినియోగదారులు ఠారెత్తిపోతున్నారు. డిసెంబరు నెల బిల్లులు ఇప్పుడు ఇస్తున్న నేపథ్యంలో 300 యూనిట్ల లోపు కరెంటు వాడిన వినియోగదారులపై ఏసీడీ చార్జీలు వేస్తున్నారు. ఒక్కో వినియోగదారుడిపై తక్కువలో తక్కువ 300 రూపాయల నుండి 3 వేల రూపాయల వకూ ఏసీడీ బకాయిల పేరున చార్జీలు వసూలు చేస్తున్నారు. రెండు నెలల బిల్లును సగటుగా తీసుకుని ఏసీడీ చార్జీలు నిర్ణయించి బిల్లులో అదనంగా బాదుతున్నారు. రవి అనే ఒక హమాలీకి వచ్చిన బిల్లును పరిశీలిస్తే గత నెల విద్యుత్ వాడకానికి సంబంధించి ఇప్పుడు ఇస్తున్న బిల్లులో 32 రోజులకు గాను 90 యూనిట్లకు బిల్లు వేశారు. ఎనర్జీ చార్జెస్, కస్టమర్ చార్జెస్, ఫిక్స్‌డ్ చార్జెస్ ఇలా అన్నీ కలిపి 325 రూపాయల మేర బిల్లు వచ్చింది. సగటున నెలకు 87 యూనిట్లు వినియోగిస్తుండగా, ఏసీడీ బకాయిల పేరున అదనంగా 622 రూపాయలు వేశారు. అలాగే వీణ అనే మహిళకు ఈ నెల 4వ తేదీన కరెంటు బిల్లు వచ్చింది. 30 రోజుల్లో 244 యూనిట్లు వినియోగించగా, అన్ని చార్జీలు కలిపి 1,514 రూపాయలు బిల్లు వేశారు. ఈమెకు ఏసీడీ బకాయిల కింద ఏకంగా 2,990 రూపాయలు వేశారు. ఈ విధంగా నెలకు 500 నుండి 600 రూపాయల వరకూ బిల్లు వచ్చే వినియోగదారులకు ఏసీడీ చార్జీలు 1,200 రూపాయలనుండి 1,600 వేల రూపాయల వరకూ అదనంగా బిల్లు వేస్తున్నారు. దీంతో సామాన్యుడు కరెంటు బిల్లు పేరు చెబితే బెంబేలెత్తిపోతున్నారు.

# మార్చి 12న టౌన్‌ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్‌సీర్ పరీక్ష

## వారం ముందు నుంచి హాల్ టికెట్స్ డౌన్‌లోడ్‌కు అవకాశం : టీఎస్‌పీఎస్‌సీ

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్‌సీర్ పోస్టుల కోసం నిర్వహించే పరీక్షను మార్చి 12న నిర్వహించనున్నట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) ప్రకటించింది. ఇందుకు సంబంధించి నోటిఫికేషన్ నంబర్ 14-2022ను టీఎస్‌పీఎస్‌సీ జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మార్చి 12న పరీక్షకు సిద్ధం కావాలని కమిషన్ సూచించింది. పరీక్షకు వారం రోజుల ముందు తమ హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు.

# గిరి ప్రదక్షిణకు విస్తృత ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి, జనవరి 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే సంక్రాంతి సంబరాలకు విస్తృతస్థాయి ఏర్పాట్లును ఆలయాధికారులు చేపట్టారు. వారం రోజులుగా ఏర్పాట్లను ఆలయ ఇఓ వికెసాగర్‌బాబు పర్యవేక్షిస్తున్నారు. ఆలయంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించటం ఆనవాయితి. ధనుర్మాసం ప్రారంభం అయినప్పటి నుంచి పట్టణంలో ప్రతి రోజూ గౌరమ్మ గ్రామోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది గిరి ప్రదక్షిణ భారీ ఎత్తున నిర్వహించాలని సంక్రాంతి, శివరాత్రి బ్రహ్మోత్సవాలకు బారీ ఎత్తున జనం హాజరౌతారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అధికారులను పరుగులు తీయిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 16న కనుమ సందర్భంగా స్వామి అమ్మవార్ల గిరిప్రదక్షిణను నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఈ నెల 15న గిరిప్రదక్షిణకు ముందు ప్రదోష మూర్తుల గిరి ప్రదక్షిణను నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. కాగా ఈ నెల 15న సంక్రాంతి పర్వదినం సందర్బంగా అమ్మవారిని గొబ్బెమ్మగా బంగారుసింహావాహనంపై గ్రామోత్సవం నిర్వహిం చుటకు సన్నాహాలు చేస్తున్నారు.

**మూడు రోజులు ఆర్జిత సేవలు రద్దు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా సంక్రాంతి పర్వదినాన నిర్వహించే ఉత్సవాలు,అలాగే గిరి ప్రదక్షిణ సందర్భంగా ఉత్సవర్లు ప్రదక్షిణకు వెళతారు కాబట్టి మూడు రోజుల పాటు భక్తుల ఆర్జీత సేవలు రద్దు చేసినట్లు ఆలయాధికారి వికెసాగర్‌బాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 15,15 తేదుల్లో మూడు కాలాల అభిషేకాలను దేవస్థానం రద్దు చేసినట్లు వివరించారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు యథావిధిగా నిర్వహించబడుతుందని తెలిపారు.

# రేపు డయల్ యువర్ 'టిటిడి ఇఓ'



**తిరుమల,జనవరి 11 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలో గానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు, సలహాలు తెలిపేందుకు ఈనెల 13వతేదీ శుక్రవారం తిరుమలలో 'డయల్ యువర్ ఇఓ' కార్యక్రమం జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శుక్రవారం ఉదయం 9నుంచి 10 గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

## ఎంఎల్ఎలకు ఎర కేసులో కొనసాగుతున్న వాదనలు

# తదుపరి విచారణ 18కివాయిదా

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఎంఎల్ఎలకు ఎర కేసుకు సంబంధించి హైకోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. ఈ కేసు విచారణను సిట్ నుంచి తప్పించి సిబిఐకి ఇస్తూ హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పు ఇవ్వడాన్ని రాష్ట్ర సర్కారు సవాల్ చేయడం తెలిసిందే. దీనిపై పది రోజులుగా వాదనలు కొనసాగుతుండగా ఇది బుధవా రం కూడా కొనసాగింది. బుధవారం విచారణలో సర్కారు తరపు న్యాయవాది తోపాటు రోహిత్ రెడ్డి తరపు న్యాయవాది తమ వాదనలను వినిపిస్తూ ఈ కేసు విచారణను సిబిఐకి ఇవ్వడం ఎంతమాత్రం సరైందికాదన్నారు. ఇది రాష్ట్రపోలీసు విభాగం ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడమేనని వారు అభివర్ణిం చారు. ఈ కేసులో నిందితుల తరపు న్యాయవాదులు తమ వాదనలు ఇప్ప టికే వినిపించగా సర్కారు తరపున వాదిస్తున్న సుప్రీం కోర్టు సీనియర్ న్యాయ వాది దుశ్యంత్ దవే ఢిల్లీ నుంచి ఆన్ లైన్ ద్వారా తన వాదనలు వినిపిస్తు న్నారు. అయితే ఆయనకు జ్వరం రావడంతో వాదనలు వినిపించేందుకు కొంత గడువు కావాలని అడ్వకేట్ జనరల్ ప్రసాద్ హైకోర్టును వేడు కున్నారు. దీనికి అంగీకరించిన చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ తుకారం నేతృత్వం లోని ధర్మాసనం తదుపరి విచార ణను ఈ నెల 18వ తేదీకి వాయిదా వేసింది. ఇదే సమయంలో హైకోర్టుకు గురువారం నుంచి సంక్రాంతి సెలవులు కూడా వుండడంతో ఎంఎల్ఎలకు ఎర కేసును వాయిదా వేసినట్లు ధర్మాసనం పేర్కొంది. దీంతో ఈ కేసుకు సంబంధించి సిబిఐ ఇప్పట్లో కేసు నమోదు చేసే అవకాశాలు లేవు.

# రైతు బంధు కింద రూ.5,318.73 కోట్లు జమ: మంత్రి నిరంజన్‌రెడ్డి


**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** రైతు బంధు కింత ఇంత వరకూ 59,08,453 రైతులకు 5,318.73 కోట్ల రూపాయలను విడుదల చేసినట్లు వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటనలో యాసంగి సీజనుకు సంబంధించి బుధవారం రోజున 2,49,969 మంది రైతులకు సంబంధించి 11,28,184.38 ఎకరాలకు గాగాను 564.08 కోట్ల రూపాయలను పంపిణీ చేశామన్నారు. తాము అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలు యావత్తు దేశాన్నే ఆకర్షిస్తున్నాయని పేర్కొన్నారు.

# అర్ధరాత్రి మూతబడిన వైకుంఠద్వారం!

## పదిరోజుల్లో 6లక్షలు దాటని భక్తులు

## మహాలఘులోనే వైకుంఠ దర్శనం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠ వాసుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆల యంలో పదిరోజులపాటు తెరచి ఉంచి, భక్తులకు మోక్షమార్గంలో దర్శన భాగ్యం కల్పించిన వైకంఠ ద్వారాలు బుధవారం అర్ధరాత్రి 12.05గంటలకు మూతబడ్డాయి. ఈ పదిరోజులు టిటిడి అంచనా లకు తారుమారుచేస్తూ సరాసరి 5.89లక్షలమంది భక్తులకు వైకుంఠ దర్శనాలు చేయించగలిగారు. జనవరి 1వతేదీఅర్ధరాత్రి దాటిన తరువాత ధను ర్మాసంలో వైకుంఠ ఏకాదశి ఘడియల్లో గోవిందుని ఆలయంలోని వైకుంఠద్వారాలను ఆలయ అర్చ కులు ఆగమోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి తెరిచి రోజువారీగా 60వేలమంది వరకు భక్తులకు దర్శనం చేయించేలాచూశారు. అందరికీ మహాలఘు దర్శనాలనే పరిమితం చేశారు. సామాన్యభక్తుల నుంచి వచ్చేరద్దీని ముందుగానే గ్రహించిన తిరు మల తిరుపతి దేవస్థానం వర్గాలు అందుకు తగ్గట్లు సాధారణ సర్వదర్శనాన్ని రద్దు చేశారు. పవిత్రమైన వైకుంఠ దర్శనాలకు జనవరి 1వతేదీకి ముందుగానే ఆన్‌లైన్‌లో 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు రోజుకు 25వేలు టిక్కెట్లు, శ్రీవాణి బ్రేక్ దర్శనం టిక్కెట్లు 2వేలు, వెనుకబడిన వర్గాల ప్రజలు వెయ్యిమందికి, ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో జనవరి 1వతేదీ నుంచి 9వతేదీ వరకు రోజుకు 50వేలమంది భక్తులకు ఉచిత సర్వదర్శన టైమ్ స్లాట్ టోకెన్లు జారీచేశారు. ఈ లెక్కన భక్తులు వైకుంఠ దర్శనాలకు తిరుమలకు చేరుకుని ఉంటే పదిరోజులు సరాసరి 8క్షలమంది వరకు భక్తులకు మోక్షమార్గం దర్శనం జరిగేది. అయితే చాలావరకు ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ టోకెన్లు అందుకున్న భక్తులు రోజుకు సరాసరి 25వేలమంది వరకు రాలేకపోయా రనేది టిటిడి వర్గాల అంచనా. బుధవారం అర్ధరాత్రి వైకుంఠ ద్వారాలు మూసివేసిన సమయానికి సుమారు 5.89లక్షలమంది వరకు భక్తులకు దర్శనం కల్పించగలిగారు. పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి జనవరి 2వతేదీ తొలి రోజు వైకుంఠ ఏకాదశిన 69,414మంది భక్తులను అనుమతించి, దర్శనం చేయించగా 2వ రోజు వైకుంఠద్వాదశిరోజు 71,924మంది భక్తులు పవిత్ర మైన వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. 3వరోజు 4వతేదీ 61,116మంది, 5వరోజు 5వతేదీ వైకుంఠదర్శనం చేసుకున్న భక్తుల సంఖ్య 47,781 మంది మాత్రమే నమోదుకావడం కొసమెరుపు.



జనవరి 6వతేదీ 45,887మంది భక్తులు, 7వతేదీ 62,856 మంది, 8న 67,169మంది, 9న 56,003మంది, 10వతేదీ మంగళవారం రాత్రి వరకు 58,184మందిభక్తులు మాత్రమే మహా లఘులో వైకుంఠ దర్శనాలు చేసుకోగలిగారు. బుధ వారం సాయంత్రం వరకు 32వేలమంది భక్తులు మాత్రమే వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. అర్ధరాత్రికి మరో 25వేలమంది వరకు భక్తులకు వైకుంఠ దర్శనం చేయించగలిగినా 60వేలమంది వరకు ఉంటుంది. ఈ లెక్కన గత పదిరోజులు 6లక్షలుమంది భక్తులు లోపే వైకుంఠ దర్శనాలు చేసుకోగలిగారు. ఈపదిరోజులు కానుకల రూపంలో శ్రీవారి హుండీకి లభించిన ఆదాయం సరాసరి 39 కోట్ల రూపాయలవరకు చేకూరింది. 2వతేదీ నుంచి వరుసగా హుండీ ఆదాయం పరిశీలిస్తే 2వతేదీ టిటిడి రికార్డులను బ్రేక్‌చేస్తూ 7.68కోట్ల రూపా యలు ఆదాయం లభించింది. 3వతేదీ 3.13కోట్లు, 4న 4.19కోట్లు, 5న 2.10కోట్లు, 6న 4.53కోట్లు రూపాయలు,7వతేదీ 2.21కోట్లు, 8న 3.86 కోట్లు, 9న 3.89కోట్లు, 10న 4.20కోట్లు రూపా యలు కానుకల రూపంలో హుండీకిలభించింది.

**వైకుంఠ దర్శనానికి ఎంతో ప్రాధాన్యత!**

108 వైష్ణవాలయాలలో అత్యంత పవిత్రమైన... ఎంతో ప్రాధాన్యత ఉన్న వైకుంఠద్వార దర్శనానికి భక్తులు భారీగా తరలిరావడం జరుగుతుంది. కలియుగవైకుంఠం తిరుమల ఆలయంలోనూ వైకుంఠ ద్వార దర్శనాలు ఈ ఏడాది కూడా పదిరోజులు అమలుచేయడంతో భారీగానే భక్తులు వస్తారని టిటిడిఅంచనా. గతంలో రెండు రోజులు వైకుంఠ ద్వారం తెరచి వుంచి భక్తులకు దర్శనం చేయించే రోజుల్లో 2లక్షలమంది వరకు ఉండేది. 2022వ సంవత్సరం నుంచి పదిరోజులు వైకుంఠదర్శనాలు అమలుచేస్తున్నారు. రోజుకు 80వేల మంది భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం చేయించేలా టిటిడి అధికారులు అంచనా వేసి తదనుగుణంగా ఏర్పాట్లు చేసినా భక్తుల నుంచి ఆశించిన స్థాయిలో స్పందన లేకపోయింది. ఈ పదిరోజులు జనవరి 2నుంచి 11వరకు టిక్కెట్లు, టోకెన్లు ఉన్న వారికే వడ్డీకాసులవాని మూలవిరాట్టు దర్శనంతో బాటు వైకుంఠ ద్వారదర్శనం చేసుకునే అవకాశం కల్పించడంతో కూడా భక్తులు రాలేకపోయారు.

తెలంగాణ ప్రభుత్వం
నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
కార్యనిర్వాహక ఇంజనీరు, ఇరిగేషన్ డివిజన్ నం.1, కొల్లాపూర్ వారి కార్యాలయము వారు ఈ క్రింది పనులకు టెండర్లను ఆహ్వానించడమైనది. క్ర.సంఖ్య నెం.1. టెండరు నోటీసు నెం. 04/ID-1/KLPR/2022-23, Dt:10.01.2023. పనిపేరు: O&M- నాగర్‌కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ (మం), కుడికిళ్ళ (గ్రా), ఊరచెరువుకు మరమ్మతులు చేయుట గురించి. -రెండవ పిలుపు. అంచనా విలువ రూ.లక్షలు: 6.37. పై పనులకు టెండర్లను స్వీకరించు చివరి తేదీ: 19.01.2023 సా.2.00గం.ల వరకు. గమనిక: మిగతా వివరములకు "www.tender.telangana.gov.in"(Or) "www.eprocurement.gov.in" వెబ్‌సైట్ నందు తేదీ: 12.01.2023 నుండి చూడగలరు.
సం/-.కార్యనిర్వాహక ఇంజనీరు, ఇరిగేషన్ డివిజన్ నం.1, కొల్లాపూర్.
DIPR.No.11232-PP/CL/Advt/1/2022-23 తేదీ:11.01.2023

వార్త


అవినీతి అనేది ఊబి వంటిది,
అంటుకుంటే వదలదు.

-ఛార్లెస్ కాలెబ్ కాల్టన్

# సంక్షోభంలో యువజనం!

యువతే జాతి పురోగతికి మూలాధారం. రేపటి బాలలు, యువకులే రేపటి దేశ భవిత నిర్ణేతలు. యువజనశక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలు అంటూ ఉపన్యాసాలు ఇస్తూ యువజన సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నట్లు ప్రకటిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. దృఢత్వాన్ని, స్థిరత్వాన్ని అమృతత్వాన్ని అందించిన కారణజన్ముడు స్వామి వివేకానందుని జన్మదినం జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నాం. యువతను ప్రోత్సహించేందుకు అన్నిరకాల చేయూతను అందిస్తున్నట్లు చెప్పుకుంటూనే ఉన్నాం. కానీ యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువకులే కాదు ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. నగరాల్లో, పట్టణాల్లో ఉన్న యువతీయువకుల పరిస్థితి ఇందుకు మినహాయింపు కాకపోయినా దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి అత్యంత దారుణంగా తయారవుతున్నది. చదివిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భరపరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. డిగ్రీ, పోస్టుగ్రాడ్యుయేషన్ లాంటి ఉన్నత చదువులే కాదు ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చదివిన యువకులు గ్రామాల్లో రోజువారీ వ్యవసాయ కూలీకి వెళ్లలేక ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో కూలికి వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక లక్షలాది మంది యువజనులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు ఒక స్థానం కల్పించుకోవాలనే ఒక తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంగా అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. నగరాల్లో జీవనం సాగించలేక గ్రామాలకు వెళ్లి ఉండలేక సతమతమైపోతున్నారు. ఇక మెడికల్, ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సు చదివిన కొందరు యువతీయువకులు విదేశాలకు వెళ్లిపోతున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో తాము చదువుకున్నామని వారికి తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదివి ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదోరకంగా విదేశాలకువెళ్లి విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడ ప్రజలకు సేవలు అందించడానికి ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో తెలుగు రాష్ట్రాల యువతీయువకులే అగ్రస్థానంలో ఉన్నారు. వీరంతా ఎందుకు వెళ్తున్నారో అన్నది ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. ఒకవేళ వీరంతా ఇక్కడే సేవలు అందించాలనుకున్నా వారికి తగిన వసతులు, వేతనాలు చెల్లించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతో శాస్త్రసాంకేతిక రంగాలు వడివడిగా పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాసంపత్తిని సంతరించుకొని శక్తియుక్తుల ప్రతిభాసామర్థ్యాలతో విశ్వాంతరాలపై సాధిస్తున్న విజయాల వెనుక యువతశక్తిపాత్ర అత్యంత కీలకమైందనే విషయాన్ని మన నేతలు పదేపదే వక్కాణిస్తూనే ఉన్నారు. నవ భారత నిర్మాణానికి ఉద్యమించి దేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేయాల్సిన పవిత్ర బాధ్యత యువజనుల భుజస్కంధాలపై ఉందని, సమాజాన్ని ముందుకు నడిపేది కొత్తమార్పులకు, జాతివికాసానికి చేతులు కలిపి దోహదం చేసేది యువజనులేనన్నది నిర్వివాదం. ఇలాంటి వాస్తవాలు ఎన్నో పాలకులకు స్పష్టంగా తెలిసినా యువజన సంక్షేమం కోసం ఎన్నో పథకాలు చేపడుతున్నా ఆచరణలో అవి అంతగా సఫలీకృతం కావడం లేదు. పాలకుల ఉపన్యాసాలు చేస్తున్న ప్రకటనలు వింటుంటే మరోకపక్క కోట్లాది రూపాయలు ఖర్చుపెడుతూ యువజనుల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని పాలకులు ప్రకటిస్తున్నా యువకుల్లో ఇంత నిరుత్సాహం, నిరాశానిస్పృహలు ఎందుకు కలుగుతున్నాయనే అనుమానాలు రాకతప్పదు. అటుగ్రామాల్లోని యువత, ఇటు నగరాల్లోని యువత కుల,మత,వర్గ బేధాలు లేకుండా అందరిలోనూ అవే వ్యక్తమవుతున్నాయి. వాస్తవాల్లోకి వెళ్లితే అనేక ఆశ్చర్యకర విషయాలు వెలుగుచూస్తున్నాయి. ఇవి పాలకులకు తెలియదంటే నమ్మశక్యం కూడా కాదు. ప్రధానంగా యువజనుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాల్లో రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రితపక్షపాతం వంటివాటిని నిరోధించకపోవడం వల్లనే యువజనులపై తీవ్రప్రభావం చూపుతున్నది. ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నారు. నిజమైన లబ్ధిదారుల చెంతకు చేరక రాజకీయ పలుకుబడో, డబ్బున్నవారికో దక్కడంతో యువజనుల్లో అసంతృప్తి మరింత పెరుగుతున్నది. ఇక రుణాలు మంజూరు చేయిస్తామనో, లేక ఉద్యోగాలు ఇప్పిస్తామనో మోసాలు చేసే దళారులు పెరిగిపోయారు. నిరుద్యోగులను మోసం చేసే కార్యక్రమం నిరాటంకంగా జరుగుతున్నది.లక్షలాది రూపాయలు తలతాకట్టుపెట్టి ఉద్యోగం కొరకు దళారులకు ఇచ్చిన డబ్బు తిరిగిరాదని మోసపోయామని తెలుసుకున్న ఎందరో అమాయక యువకులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.ఇదంతా ఆ లేత మనసులపై చెరగనిముద్రవేస్తున్నది. సమాజంపై ప్రేమ, అభిమానం ఉన్న యువకులే పగ,ద్వేషంతో రగిలిపోతున్నారు. దీంతో వారు రకరకాల మార్గాలవైపు మొగ్గుచూపుతున్నారు.ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. యువజనుల్లో ఆత్మవిశ్వాసం పెంచేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నాలుచేయాలి. అప్పుడే స్వామి వివేకానందుడిని స్మరించుకుంటూ యేటా జరుపుకునే జాతీయ యువజన దినోత్సవానికి అర్థంపర్థం ఉంటుంది.

పాలకులు సాధారణంగా ప్రజల వంటివారు కారు, కానీ పాలకుడు మంచివాడైతే ప్రజలు కూడా మంచివారుగా ఉంటారు.



చాణక్యుడు

శారీరక అనారోగ్యం ఔషధం వలన ఉపశమిస్తే, మానసిక అనారోగ్యం పెద్దలను సేవించడం వలన ఉపశమిస్తుంది.



ఎక్కిరాల కృష్ణమాచార్య

# సింగరేణి ప్రైవేటీకరణలో ఎవరి పాత్ర ఎంత?

**భారత్‌జోడో పాదయాత్ర చేస్తున్న రాహుల్‌గాంధీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రభుత్వ పరిశ్రమల ప్రైవేటీకరణకు అడ్డుకట్ట వేస్తామని ప్రకటించారు. నిజంగా కూడా అన్ని రాజకీయపార్టీలు మేనిఫెస్టోల్లో ప్రభుత్వపరిశ్రమల పరిరక్షణకు ప్రాధాన్యతనుఇవ్వాలి. ప్రజలు కూడా ప్రభుత్వపరిశ్రమల వలననే మార్కెట్ గుత్తాధిపత్యం పెరగకుండా నిలువరించబడుతుందని, సంపద వికేంద్రీకరణ జరిగి సామాజిక అభివృద్ధి జరుగుతుందని గుర్తించి రాజకీయపార్టీలపై ఒత్తిడిని పెంచాలి.**

**మేరుగు రాజయ్య**

సింగరేణి భవిష్యత్తుపై కార్మికులు ఆందోళనలు చెందుతున్నారు. అయినప్పటికీ యేటేటా నిర్దేశిత బొగ్గు ఉత్పత్తిని తీస్తున్నారు. అలాగే సంస్థ ప్రైవేట్‌పరం కాకుండా కంటికి రెప్పలాగ కాపాడుకుంటున్నారు. అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లోని నాటి తెలుగుదేశం ప్రభుత్వం కోయగూడెం ఓపెన్‌కాస్ట్‌లో ప్రవేశపెట్టిన ప్రైవేట్ సర్ఫేస్ మైనర్‌కు వ్యతిరేకంగా 'సింగరేణి పరిరక్షణ కమిటీ'గా కార్మిక సంఘాలన్నీ కలిసి 2000ఫిబ్రవరి 9నుండి 21 వరకు 13 రోజులు సమ్మె చేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో సేవ్ సింగరేణి ప్రధాన డిమాండ్‌గా ముందుకుతెచ్చారు.స్వరాష్ట్రంసాధన వలననే సింగరేణికి మనుగడ ఉంటుందన్న ఆకాంక్షను భావవ్యాప్తి చేశారు. దానికి కారణాలు చాలా ఉన్నాయి సింగరేణి అంటే తెలంగాణకు గుండెకాయ.ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కొంగుబంగారం. ప్రతి ఊరితోను,సామాజిక వర్గంతోను సింగరేణికి బంధుత్వం ఉన్నది. మూడుతరాల కుటుంబాలు సంస్థ ప్రగతిలో పాలుపంచుకున్నాయి. 1889లో 59,671 టన్నుల బొగ్గు ఉత్పత్తితో ప్రారంభమైన సింగరేణి ప్రస్థానం 2021-2022 నాటికి 1,475.6 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. ఇంకా 10,840 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు ఉన్నాయి. దేశీయ బొగ్గు ఉత్పత్తిలో 9.2శాతం తోడ్పడుతుంది. సింగరేణి బొగ్గు 82 శాతం థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు, 9శాతం చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు, ఐదు శాతం క్యాప్టీన్ పవర్ స్టేషన్‌లకు, నాలుగు శాతం సిమెంట్ కంపెనీలకు సరఫరా అవుతోంది. థర్మల్ విద్యుత్ యూనిట్ ఉత్పత్తి కావడానికి 0.538కిలో గ్రాముల బొగ్గును బాయిలర్‌లో దహనం చేయాలి. అలా ఒక మెగావాట్ థర్మల్ విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి 53,800 కిలో గ్రాముల బొగ్గును మండించడం ద్వారా బాయిలర్ ట్యూబ్‌లలోని నీరు మసలడంతో తయారైన స్టీమ్ వేగంగా ప్రవహించి టర్బైన్ జనరేటర్‌ను తిప్పడం ద్వారా విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. తిలా పాపం తలా పిడికెడు అన్న చందంగా సింగరేణి ప్రైవేటీకరణలో అందరి పాత్ర ఉన్నది. తెలంగాణ ఆకాంక్షలలో మా బొగ్గు,మా సింగరేణి,మా ఉద్యోగాలు భాగమైనాయి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంవత్సరం 2014 మార్చి 31సింగరేణిలో 50.47 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. 61,778 మంది ఉద్యోగులు పనిచేశారు. స్వరాష్ట్రంలో ఓపెన్‌కాస్ట్ బొగ్గు తవ్వకాల వేగిరంవలన కాంట్రాక్టీకరణ, యాంత్రీకరణ వలన2022 మార్చి 31నాటికి 65.02 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి పెరిగింది. కాని ఉద్యోగులు 41,362 మందికి తగ్గినారు. అధికారులు 2,653 మంది పనిచేస్తున్నారు. అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో జైపూర్‌లో సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టు 1200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం గల ప్రాజెక్టు నిర్మాణం 2011 నవంబర్ 11న ప్రారంభమైంది.రూ.8250 కోట్ల వ్యయంతో పూర్తయి 2016సెప్టెంబర్ 25న విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమైంది. ఎన్.టి.పి.సిలోగాని, రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలలోగాని ఆపరేషన్, రొటీన్ మేయింటనెన్స్ పనులను పర్మినెంట్ ఉద్యోగులతో నిర్వహించుకుంటారు. కాని ఎన్‌టిపిసి థర్మల్ ప్రాజెక్టు ఆపరేషన్, ప్రీవెంటీవ్,రోటీవ్ మెయింటనెన్స్ పనులన్నింటినీ స్టీగ్ అనే బహుళజాతి సంస్థకు కాంట్రాక్టు ఇచ్చారు. ఇప్పుడు




2021 మే1 నుండి పవర్ మేక్ ప్రాజెక్టు లిమిటెడ్‌కు కాంట్రాక్టుకు ఇచ్చారు. నాటి ముఖ్యమంత్రి 47.53 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలను 600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టుకి సరఫరా చేయడానికి సింగరేణి కంపెనీకి అనుమతిని ఇచ్చారు. కాని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2015 జనవరి 12న రీ అలికేషన్ ప్రాతిపదికన ఎ.ఎం.ఆర్ అనే ప్రైవేట్ కంపెనీకి ఇచ్చారు.ఇల్లందులో జెకెఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులోని ఓవర్ బర్డెన్ బొగ్గు ఉత్పత్తి పనులలో ప్రైవేట్ వారికి అవకాశం ఇచ్చారు. అండర్ గ్రౌండ్ బొగ్గు గనుల్లో రూఫ్ బోల్టింగ్, కోల్ డ్రిల్లింగ్, గాలిగోడల నిర్మాణం,పారా మెడికల్ సిబ్బంది,సెక్యూరిటీ గార్డ్, సేల్‌పికింగ్, కోల్ వాషరింగ్, ఔట్‌డోర్ ఎలక్ట్రికల్ పనులను ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులలో మట్టి తొలగింపు, యంత్రాల రిపేర్ పనులను,క్యాంటీన్‌ల నిర్వహణను కాంట్రాక్టుకు ఇచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో బొగ్గుబాయి కొలువులు కూడా కరవు అయ్యాయి. ఇక కేంద్రంలోని ప్రభుత్వం ప్రభుత్వ పరిశ్రమలైన కోల్ ఇండియా లిమిటెడ్, సింగరేణి కంపెనీలకు బడ్జెట్ సపోర్ట్‌ను ఉపసంహరించుకున్నది. ప్రభుత్వ బొగ్గు పరిశ్రమకు రక్షణగా ఉన్న బొగ్గు గనుల జాతీయకరణ చట్టం 1973ను 2018జనవరి 8న రద్దు చేశారు. 2019 ఫిబ్రవరి 20న ఆర్థిక వ్యవహారాల కేంద్ర మంత్రివర్గ సంఘం పెద్ద, మధ్య,చిన్న స్థాయి బొగ్గుగనులను ప్రైవేట్‌కు ఇవ్వడానికి అనుమతించింది.2019 ఆగస్టు 28న కేంద్ర కేబినెట్ బొగ్గు రంగంలో 100శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతించింది. 2019 సెప్టెంబర్ 13న రెవెన్యూ, బొగ్గు మంత్రిత్వశాఖల కార్యదర్శులు, నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ పాల్గొన్న సమావేశం బొగ్గు రంగాన్ని ప్రైవేటీకరించే సంస్కరణలను సిఫార్సు చేసింది. సాక్షాత్తు ప్రధానమంత్రి కమర్షియల్ మైనింగ్ ప్రాతిపదికన 44 బొగ్గు బ్లాక్‌లను కేటాయించడానికి వేలం పాటను ప్రారంభిచారు. వేలం పాటలో బొగ్గు బ్లాక్‌లను దక్కించుకున్నవారికి మౌలిక సదుపాయాల కల్పనకు 50వేల కోట్ల రూపాయల ఆర్థిక సహాయం చేస్తామని ప్రకటించారు. నవంబర్ మూడున 305 మిలియన్ టన్నుల క్యుములేటీవ్ పీక్ రేట్‌కెపాసిటీతో 11రాష్ట్రాలు జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రాజస్థాన్, తమిళనాడు, బీహార్‌ల్లో ఉన్న 141 బొగ్గుగనులను ఆరవ విడతగా వేలంపాటను నిర్వహించింది. దానికి రూ.ఆరువేల కోట్లను ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాన్ని విడుదల చేస్తున్నామని తెలిపింది. అందుకు పెట్టుబడిదారులు ఏక కాలంలో బొగ్గు గ్యాసిఫికేషన్‌పై దృష్టి పెట్టాలని కోరింది. సింగరేణి కంపెనీలో 51 శాతం వాటా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఉండగా కేంద్రప్రభుత్వానికి 49 శాతం వాటా ఉన్నందున సింగరేణికి సంబంధించి ఏ నిర్ణయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం తీసుకోలేదని, రాష్ట్ర ప్రభుత్వానికే నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నదని వివరణ ఇచ్చారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పారిశ్రామిక విధానాల వలన సింగరేణి మనుగడపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.భారత్‌జోడో పాదయాత్ర చేస్తున్న రాహుల్‌గాంధీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రభుత్వ పరిశ్రమల ప్రైవేటీకరణకు అడ్డుకట్ట వేస్తామనిప్రకటించారు.నిజంగా కూడా అన్ని రాజకీయపార్టీలు మేనిఫెస్టోల్లో ప్రభుత్వపరిశ్రమల పరిరక్షణకు ప్రాధాన్యతనుఇవ్వాలి. ప్రజలు కూడా ప్రభుత్వపరిశ్రమల వలననే మార్కెట్ గుత్తాధిపత్యం పెరగకుండా నిలువరించబడుతుందని, సంపద వికేంద్రీకరణ జరిగి సామాజిక అభివృద్ధి జరుగుతుందని గుర్తించి రాజకీయపార్టీలపై ఒత్తిడిని పెంచాలి.ఒడిశా ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరణ చేసినట్లుగానేరాష్ట్ర ప్రభుత్వం కూడా కాంట్రాక్ట్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా పదోన్నతులను కల్పించి, కాంట్రాక్ట్ పనులను రద్దు చేసి సింగరేణి మనుగడకు తోడ్పడాలి. ●

**(రచయిత: కేంద్ర కార్యదర్శి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్)**

# రాజకీయ స్వరం మారుస్తున్న నేతలు


**అంబీరు శ్రీకాంత్**

గెలుపు పందెమే ముఖ్యంగా రాజకీయ పార్టీల నేతలు తమ పల్లవి మారుస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలోనూ ఈ పరిస్థితి నెలకొంది. ఒకప్పటిలా రాజకీయ పార్టీలు ఇప్పుడు సిద్ధాంత రాద్ధాంతాలను అంతగా పట్టించుకోవడం లేదు. గెలుపు వ్యూహాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల సిఎంలు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి గెలుపునకు వ్యూహాలు రచించుకుం టున్నారు. 175కు 175 సీట్లు తమవేననే ధీమాతో ఎన్నికలకు ఏడాది ముందే వైఎస్ జగన్ ప్రచారపర్వం ప్రారంభించారు. ఇక తెలంగాణ సిఎం కెసిఆర్ పేగుబంధమైన తెలంగాణ పదాన్ని తొలగించి భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) అంటూ జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి 'దేశ్ కీ నేత' కావాలని తహతహలాడుతున్నారు. గుణాత్మక మార్పును దేశంలోనూ తీసుకొస్తానని చెప్తున్నారు. ఒకప్పుడు ప్రత్యేక తెలంగాణ సెంటిమెంటును చాలా చక్కగా పండించిన కెసిఆర్ ఇప్పుడు స్వరం మార్చారు. జనసేన నేతలను బిఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. తోట చంద్రశేఖర్‌ను బిఆర్ఎస్ ఎపి అధ్యక్షులుగా నియమించారు. ఈ క్రమంలో కెసిఆర్ ఇక ఎపి పాలకులను విల్లన్లుగా చూపే ప్రయత్నం చేయకపోవచ్చు. రాజకీయంగా చంద్రబాబు నాయుడును దునుమాడే పరిస్థితులు కనబడకపోవచ్చు. ఎందుకంటే బిఆర్ఎస్ పేరిట కెసిఆర్ ఎపి రాజకీయాల్లోకి ఎంట్రీ అవుతున్న తరుణంలో చంద్రబాబు నాయుడు టిడిపిని మళ్లీ తెలంగాణలో యాక్టివ్ చేస్తున్నారు. మొత్తంగా



ఒక ఆకులోనే రాజకీయ పాఠాలు నేర్చుకున్న చంద్రబాబు నాయుడు, కెసిఆర్ మళ్లీఉభయ తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో కేంద్ర బిందువుగా మారేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎపిలో అయితే మళ్లీ 2014నాటి పరిస్థితులు కనబడుతున్నాయి. అప్పట్లో మాదిరిగా ఎపిలో మళ్లీ జనసేన- బిజెపి, టిడిపి పొత్తు పొద్దు పొడిచేలా ఉందన్న చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతున్నది. చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల భేటీ ఈ చర్చకు ఆజ్యం పోస్తున్నది. తానే చొరవ తీసుకొని అన్ని పార్టీలను కలుస్తానని వారిని కలుపుకుని వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వనని పవన్ కల్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలు పొత్తులు ఉండేందుకు దోహదపడతాయని అంచనా వేసుకోవచ్చు. అయితే పవన కల్యాణ్ ఎపి ముఖ్యమంత్రి అవుతారా? జనసేన శ్రేణులు ఏ విధంగా పవన్ కల్యాణ్ జనసేన పార్టీని అధికారంలోకి తీసుకొస్తాయి? మళ్లీ చంద్రబాబే సిఎంగా ఉంటారని పవన్ ప్రచారం చేస్తారా? అనే తదితర ప్రశ్నలకు సమాధానాలు రాబోయే రోజుల్లో తెలుస్తాయి. ప్రజాస్వామ్యంలో ప్రజల తీర్పే నాయకులకు శిరోధార్యం. కావున ప్రజలు సైతం నాయకుల ఎత్తుగడలను గమనించాలి. ప్రయోజన రాజకీయాలే పరమావధిగా పనిచేస్తున్న నేతలను ఓటు అనే వజ్రాయుధంతో ఇంటికి పంపించాలి. అవినీతిపరులకు ప్రజాకోర్టులో సరైన గుణపాఠం చెప్పాలి. తమ ఆకాంక్షలు, అభిమతాలను అర్థం చేసుకుని అభివృద్ధికి బాటలు వేసే అసలు సిసలైన ప్రజానాయకులను మాత్రమే అసెంబ్లీ, పార్లమెంటుకు పంపి బాధ్యతాయుతమైన పాత్రలు పౌరులు పోషించాలి. ●

# ప్రజావాక్కు



## ప్రజాస్వామ్యానికి విరుద్ధం

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయం రోజురోజుకు విమర్శలకు దారితీస్తోంది. అందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే తీసుకొచ్చిన జిఒ నం-1.రోడ్లపైసభలు,రోడ్‌షోలు నిషేధిస్తూప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం భావప్రకటన స్వేచ్ఛకు విఘాతం కలిగించడమే.అంతేకాక ప్రజాస్వామ్యస్ఫూర్తికి పూర్తిగా విరుద్ధం. ఎక్కడైనా సభలు, సమావేశాలు నిర్వహించుకునేలా రాజ్యాంగం కల్పించిన హక్కునుహరించడమే.ఇప్పటికే రాష్ట్రంలో 30,144 సెక్షన్లు అమలుచేస్తున్నారు. విపక్షప్రతిపక్ష పార్టీల నాయకులను అణచివేసేలా చర్యలు తీసుకుంటున్నారు.ఇష్టానుసారంగా కేసులు బనాయిస్తున్నారు. గత ప్రభుత్వంలో పనిచేసిన నేతలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు.ఒక్కమాటలో చెప్పాలంటే ప్రతీకారరాజకీయం రాజ్యమేలుతోందని పేర్కొనవచ్చు.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

## సమగ్ర కుల గణన చేపట్టాలి

బీహార్ రాష్ట్రంలో కులగణన జరుగుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన చేపట్టాల్సిన అవసరంఉంది. ఈ నెలలో బీహార్ రాష్ట్రంలో కులగణన చేపడుతున్నారు.దీన్ని అన్నిరాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆదర్శంగా తీసుకోవాలి. కులగణన చేపట్టడం ద్వారా ఆయా కులాల ఆర్థిక, సామాజిక పరిస్థితులు స్పష్టంగా తెలుస్తాయి. బడ్జెట్లో కూడా ఆయాకులాల అభివృద్ధికి నిధులుకేటాయించడం సులభతరం అవుతుంది. ఏ కులం శాతం ఎంత ఉంటే చట్టసభల్లో ఆ కులానికి అన్ని సీట్లు కేటాయించడానికి రాజకీయ పార్టీలకు కూడా అవకాశం ఉంటుంది.అలాగే బడ్జెట్ కూడా కేటాయించవచ్చు.ఇప్పటికే మేమెంతో మాకంతఅనే డిమాండ్‌బిసిలు చేస్తున్నారు. కాబట్టి చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయిస్తే ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉండదు.

-వాసిలి సురేష్, నెల్లూరు

## ఆరోగ్యభద్రత కల్పించాలి

ఐక్యరాజ్యసమితి సుస్థిరఅభివృద్ధిలక్ష్యాల్లో భాగంగా భారత దేశంలో అందరికీ ఆరోగ్యభద్రత ముఖ్యమైనది. 2030 నాటికి ఈ లక్ష్యం చేరుకోవాలని ఐరాస మనదేశానికి దిశానిర్దేశం ఇచ్చింది. తాజా గణాంకాల ప్రకారం మనదేశంలో 41 శాతంలోపు మాత్రమే ఆరోగ్య భద్రత అందుకున్నట్లు జాతీయకుటుంబ ఆరోగ్యసర్వే ఇటీవలతెలిపింది. ముఖ్యంగా గ్రామీణప్రజలు ఇందులో పూర్తిగా వెనుకబడి ఉన్నారు. సిక్కు,ముస్లిం,మైనార్టీ,బడుగు బలహీన వర్గాల ప్రజలు గిరిజనప్రజలుఆరోగ్యభద్రతలో అట్టడుగున ఉన్నారు.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## చేయూత మాటల్లోనేనా!

ప్రత్యామ్నాయ పంటలకు ప్రభుత్వం చేయూత నిస్తుందన్న ముఖ్యమంత్రి ప్రకటన మాటలకే పరిమితం! ఒకసారి ఎన్నికల వాగ్దాన పత్రాన్ని చూస్తే రైతులను ఏ విధంగా మోసం చేశారో అర్థం అవుతుంది. రైతు భరోసాకింద ప్రతిరైతుకు సంవత్సరానికి రూ.12,500అనిచెప్పి,రూ.7500కు కుదించారు. రకరకాల ఆంక్షలతో సగం మంది రైతులను అనర్హులను చేశారు. ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ ఇస్తామని అన్నారు. పాడి రైతులకు లీటరు పాలకు నాలుగు రూపాయల సబ్సిడీ మరచిపోయారు. వడ్డీ లేని రుణాలు ఒట్టి మాటే! డ్రిప్ పరికరాలకు సబ్సిడీ లేదు. వై.ఎస్.ఆర్ జలకళ పేరుతో వేస్తామన్న ఉచిత బోర్లు ప్రచారానికే పరిమితం.వ్యవసాయ విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగించి రైతుల మెడకు ఉరివేస్తున్నారు.ధాన్యం కొనుగోలు సగానికి తగ్గించేశారు.కొన్నధాన్యాన్ని సకాలంలో చెల్లింపులు జరగడం లేదు. పంటల కనీస మద్దతు ధర ఇవ్వడానికి మూడువేల కోట్ల నిధి అని చెప్పి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## తగని వ్యాఖ్యలు!

ప్రముఖ సినీ దర్శకుడు రాంగోపాల్ వర్మ పవన్ కళ్యాణ్ కాపులనుకమ్మోళ్లకు అమ్మేశాడంటూ చేసిన వ్యాఖ్య అభ్యంతరకరం, అనాలోచితం.రాజకీయాల్లో ఎవరివ్యూహాలు వారికి ఉంటాయి. అసలు రాజకీయాల్లో లేని రాంగోపాల్‌వర్మ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారంటే వారికి ఏదో ప్రయోజనాలు ఉండి ఉంటాయి. అలాగే పలుకులాలవారు పలుపార్టీల్లో ఉంటున్నారు.ఒక కులం వాళ్లని ఎవరైనా ఎలా అమ్మగలరు? వివేకం, విజ్ఞత లోపించి, మతిభ్రమించి చేస్తున్న వెకిలి వ్యాఖ్యలు లేదా వెనుక ఏవో దుష్టశక్తుల ప్రేరణగా భావించాలి. కులాల ప్రస్తావన తేవడం ప్రజల్లో ద్వేషభావాలు పెంచే పాలకుల కుటిల పన్నాగం అని సామాన్యులకు సైతం అర్థమవుతున్నది.

-కంభంపాటి కోటేశ్వరరావు, మురళినగర్, విశాఖపట్నం

## స్పష్టత ఇవ్వాలి!

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ తెలుగుదేశం పార్టీతో కలిసి ఉమ్మడి పోరాటంచేస్తామంటున్నారు.రాష్ట్ర విశాల ప్రయోజనాల దృష్ట్యా ఈ పరిణామం ఆహ్వానించదగిందే. అయితే పవన్ కళ్యాణ్ అటు బిజెపితో మిత్రపక్షంగా కొనసాగుతూ తెలుగుదేశంపార్టీతోకలిసి పోరాటంచేయడంసరైన వ్యూహం కాదు. ఆ విధంగా ప్రజావిశ్వాసం పొందలేరు. బిజెపి రాష్ట్ర ప్రయోజనాలు,అభివృద్ధికంటే తమకు రాజకీయమే ముఖ్యమన్న రీతిని పవన్‌కళ్యాణ్ పరిగణనలోకి తీసుకోవాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# భారత్ ఔన్నత్యాన్ని చాటిన వివేకానందుడు



**రమాప్రసాద్ ఆదిభట్ల**

స్వామి వివేకానందునిగా ప్రసిద్ధి గాంచిన భరత మాత ముద్దు బిడ్డ నరేంద్రుని జయంతి నేడు. నేడు భరత జాతికి శుభోదయం. హిందూ సంస్కృతికి మహోదయం. హిందూ సంస్కృతి విస్తృతార్థంలో విశ్వవ్యాప్తం కావడానికి మూలం స్వామి వివేకానంద. హిందూ సంస్కృతి సంకుచిత పరిమితులు దాటి సమస్త విశ్వఆమోదం పొందడానికి కారణభూతుడు మహనీయుడు స్వామి వివేకానంద. జ్ఞానం, ప్రజ్ఞానం, సుజ్ఞానం కలగలిసి ఓ మానవాకృతి దాల్చితే,ఆ ఆకారం స్వామి వివేకానంద. తాత్వికత, దార్శనికత భారతీయత, సంస్కృతీ రక్షణ, సనాతన ధర్మ పరిరక్షణా మూర్తీభవించిన స్ఫూర్తి స్వామి వివేకానంద. కార్యదక్షత, సమన్వయ సామర్థ్యం, విజ్ఞతతో కూడిన సకల సారస్వత సమతుల్యత, సమున్నత,వ్యక్తిత్వ పోషణా ప్రాముఖ్యాన్ని మానవాళికి విశదీకరించిన, మహోన్నత మహిమాన్విత మూర్తి స్వామి వివేకానంద. హిందూమతం మతం కాదని, అది సంస్కృతీ, సారస్వతాల మూలమని, ప్రపంచానికి తెలియచేసిన కారణజన్ముడు స్వామి వివేకానంద. 1863 జనవరి పన్నెండున కోల్‌కతాలో విశ్వనాథ్ దత్తా, భువనేశ్వరీదేవి పుణ్యదంపతుల వంశాంకురం స్వామీజీ శ్రీ రామకృష్ణ పరమహంస గురు నిర్దేశకత్వంలో, మహనీయునిగా స్వామి వివేకానంద తనని తాను ఆవిష్కరించుకున్నారు.ఆవిష్కృతులయ్యేరు.హిందూ మత ఔన్నత్యాన్ని, విశేషాన్ని, విశిష్టతను ప్రపంచ దేశాలు అన్నింటికీ తెలియచెప్పి, హిందూ మతానికో గుర్తింపుని, గొప్పదనాన్ని ఆవిష్కరింపచేసిన భారతదేశ 'మణిదీపం' స్వామి వివేకానంద. హిందూమత తత్వాన్ని, తాత్వికతను,లక్షణాన్ని, లక్ష్యాన్ని పాశ్చాత్యదేశాలకు తెలియచెప్పి, విశ్వయవనిక మీద, హిందూ తాత్వికతా పతాకాన్ని సగర్వంగా ఎగురవేసిన స్రష్ట,ద్రష్ట స్వామి వివేకానంద. స్వామి వివేకానంద అందించిన సందేశాన్ని,సంకల్పాన్ని, ఆయన పథాన్ని,విధాన్ని, విధానాన్ని రేఖామాత్రంగా స్పృశించే ప్రయత్నం చేద్దాం. నిజానికి విస్తృత పరిధిలో ఆవిష్కృతమైన ఆయన మార్గాన్ని, గమనాన్ని, ప్రామాణికతను పూర్తిగా అందించడం,అందించగలగటం ఆషామాషీ వ్యవహారంకాదు. అదొక బృహత్తర కార్యం. ఆకార్యంలో ఎన్నో ఘటనలు. ఎన్నెన్నో సంఘటనలు, ప్రసంగాలు, సందేశపాఠాలు.అవన్నీ చెప్పుకుంటేనే ఆయన విస్తృత రూపం మనకు సందర్శనమవుతుంది. చిన్నచిన్న మాటలలో, చిట్టిపొట్టి సన్నివేశాలతో, అనంతమైన ఆదర్శాన్ని, శక్తియుక్తులను, దృఢత్వాన్ని స్థిరత్వాన్ని అమృతత్వాన్ని అందించిన కారణజన్ముడు స్వామి వివేకానంద. అందుకే ఆయన జన్మదినాన్ని 'జాతీయ యువజన దినోత్సవం'గా జరుపుకుంటున్నాం. స్మరించుకుంటున్నాం. 'మై డియర్ సిటిజన్స్' అనో, 'మై డియర్ లేడీస్ అండ్ జెంటిల్‌మెన్' అనో పాశ్చాత్య పద్ధతిలో సాగుతుండే సంభోదనను, మొదటిసారిగా 'మై డియర్ బ్రదర్స్ అండ్ సిస్టర్స్' (ప్రియమైన సోదర సోదరీమణులారా) అని సంబోధించి, మానవతావాదాన్ని,మానవహితాన్ని, సమ్మతాన్ని, హిందూ మత సారస్వత సంపదలోని ఔన్నత్యాన్ని, పాశ్చాత్యులకు రుచి చూపించిన మహోన్నతుడు స్వామీజీ. పరిపూర్ణమైన మానవునిగా పరిణామం చెందేందుకు ఆయన జీవితం ఓ నిఘంటువు. ఓ ఉద్గ్రంథం. ఆయన జీవితంలో జరిగిన అపూరూప ఘటనలు, అత్యద్భుత సంఘటనలు, ఆయన మార్గం, ఆయన నడత, ఆయన వ్యక్తిత్వం ప్రత్యక్షంగానో,పరోక్షంగానోమనకు మన లక్ష్యాన్ని, గమ్యాన్ని నిర్దేశిస్తాయి.స్వామి వివేకానందను ప్రముఖంగా 'దేశభక్తిగల సాధువు'గా అభివర్ణిస్తారు. నిజానికి దేశభక్తి అంటే ఏమిటి? దేశాన్ని ఇష్టపడటమా? దేశాన్ని ప్రేమించటమా? ఆయన జీవితంలో జరిగిన ఓ సంఘటన ఆధారంగా దేశభక్తి అర్థాన్ని ఔన్నత్యాన్ని తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. స్వామి వివేకానంద ఓ పర్యాయం, సుమారు నాలుగు సంవత్సరాలు పాశ్చాత్య దేశాలలో పర్యటించేరు. ఆ దేశాలలోని జ్ఞానాన్ని,విజ్ఞానాన్నీ సకల సంపదలను, వారి అధునాతన టెక్నాలజీని, వారి ప్రాభవాన్ని, వైభవాన్ని, ఆయా దేశాల అగ్రగామితనాన్ని, తన పర్యటనలలో స్వయంగా చూసేరు. పరిశీలించేరు. తిరిగి భారతదేశానికి వస్తున్నారు. విమానాశ్రయంలో ఓ విలేకరి స్వామీజీ దగ్గరకు వచ్చేరు. స్వామీ! గత నాలుగు సంవత్సరాలుగా అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాలను, ఇక్కడి సిరిసంపదలను, విజ్ఞానాన్ని అభివృద్ధినీ స్వయంగా చూసేరు. ఇప్పుడు మీ దేశానికి తిరిగి వెళ్తున్నారు.మీకిప్పుడు ఏమనిపిస్తోంది?అని అడిగేరు. అప్పుడు వివేకానంద అంటారు అవును ఇక్కడి సంపదలను,భోగాలను, వైభోగాలను, ఈ దేశాల అభివృద్ధినీ స్వయంగా చూసేను. ఇప్పుడు నా మాతృభూమి భారతదేశానికి వెళుతున్నాను. ఈ దేశాలకు రాక ముందు నా దేశాన్ని మామూలుగా ఇష్టపడేవాడిని. ప్రేమించేవాడిని. ఈ దేశాలకు వచ్చాక, ఇక్కడి వాతావరణాన్ని ప్రజలను పద్ధతులను అన్నింటినీ అవలోకనం చేసుకుని,నా దేశానికి వెళ్తున్న నాకు భారతదేశంలోని ధూళి పవిత్రంగా కనిపిస్తోంది. చెట్టు, పుట్ట, గుట్ట, రాయి, రప్పా, కొమ్మా, రెమ్మా, వాగూ, వంకా అంతా పరమ పవిత్రంగా కనిపిస్తున్నాయి. నా భారతదేశంలోని ప్రతి అడుగు, ప్రతి అణువణువూ పరమ పవిత్రంగా, పవిత్రాతి పవిత్రంగా కనిపిస్తోంది. వెరసి నా భారత దేశం నాముందు ఓ సువర్ణ దేవాలయంలా నిలుస్తోంది. సువర్ణ దేవాలయంగా ధగధగలాడుతూ కనువిందు చేస్తోంది. అని ప్రశ్నించిన విలేకరికి సమాధానమిస్తారు స్వామీజీ. ఇదీ దేశభక్తి అంటే. స్వచ్ఛమైన నిత్యమై, సత్యయుతమైన దేశభక్తికి నిదర్శనం ఇంతకంటే మరొకటి ఉండదు అనటం ఏమాత్రం అతిశయోక్తికాదు. అంతమనేది లేనేలేని సారవంతమైన ప్రబోధం ఆయన సందేశం.అవధులు లేని విశాలత్వపు వాడి అయిన అంచులు గలది స్వామి సందేశం. స్వామి జీవితం ఉత్తేజభరితం. ఉద్దీపనా మంత్రం. జాతిని ఉద్దీపన చేయడానికి ఇనుపనరాలు, ఉక్కు కండరాలు, యువతకు అవసరమని యువతను ప్రేరేపించేరు స్వామి.యువతకు, దేశానికి, యావత్ మానవాళికి మహత్తర దిశానిర్దేశం స్వామీజీ. రసవంతం. స్ఫూర్తివంతం. దీప్తివంతం స్వామీజీ.1893లో జరిగిన ప్రపంచ సర్వమత సమ్మేళనంలో భారతదేశాన్ని, హిందూ సంస్కృతిని ఉద్దేశించి స్వామీజీ చేసిన ప్రసంగం భారతీయులపైనే కాకుండా,పాశ్చాత్య ప్రపంచంపై కూడా మహత్తరమైన ప్రభావం కలిగించింది. మానవ శ్రేయస్సుకు సనాతన ధర్మపథమే అనువైన మార్గమని, పాశ్చాత్య తత్వవేత్తలు కూడా అంగీకరించేలా చేసేరు స్వామీజీ. ఏనాటికైనా భారతదేశమే విశ్వ గురువుగా రూపొందుతుందని, తద్వారా మానవకళ్యాణం జరగాలని స్వామీజీ ఆకాంక్షించారు. ధూళే కదా అని కాళ్ల కింద పడి ఉంటుందని, చిన్నచూపు చూడకు. గాలి వచ్చినప్పుడు ఎగిరి నీ కంటిలో పడినప్పుడు దాని సత్తా ఏమిటో తెలిసొస్తుంది అంటారు స్వామీజీ. అంటే అశక్తులనీ, అసమర్థులనీ, ఎవరినీ తక్కువగా చులకనగా చూడొద్దని సమయం వచ్చినప్పుడు, వారే అసహాయశూరులవుతారని పరోక్షంగా సామాన్యుల సామర్థ్యాన్ని చెప్పేరు స్వామీజీ. ఇతరులను నమ్మడం చాలా సులువు. నీ మీద నీవు నమ్మకం ఉంచుకోవడమే పెద్ద ఛాలెంజ్ అంటారు స్వామీజీ.వివిధ అంశాలపైన స్వామీజీ అందించిన కొటేషన్లు, జీవన సంగీతాలను నిర్దేశించే రసరమ్య నొటేషన్లు. స్వామీజీ జీవితం సమాస్తమూ సందేశాత్మకమే. ఆదర్శాత్మకమే, ఆచరణాత్మకమే. దేశభక్తేకాదు. సంస్కృతి, సనాతనత్వం, సంప్రదాయం, నిబద్ధత, కార్యోన్ముఖం, బోధలు, ప్రబోధలు, పట్టుదల, అంకితభావం, సమాజ దృష్టి, సమాజ ఐక్యత, సమున్నత వ్యక్తిత్వం,విలువల సమున్నత, సునిశిత నైపుణ్యం,వ్యక్తిత్వ పోషణ ఇలా ఏకోణంలో చూసినా స్వామికి స్వామీజీయే సాటి. ఇంతటి ప్రభా ప్రాభవ, ప్రతిభాపాటవాల అద్భుత మూర్తి 1902 జులై 4న, హౌరాలోని బేలూర్ మఠంలో శివైక్యం పొందేరు. స్వామి వివేకానంద జీవితం, జీవనం సమస్త మానవాళికి ఒసందేశం. ప్రేరణాత్మకం. ●



నేడు స్వామి వివేకానంద జయంతి



# అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ చుట్టూ చిక్కుసమస్యలు
## ఆయన పాత కార్యాలయంలో రహస్య పత్రాలు!

**వాషింగ్టన్, జనవరి10:** అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఆయన పాత కార్యాలయంలో అత్యంత రహస్య పత్రాలు బయట పడటం చినికి చినికి గాలివానగా మారుతోంది. ఎన్నికల్లో లబ్ధికోసం ఈ వ్యవహారాన్ని తొక్కిపెట్టినట్లుగా అనుమానాలు కూడా ఉన్నాయి. మరోవైపు బైడెన్‌పై క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ ప్రారంభించే అంశం అటార్నీజనరల్ పరిశీలనలో ఉంది. బైడెన్ పాతకార్యాలయంలో ఉక్రెయిన్, ఇరాన్, యుకెకు సంబంధించిన సున్నితమైన అంశాలకు చెందిన ఫైల్స్ ఉన్నట్లు సమాచారం. ఇవన్నీ దేశంలోని కీలక వ్యక్తులు ఇంటెలిజెన్స్ సంస్థలు అందించే సంక్షిప్త సారాంశాలుగా తెలుస్తోంది. ఇవి 2013,16 మధ్యలో సేకరించిన ఇంటెలిజెన్స్‌కు సంబంధించినవి. ఆ కార్యాలయంలో మరో మూడు నాలుగు బాక్సుల రహస్యపత్రాలు ఉన్నట్లు ఆంగ్ల పత్రిక సిఎన్ఎన్ కథనం వెలువరించింది. ఇవన్నీ ది ప్రెసిడెన్షియల్ రికార్డ్స్ యాక్ట్ పరిధిలోకి వచ్చేవి కావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ కార్యాలయంలో బైడెన్ కుటుంబ పత్రాలు కూడా దొరికాయి. వీటిల్లో బ్యూ బైడెన్‌కు చెందిన అంత్యక్రియల ఏర్పాట్ల పత్రాలు, సంతాప సందేశాల లేఖలు కూడా ఉన్నాయి. వాస్తవానికి బైడెన్ పాత కార్యాలయంలో పత్రాలు 2022 నవంబర్ 2వ తేదీనే వెలుగు చూశాయి. అప్పట్లో ఆ కార్యాలయం మూసివేసేందుకు బైడెన్ లాయర్ వెళ్లారు. ఆయనకు అక్కడ ఓ మనీలా ఫోల్డర్ కనిపించింది. దానిపైవ్యక్తిగత్ అనే లేబుల్ ఉంది. దానిలో రహస్య పత్రాలు ఉండటాన్ని ఆని రాని ఉన్న కవరును ఆయన గుర్తించారు. వెంటనే జాతీయ ఆర్కైవ్స్ విభాగానికి ఫోన్ చేశారు. ఆ తర్వాత బైడెన్ బృందం వాటి బాక్సులను ముందు జాగ్రత్తగా అక్కడ నుంచి తొలగించింది. అప్పటికి మరో ఆరు రోజుల్లో అమెరికాలో మధ్యంతర ఎన్నికలు ఉన్నాయి. కానీ ఈ వ్యవహారం వెంటనే బయటకు రానీయలేదు. ఎన్నికలు ముగిసి ప్రతినిధుల సభ స్పీకర్ ఎంపిక కూడా పూర్తయ్యాక ఈ విషయం వెలుగులోకి వచ్చింది. వాస్తవానికి మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లు, డెమొక్రాట్లు హోరాహోరీగా తలపడ్డారు. రిపబ్లికన్లకు స్వల్ప మెజారిటీ మాత్రమే లభించింది. దీంతో సభాపతి ఎన్నిక కోసం కూడా ఆ పార్టీ తంటాలు పడింది. అదే మధ్యంతర ఎన్నికలకు ముందు ఈ పత్రాల వ్యవహారం వెలుగులోకి వస్తే డెమొక్రాట్లు తీవ్రంగా దెబ్బతినేవారు. ఇప్పటికే ఈ రహస్య పత్రాలకు సంబంధించిన ప్రాథమిక నివేదిక అటార్నీ జనరల్ గార్లాండ్ చేతికి వెళ్లింది. దీనిపై క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ ప్రారంభించాలా వద్దా అనే దానిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. మెక్సికోలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో బైడెన్ కలిసి గార్లాండ్ కూడా పాల్గొన్నారు. రహస్య పత్రాలపై అడిగిన ప్రశ్నలకు ఆయన స్పందించలేదు. ట్రంప్ వద్ద పత్రాలు దొరికిన కేసులో కూడా గార్లాండే కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఫలితంగా ట్రంప్ ఎస్టేటును ఎఫ్‌బిఐ తనిఖీ చేసింది. మెక్సికో నగరంలో బైడెన్ ఈ వివాదాన్ని స్పందించారు. నా కార్యాలయంలో ఏవో ప్రభుత్వ పత్రాలు ఉన్నాయని తెలుసుకుని ఆశ్చర్యపోయా. అవి ఆ కార్యాలయానికి ఎలా చేరాయో తెలియదు. రహస్య పత్రాల విషయాన్ని నేను ఎంత సీరియస్‌గా తీసుకుంటానో ప్రజలకు తెలుసు అని పేర్కొన్నారు. ట్రంప్, బైడెన్ ఇద్దరూ రహస్య పత్రాలను ప్రైవేటు కార్యాలయాలకు తీసుకెళ్లారు. బైడెన్ వద్ద ఇప్పటి వరకు 10 పత్రాలు బయటపడగా, ట్రంప్ వద్ద 325 దొరికాయి ఇద్దరి వద్ద దొరికిన వాటిల్లో టాప్ సీక్రెట్ ఫైల్స్ ఉన్నాయి. ప్రస్తుతం దర్యాప్తు బృందాలకు సహకరిస్తున్నట్లు బైడెన్ చెబుతున్నారు. ట్రంప్ మాత్రం అప్పట్లో దర్యాప్తు బృందాలకు సహకరించలేదు.

# సహకార పరపతి సొసైటీల కంప్యూటరీకరణ
## జాతీయస్థాయిలో 3 కొత్త సహకార సొసైటీలు : కేబినెట్ ఆమోదం



**న్యూఢిల్లీ, జనవరి 11:** దేశ వ్యాప్తంగా మొత్తం 63 వేలకుపైగా ప్రస్తుతం లావాదేవీలు నడుపుతున్న ప్రాథమిక వ్యవసాయ సహకారపరపతి సొసైటీలను పూర్తిగా కంప్యూటరీకరించాలని కేంద్ర హోంశాఖ నిర్ణయించింది. ఇందుకోసం కేంద్ర కేబినెట్ బుధవారం 2516 కోట్లను కేటాయించింది. దీనివల్ల సుమారు 13 కోట్లమంది రైతులకు మేలు జరుగుతుందని, వీరిలో ఎక్కువమంది సన్న చిన్నకారు రైతులే ఉంటారని కూడా సహకారశాఖప్రకటించింది. కంప్యూటరీకరణ వల్ల పారదర్శకత, సామర్థ్యం, మరింత వేగవంతమైన లావాదేవీలు నిర్వహించేందుకు పిఎసిఎస్‌లకు వీలవుతుందని పంచాయితీ స్థాయినుంచే టెక్నాలజీబాటన సేవలు అందించేందుకు వీలువుతుందని సహకారశాఖ కార్యశాఖ మంత్రి భూపేంద్రయాదవ్ ప్రకటించారు. క్లౌడ్ ఆధారిత కేంద్రీకృత సాఫ్ట్‌వేర్, డేటా స్టోరేజీ, సైబర్ సెక్యూరిటీ, హార్డ్‌వేర్, డిజిటైజేషన్, ప్రస్తుత రికార్డుల కంప్యూటరీకరణ పర్యవేక్షణ, నిర్వహణశిక్షణకు ఈనిధులు వెచ్చిస్తారు. రాష్ట్రాల అవసరాలకు తగినట్లుగా ఈ సాఫ్ట్‌వేర్ పనిచేస్తుంది. ప్రాజెక్టు మేనేజ్‌మెంట్‌యూనిట్లను కేంద్ర, రాష్ట్రస్థాయిల్లో ఏర్పాటు చేస్తాయి. జిల్లాస్థాయిలో వీటికి అవసరమైన సపోర్టు సెంటర్లుంటాయి. సుమారు ఒక్కొక్క క్లస్టర్‌లోను 200 ప్యాక్స్ ఉండేట్లు ఏర్పాటుచేస్తారు. కంప్యూటరీకరణపూర్తయిన తర్వాత ఒక్కొక్క సొసైటికి 50 వేల రూపాయలు ఇందుకు రీయింబర్స్ చేస్తారు.

అయితే ఈ సొసైటీలు దేశవ్యాప్తంగా అమలులో ఉన్న సాఫ్ట్‌వేర్‌ను ఏర్పాటుచేసుకోవాలి. 2017 ఫిబ్రవరి ఒకటవ తేదీ తర్వాతనుంచి అమలులో ఉన్న వ్యవస్థలను ఏర్పాటుచేయాలి. లేదా కొనసాగించాలి. కిసాన్‌క్రెడిట్‌కార్డు రుణాలు రూపంలో ప్యాక్స్ 41శాతం రుణాలిచ్చాయి. అంటే సుమారు 3.01 కోట్లమంది రైతులకు లబ్ధిని చేకూర్చాయి. దేశవ్యాప్తంగా ఉన్న సహకార సొసైటీలన్నింటినీ కంప్యూటరీకరించి ఒకే అకౌంటింగ్ వ్యవస్థను ఏర్పాటుచేసేందుకు కేంద్రం నిర్ణయించింది. ఆర్థిక సమిళ్తి చేకూర్పుతోపాటు సేవలు మరింత పారదర్శకంగాను చురుకుగా వేగవంతంగా అందించేందుకు ఈ డిజిటైజేషన ప్రక్రియ తోడ్పడుతుంది. ఎరువులు, విత్తనాలు వంటి వాటిని కూడా సత్వరమే రైతులకు చేరవేసేందుకు వీలువుతుంది. ఈప్రాజెక్టుతో ప్యాక్స్ గ్రామస్థాయిలో బ్యాంకింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తాయి. బ్యాంకింగేతర కార్యకలాపాలు అంటే ఎరువులు, విత్తనాలు ఇతరత్రా సేవలు కూడా అందిస్తాయి. జిల్లాస్థాయిలో కేంద్ర సహకార బ్యాంకులు ప్రభుత్వపరంగా అందే రాయితీలు, సబ్సిడీలు వంటి వాటిని ఈ ప్యాక్స్‌కు అందిస్తాయి. అంటే నేరుగా క్షేత్రస్థాయి రైతులకు అందేటట్లు చర్యలు చేపట్టనున్నాయి. అంతేకాకుండా కేంద్ర కేబినెట్ బుధవారం జాతీయ స్థాయిలో సహకార సొసైటీలు, జిల్లా, రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి సమాఖ్యలు, మల్టీస్టేట్ సహకార సొసైటీలు, రైతు ఉత్పత్తిదారులసంఘాలుకూడా సొసైటీల్లో సభ్యులుగా చేరేందుకు వెసులు బాటుకల్పించింది. సొసైటి బోర్డుల్లోకి ఈ సమాఖ్యలసంఘాలనుంచి సభ్యులను ఎన్నికచేయాల్సి ఉంటుంది. జాతీయ స్థాయిలో ఈసంస్థ ఛత్రంగా పనిచేస్తుంది. కొనుగోళ్లు, సర్టిఫికేషన్, టెస్టింగ్, బ్రాండింగ్, సేంద్రీయ ఉత్పత్తుల మార్కెటింగ్ వంటి వాటికి తోడ్పడుతుంది. అలాగే జాతీయ స్థాయిలో సహకార శాఖపరిధిలో బహుళ రాష్ట్రాల సహకార ఎగుమతిసొసైటిని కూడా ఏర్పాటుకు కేంద్రం ఆమోదించింది. బుధవారం నాటి ఆర్థిక వ్యవహారాల కేబినెట్‌కమిటీ జాతీయ స్థాయిలో ఎగుమతుల సొసైటీ, సేంద్రీ ఉత్పత్తులకు మరొక జాతీయ సహకార సొసైటీ, బహుళ రాష్ట్రాల విత్తన సహకారసొసైటీని ఏర్పాటుచేసేందుకు నిర్ణయించింది. సహ కారీస్ సమృద్ధి నినాదానికి అనుగుణంగా వీటిని తీర్చి దిద్ద నున్నట్లు కార్యశాఖ మంత్రి భూపేంద్రయాదవ్ వివరించారు.

# ఔషధ తయారీ హబ్‌గా మధ్యప్రదేశ్
## ఇన్వెస్టర్ల సదస్సులో ప్రధాని మోడీ

**ఇండోర్(ఎంపి), జనవరి 11:** ప్రపంచస్థాయి పెట్టుబడులకు మధ్యప్రదేశ్ ఒక గమ్యస్థానంగా నిలుస్తోందని, ప్రపంచ ఆర్థికవ్యవస్థను పరిశీలిస్తున్న సంస్థలు ఇపుడు భారత్‌వైపు దృష్టిసారిస్తున్నాయని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. మధ్యప్రదేశ్‌ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇన్వెస్టర్ల సదస్సునుద్దేశించి మోడీ వర్చువల్‌గాప్రసంగించారు. తాము అధికారంలోకి వచ్చినప్పటినుంచి



సంస్కరణలు, మార్పులు, చేతల్లో చూపించు అన్న నినాదంతోనే ముందుకు సాగుతున్నామన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహక వాతావరణంతో మధ్యప్రదేశ్ ఇపుడు ఔషధ తయారీ హబ్‌గా మారుతున్నదన్నారు. ఒక స్థిరమైన ప్రభుత్వం, నిర్ణయాత్మకమైన, సరైన లక్ష్యాలతో నడిచే ప్రభుత్వమే అభివృద్ధిని మరింత ముందుకు తీసుకువెళుతుందన్నారు. రవాణా కారిడార్లు, పారిశ్రామిక కారిడార్లు, ఎక్స్‌ప్రెస్‌వేలు, రవాణాపార్కులు భారత్ గుర్తింపునకు ప్రామాణికంగా నిలుస్తున్నాయన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకోసం పిఎం గతిశక్తి జాతీయ వేదికగా ఉందని, అత్యంత శక్తివంతమైన లాజిస్టిక్స్ ప్రణాళికలు అమలుకోసం జాతీయ లాజిస్టిక్స్ పాలసీ తెచ్చామని మోడీ చెప్పారు. ఉత్పత్తిఆధారిత ప్రోత్సాహక స్కీం పిఎల్‌ఐ గరిష్టప్రయోజనాలుమ ద్యప్రదేశ్ ఇన్వెస్టర్లు అందుకోవాలనిసూచించారు. కొద్దిరోజుల క్రితమే గ్రీన్ హైడ్రోజన్‌మిషన్‌కు ఆమోదం తెలిపామని, సుమారు ఎనిమిది లక్షలకోట్ల రూపాయలవరకూ పెట్టుబడులకు ఈస్కీం ఆస్కారం కలిగిస్తుందన్నారు. రానున్న నాలుగైళ్లలోప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందని, మెక్కిన్‌షే సిఇఒ, మోర్గాన్‌స్టేన్‌లీ విశ్లేషణలను ఈసందర్భంగాప్రధానిమోడీ ప్రస్తావించారు. ప్రపంచస్థాయి ఇన్వెస్టర్లకు ఇపుడు భారత్ గమ్యస్థానంగా మారుతున్నదన్నారు. భారత్‌కు ఎఫ్‌డిఐలు రికార్డులను ఛేదించేస్థాయిలో ఉన్నాయన్నారు. ఎనిమిదేళ్లలో సంస్కరణలు వేగవంతం అయ్యాయని, ఐబిసి పరిష్కార యంత్రాంగం, జిఎస్‌టి రూపంలో వన్‌నేషన్ వన్‌ట్యాక్స్ అమలు, పెన్షన్‌ఫండ్స్, సావరిన్ వెల్త్‌ఫండ్స్‌ను పన్నులనుంచి మినహాయించడం, కార్పొరేట్ పన్నును ప్రపంచంలోనే అత్యుత్తమస్థాయి విధానంగా తీర్చిదిద్దామన్నారు. కీలకరంగాల్లో నూరుశాతం ఎఫ్‌డిఐని ఆటోమేటిక్‌రూటులో అనుమతించామన్నారు. స్వల్పస్థాయి ఆర్థికపొరపాట్లను అపరాధం పరిధినుంచి తప్పించామని, దీనివలన పెట్టుబడులకు విస్తృత అవకాశాలు కలిగాయన్నారు. కాలంచెల్లిన చట్టాలను వదిలించామని, శ్రమచట్టాలను నాలుగు స్మృతులుగా క్రోడీకరించామన్నారు. సుమారుగా 40వేల నియమాలపాలన సంబంధిత చట్టాలను కొన్నేళ్లలో రద్దుచేసామన్నారు. జాతీయస్థాయిలో ఏకగవాక్ష విధానం అమలుతో ఈ వ్యవస్థలో సుమారు 50వేలకుపైగా అనుమతులివ్వగలిగామన్నారు. స్మార్ట్‌ఫోన్, డేటా వినియోగంలో గ్లోబల్ ఫిన్‌టెక్‌లో ఐటి బిపిఎస్ ఔట్‌సోర్సింగ్ పంపిణతీలోభారత్ ప్రథమ స్థానంలోనిలిచిందన్నారు. 5జి నెట్‌వర్క్‌ను ఇపుడు భారత్ వేగంగా విస్తరిస్తోందని, కృత్రిమ మేధ, 5జి, ఐఒటి వంటి వాటి అండతో వీటన్నింటికీ ఆస్కారం కలుగుతుందన్నారు. ఉత్పత్తిరంగానికి అధికప్రాధాన్యతనిచ్చామని, తయారీ రంగంలోని పిఎల్‌ఐ స్కీమ్‌లలో భాగంగా 2.5 లక్షలకోట్ల ప్రోత్సాహకాలు కల్పిం చామన్నారు. మధ్యప్రదేశ్‌లో విభిన్నరంగాల్లో నాలుగు లక్షలకోట్ల రూపాయల విలువైన ఉత్పత్తిజరిగిందని ఒక పెద్ద ఔషధ నిర్మాణ హబ్‌గా మధ్యప్రదేశ్‌ను తీర్చిదిద్దాలని, వస్త్ర ఉత్పత్తికేంద్రంగాను నిలబెట్టాలని కోరారు.



# బీహార్‌లో అర్ధరాత్రి వేళ నిద్రిస్తున్న రైతులపై పోలీసుల దాడి

**పాట్నా, జనవరి 11:** అర్ధరాత్రి పూట నిద్రిస్తున్న రైతులను పోలీసులు విచక్షణారహితంగా చితకబాదారు. బీహార్‌లోని బక్సర్ జిల్లాలోని ముఫాసిల్ పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. రాత్రి పూట ఇంట్లో నిద్రిస్తోన్న రైతులపై పోలీసులు అమానుషంగా ప్రవర్తించారు. పది మందికి పైగా పోలీసులు వారిపై అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. లాఠీలతో దాడిచేశారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మిస్తోన్న పవర్ ప్లాంట్ కోసం తీసుకున్న భూమికి మెరుగైన ధర చెల్లించాలని నిరసన చేస్తోన్న రైతులపై వీరంగం సృష్టించారు. ఈ భూములు బీహార్ రాజధాని పాట్నాకు 140 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. రైతులే తమపై మొదట దాడికి దిగారని పోలీసులు అంటున్నారు. రైతులు మాత్రం ఆ వాదనను ఖండించారు. ఈ విడియోలో పోలీసులు తలుపులు బద్దలుకొట్టి దూసుకురావడంతో పాటు మహిళలపై కూడా దాడిచేసినట్లు తెలుస్తోంది. ముఫాసిల్ పోలీస్ స్టేషన్‌లోని సీనియర్ అధికారి అమిత్ కుమార్ ఈ దాడికి సూత్రధారుడని రైతులు విమర్శించారు. రైతులు నిరసన చేసి, ఇంటికి వెళ్లిన తర్వాత రాత్రి పూట ఈ విధంగా ఎందుకు ప్రవర్తించాల్సి వచ్చిందో పోలీసులు ఇంకా సమాధానం ఇవ్వలేదు. ఈ ఘటన నేపథ్యంలో కొందరు వ్యక్తులు పవర్ ప్లాంట్‌పై కర్రలు, రాళ్లతో దాడికి దిగారు. అలాగే పోలీసులకు వారికి మధ్య ఘర్షణ జరిగిందని ఓ మీడియా సంస్థ వెల్లడించింది. 1320 మెగావాట్ల ఎస్‌కెవిఎన్ విద్యుత్ ప్లాంట్ గత యేడాది నుంచి నిర్మాణంలో ఉంది. దాని కోసం సేకరించిన భూములకు 12యేళ్ల క్రితం నిర్ణయించిన ధరలను సవరించాలని రైతులు ఈ నిరసన చేస్తున్నారు.



# ఒక్కరోజులో కరోనా కేసులు 171
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,80,386

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 171 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,80,094 215కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,47,174మంది కోలుకోగా 2319మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,722కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,844కి చేరగా,79,88,280 మంది వరకు కోలుకున్నారు.1,48,418మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,967కి చేరింది.అందులో 67,56,058మంది కోలుకున్నారు. 71,567 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,353 చేరింది. 40,31,835 మంది కోలుకున్నారు. 40,308మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,523కి చేరింది. అందులో 35,56,417 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# జోషిమఠ్ బాధిత కుటుంబాలకు లక్షన్నర చొప్పున సాయం
## ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి

**డెహ్రాడూన్, జనవరి 11:** ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్‌లో జరిగిన ప్రకృతి విలయంలో బాధితులకు ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి 1.5 లక్షలరూపాయలు చొప్పున పరిహారం ప్రకటించారు. అంతేకాకుండా ఈ కుటుంబాలను ఇతర సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. జోషిమఠ్‌లో ఇళ్లకుంగిపోయి, బీటలు వారుతున్న సంఘటనలు ఇటీవలికాలంలో సంచలనం కలిగించాయి. ప్రతి కుటుంబానికి 1.50 లక్షల రూపాయలు చొప్పున ఆర్థికసాయం అందిస్తున్నట్లు తెలిపారు. బీటలు వారిన వాటిలో రెండు హోటల్ భవనాలుకూడా ఉన్నాయి. వీటిని అభద్రతా నిలయాలుగా ప్రకటించారు. మొత్తం 723 భవనాలు బీటలు వారినట్లు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి కార్యదర్శి మీనాక్షి సుందరం వెల్లడించారు. ఇప్పటివరకూ 131 కుటుంబాలను సురక్షితప్రాంతాలకు తరలించినట్లు తెలిపారు. స్థానిక ప్రజాప్రతి నిధులతో టచ్‌లోనే ఉన్నామని, వారిని కొత్తగా పగుళ్ల బారినచోట ఇళ్లు, భూములను గుర్తించాలని చమోలికలెక్టర్ హిమాంశుఖురానా తెలిపారు. కేంద్ర బృందం పర్యటించి దెబ్బతిన్న వివరాలను నమోదుచేస్తుందని, స్థానిక పాలనా యంత్రాంగంతో సమన్వయంతో చర్యలుచేపడుతున్నట్లు తెలిపింది. ఐఐటి రూర్కీకి చెందిన శాస్త్రవేత్తలు దెబ్బతిన పగుళ్లబారినభవనాలను పరిశీలనచేస్తున్నారు. కర్ణప్రయాగ్ ప్రాంతంలోని బహుగుణ నగర్‌లో ఎక్కువ పగుళ్లు ఉన్నట్లు గుర్తించారు. ఇప్పటికే ముఖ్యమంత్రి కార్యదర్శి ఆర్ఎం సుందరం జిల్లాస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు.

# ప్రపంచదేశాల్లో పెరుగుతున్న కరోనా
## 66.96 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు
## 67.18 లక్షలకు పెరిగిన మృతులు

**జెనీవా, జనవరి 11:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్న చిన్నదేశాల్లో అయితే కొత్త కొత్త వేరియంట్లు మరింత కలవరపాటుకు గురిచేస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి మొత్తం 66.96 కోట్లమందికికరోనాసోకి వారిలో 67.18 లక్షలమంది చనిపోయారు. మరో 48,344 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ప్రతి పదిలక్షల జనాభాలో 85,903 మందికికరోనాసోకుతుంటే వారిలో 862 మంది చనిపోతున్నారు. ఇక రికవరీలపరంగాచూస్తే 64.09 కోట్లమంది రికవరీకాగా మరో 2.19 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో 24.37 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.90 లక్షలమందిచనిపోయారు. మరో 7289 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.85 కోట్లమందివరకూ ఉంటే మరో 31.72 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.21 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.83 లక్షలమంది చనిపోయారు. మరో 9998 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.68 కోట్లకుపైగా ఉంటే మరో 36.68 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.99 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.18 లక్షలమంది చనిపోయారు. మరో 19,760 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.49 కోట్లకుపైగా ఉంటే మరో 1.35 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.73 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.44 లక్షల మంది చనిపోయారు. మరో 10,322 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.50 కోట్లకుపైగా నమోదుకాగామరో 9.01 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్ల మందికిపైగాకరోనా బాధితులుంటే వారిలో 2.58 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,44,832 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు.19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.37 కోట్లమందికికరోనాసోకి వారిలో 23,830 మంది చనిపోయారు.



# ఉక్రెయిన్‌లోని సొలెడార్ నగరాన్ని ఆక్రమించిన రష్యా ప్రైవేట్ సైన్యం

**మాస్కో, జనవరి 11:** రష్యాకు చెందిన ప్రైవేట్ సైన్యం వాగ్నార్ గ్రూపు ఉక్రెయిన్‌లోని సొలెడార్ పట్టణాన్ని ఆక్రమించుకొంది. ఈ విషయాన్ని వాగ్నార్ గ్రూప్ అధిపతి యెవ్జెనీ ప్రిగోజిన్ బుధవారం వెల్లడించారు. దీని కోసం భీకర పోరాటం జరిగినట్లు ఆయన వెల్లడించారు. కానీ ఇక్కడ కొన్ని ప్రాంతాల్లో పోరాటం ఇంకా జరుగుతోందన్నారు.' వాగ్నార్ గ్రూప్ సొలెడార్‌పై నియంత్రణ సాధించింది' అని ప్రిగోజిన్ తన సోషల్ మీడియాలో వెల్లడించారు. అక్కడ బందీల విషయాన్ని కూడా వెల్లడిస్తామన్నారు. వాగ్నార్ సభ్యులతో ఉన్న ఒక ఫోటోను ఎక్కడ తీసిందో మాత్రం వెల్లడించలేదు. మరోవైపు రష్యా వార్తా సంస్థ ఆర్ఐఎ నొవొస్టి కూడా ప్రిగోజిన్ సేనలు సొలెడార్‌లో ఉన్న ఫోటోను ప్రచురించింది. మరోవైపు ఉక్రెయిన్ మాత్రం ప్రిగోజిన్ ప్రకటనలను తోసిపుచ్చింది. నగరం ఇంకా తమ సైన్యం ఆధీనంలోనే ఉందని పేర్కొంది. ఇది డొనెట్స్క్ ప్రాంతంలోని భఖ్ముత్ నగరానికి 15 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ప్రాంతంలో ఉప్పుగనులు ఉన్నాయి. ఈ నగరం కోసం అత్యంత కఠిన యుద్ధం జరుగుతోంది. ప్రస్తుతం రష్యా సేనలు పలు చోట్ల ఓడిపోతుండడంతో వాగ్నార్ గ్రూపు ప్రాధాన్యం పెరుగుతోంది. రష్యాలో అధ్యక్షుడు పుతిన్ సన్నిహితుడిగా యెవ్జెనీ ప్రిగోజిన్ అంటే తెలియని వారుండరు. ఆయన క్యాటరింగ్ కంపెనీ, క్రెమ్లిన్ ఫుడ్ కాంట్రాక్టులను నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలోనే అతన్ని పుతిన్ చెఫ్‌గానూ పిలుస్తుంటారు. పుతిన్ అంతరంగికుల్లో ప్రిగోజిన్ ఒకరు.

# ఆఫ్‌లైన్‌లోనూ ఆధార్ తనిఖీ
## కొత్త మార్గదర్శకాలను జారీ చేసిన యుఐడిఎఐ




**న్యూఢిల్లీ, జనవరి10:** ఆధార్ తనిఖీకి సంబంధించి కొత్త మార్గదర్శకాలను జారీచేస్తూ భారత విశిష్ట ప్రాధికార సంస్థ ఒక ప్రకటన చేసింది. ఆఫ్‌లైన్ వెరిఫికేషన్ చేసే సంస్థలు ఖచ్చితంగా మెరుగైన భద్రత ప్రమాణాలను పాటించాలని సూచించింది. దీనివల్ల ఆధార్ భద్రతపై ప్రజల్లో నమ్మకం పెరగడంతో పాటు ఆధార్‌ను స్వచ్ఛందంగా సమర్పించేందుకు ముందుకువస్తారని అభిప్రాయపడింది. ఓవిఎస్ఇలు ఆఫ్‌లైన్ ధృవీకరణ చేసే ముందు ఆధార్ పొందిన వ్యక్తి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ఆధార్ భద్రత, గోప్యత గురించి వారికి భరోసా ఇవ్వాలి. భవిష్యత్తులో యుఐడిఎఐ లేదా ఇతర ప్రభుత్వ శాఖల పరిశీలన నిమిత్తం ప్రతి ధృవీకరణ వివరాలను సంబంధిత రికార్డులలో నమోదు చేయాలి. ఆధార్‌ను భౌతికంగా లేదా ఎలక్ట్రానిక్ పద్ధతిలో గుర్తింపుకు నిర్ధారణగా అంగీకరించటానికి బదులుగా నాలుగు విధాలుగా జారీ చేసిన వాటిపై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్‌చేసి ధృవీకరించుకోవాలి. ఆఫ్‌లైన్ ధృవీకరణ సమయంలో ఓవిఎస్ఇలు ఆధార్‌ను వెరిఫై చేయలేకపోతే సదరు వ్యక్తికి సేవలు నిరాకరించకుండా, ప్రభుత్వం జారీ చేసిన మరేదైనా పత్రం సమర్పించి తన గుర్తింపును నిరూపించుకునేలా ప్రోత్సహించాలి. ఆధార్‌ను ఆఫ్‌లైన్‌లో వెరిఫై చేసే సంస్థలు ధృవీకరణ పూర్తయిన తర్వాత తమ వద్ద వినియోగదారులకు సంబంధించి ఎలాంటి వివరాలు భద్రపరచకూడదు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితిలో ఆధార్ కార్డు నకలును భౌతికంగా ఉంచుకోవాల్సి వస్తే వివరాల గోప్యతను కాపాడేలా మాస్క్‌డ్ ఆధార్‌ను మాత్రమే అనుమతించాలి. ఆఫ్‌లైన్ తనిఖీలో భాగంగా ఆధార్‌లోని వివరాలు సరైనవి కావని గుర్తిస్తే 72 గంటల్లోగా యుఐడిఎఐకి సమాచారం అందించాలి. ఓవిఎస్ఇలు ప్రభుత్వ వ్యవస్థల కోసం కాకుండా బయటి వ్యక్తులు, సంస్థల కోసం ఆఫ్‌లైన్ తనిఖీ చేయకూడదు.

# రూపే డిజిటల్ లావాదేవీలకు ప్రోత్సాహకాలు
## రూ.2600 కోట్లు కేటాయింపునకు కేబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ, జనవరి 11:** రూపే కార్డులు ఉపయోగించి యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్(యుపిఐ) చెల్లింపులను మరింతగాప్రోత్సహించేందుకువీలుగా కేంద్ర కేబినెట్ 2600 కోట్లు కేటాయింపును ఆమోదించింది. కేంద్ర మంత్రి భూపేంద్రయాదవ్ బుధవారం కేబినెట్ వివరాలను ప్రకటించారు. ఈ డిజిటల్‌చెల్లింపులనుప్రోత్సహించేందుకువీలుగా




బ్యాంకులు ఈ ప్రోత్సాహకాలను అందిస్తాయి. ఈ విధానానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని యాదవ్ తెలిపారు. మర్చంట్ డిస్కౌంట్ రేట్(ఎండిఆర్)ఆశాజనకంగా లేకపోవడంతో ఇపుడు యుపిఐ చెల్లింపులను డిజిటల్ విదానంలో చేస్తే రూపే లావాదేవీలపై బ్యాంకులు ప్రకటిస్తాయి. ఇందుకోసం ఈమొత్తాన్ని బ్యాంకులకు కేంద్రం చెల్లిస్తుంది. యుపిఐ లైట్, యుపిఐ 123పే వంటి యాప్‌లను కూడాప్రోత్సహిస్తుంది. ఇలాంటిప్రోత్సాహకాలతో దేశంలో డిజిటల్ చెల్లింపులు, ఇతర లావాదేవీలను మరింతగా ప్రోత్సహించగలమని కేంద్రం భావిస్తోంది. యుపిఐ విధానాన్ని ఎన్‌పిసిఐ బ్యాంకింగ్ నెట్‌వర్క్‌లపై భారం తగ్గిస్తుంది. చిన్న చిన్న లావాదేవీలన్నీ కూడా ఇపుడు ఫీచర్‌ఫోన్లపైనా చేసుకునేందుకు ఎన్‌పిసిఐ టెక్నాలజీని అభివృద్ధి చేసింది. గతంలో చేసిన లావాదేవీలతో దేశంలో మొత్తం డిజిటల్ చెల్లింపుల లావాదేవీలు మొత్తం 59శాతం వృద్ధిని సాధించి 5554 కోట్లవరకూ జరిగాయి. 2020:22లో 8840 కోట్లుగా ఉన్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ఇప్పటికే పార్లమెంటులోప్రకటించారు. మరింతగా డిజిటల్ చెల్లింపుల లావాదేవీలకు ప్రోత్సాహం కల్పించేందుకు వీలుగా కేంద్ర కేబినెట్ రూపే లావాదేవీలు, యుపిఐ లావాదేవీలపై మరింతగా ప్రోత్సాహకాలు కల్పించేందుకు ఈ మొత్తం కేటాయిస్తూ ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది.

# లఖింపూర్ విచారణకు ఐదేళ్ల సమయం
## సుప్రీంకోర్టుకు జిల్లా అదనపు జడ్జి నివేదిక

**న్యూఢిల్లీ, జనవరి 11:** లఃంపూర్‌కేసు విచారణ పూర్తిచేసేందుకు కనీసం ఐదేళ్ల వ్యవధిపడుతుందని కేసు విచారణచేస్తునన సెషన్స్ కోర్టు న్యాయమూర్తి సుప్రీంకోర్టుకు నివేదిక ఇచ్చారు. ఇదేకేసులో రైతులపైకి కేంద్ర మంత్రి అజయ్‌కుమార్‌మిశ్రా కుమారుడు ఆశిష్‌మిశ్రా తన కాన్వాయ్‌తోపాటు తన కారును కూడా పోనివ్వడంతో రైతులతోపాటు, అమాయక పౌరులు కూడా మృతిచెందారు. ఇదేకేసుకు సంబంధించి ఉత్తరప్రదేశ్‌లోని జిల్లాకోర్టు విచారణచేస్తున్న సంగతి తెలిసిందే. ఈకేసులో సుప్రీంకోర్టు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని ప్రగతినివేదిక కోరింది. ఆశిష్‌మిశ్రా అలహాబాద్‌హైకోర్టు తన బెయిల్‌ను రద్దుచేస్తూ జారీచేసిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టులో అప్పీలుచేసారు. ఈ పిటిషన్ విచారణచేస్తున్న సుప్రీం బెంచ్ యుపి ప్రభుత్వాన్ని, న్యాయశాఖను ప్రగతినివేదికకోరింది. ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం ఈకేసులో తన నివేదికను అందచేసింది. కేంద్ర మంత్రి కుమారుడు ఈకేసులో నిందితుడని తేలిపింది. సెషన్స్‌కోర్టు అదనపు సెషన్స్ జడ్జి నివేదికను సుప్రీంకోర్టు పరిగణనలోనికి తీసుకుంది. ఈకేసు విచారణను కనీసం ఐదేళ్లపాటు అయినా విచారణచేయాల్సి



ఉందని, మొత్తం 208 మంది సాక్షులను ఈకేసులో విచారణచేయాల్సి ఉందని అదనపు జిల్లా జడ్జి సుప్రీంకోర్టుకు నివేదిక ఇచ్చారు. అప్పీలు పిటిషన్ విచారించిన సుప్రీం బెంచ్ కేసు విచారణను ఈనెల 20వ తేదీకి వాయిదావేసింది.

# ఆరోగ్యరంగంలో రాష్ట్రం మొదటి స్థానానికి చేరాలి

## ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్యం అందాలి
## వైద్యులు రౌండ్ ది క్లాక్ అందుబాటులో ఉండాలి
## బోధనాసుపత్రుల నెలవారీ సమీక్షలో మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** ఆరోగ్య రంగంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నంబర్ వన్ స్థానానికి చేరేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్యం అందేలా చూడాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బోధనాసుపత్రుల పనితీరుపై బుధవారం మంత్రి హరీష్ రావు సమీక్ష నిర్వ హించారు. సమీక్ష సమావేశంలో వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి, డీఎంఇ రమేష్‌రెడ్డి, టీఎస్ఎంఎస్ఐడీసీ ఎండీ చంద్రశేఖర్‌రెడ్డి, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, ప్రిన్సిపాల్ డైరెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ మార్గదర్శకత్వంలో అందరం కలిసి చేస్తున్న కృషి వల్లనే వైద్యారోగ్య రంగంలో దేశంలోనే 3వ స్థానానికి చేరుకున్నామన్నారు. మొదటి స్థానానికి చేరడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులనుబలోపేతం చేసుకుంటూ ముందుకు సాగు తున్నామన్నారు. అందులో భాగంగా 1147 అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీ ప్రక్రియను ప్రారంభించగా మంచి స్పందన వస్తుందన్నారు. మెడికల్ కాలేజీల్లో 201 ట్యూటర్ పోస్టుల భర్తీ చేసుకోనున్నట్లు చెప్పారు. వైద్య సిబ్బంది ఉత్సాహంగా పనిచేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవల ను అందించాలన్నారు. కొత్తగా 800 మంది పీజీ ఎస్ఆర్‌లను జిల్లాల్లోని మెడికల్ కాలేజీలకు, వైద్య, విధాన పరిషత్ ప్రధాన ఆసుపత్రులకు అవసరం మేరకు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్పెషాలిటీ సేవలు అందాలన్నదే ప్రభుత్వలక్ష్యం కాబట్టి వీరిని జిల్లా ల్లో నియమించినట్టు మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆసు పత్రుల్లో వైద్యులు నిత్యం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఏ సమయంలో వచ్చినా పేషంట్లకు చికిత్స అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అవస రమయితే తప్ప రెఫరల్ ఆసుపత్రులకు రిఫర్ చేయ కూడదన్నారు. స్పెషాలిటీ సేవలు సైతం జిల్లా పరిధిలోనే ప్రజలకు అందాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారని మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు. ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం నడుచుకుంటూ మెడికల్ కాలేజీలను చూడాల్సిన బాధ్యత సూపరింటెం డెంట్లదేనన్నారు.

తరగతులు, అనుమతుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. స్టయిఫండ్, వేతనాలకు సంబంధించి ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తున్నామని ఎలాంటి ఆలస్యం జరగకుండా చూసుకోవాలన్నారు. టీచింగ్ ఆసు పత్రుల్లో బ్రెయిన్‌డెడ్ డిక్లరేషన్ జరిగే దిశగా ప్రయత్నాలు చేయాలన్నారు. అవ యవదానంను ప్రోత్సహించాలన్నారు. అవసరమైన ఆసు పత్రుల్లో రాత్రివేళల్లో పోస్టుమార్టం జరిగేలా చూడాల న్నారు. ప్రభుత్వఆసుపత్రుల్లో 56 టిఫా స్కానింగ్ మిష న్లను ఏకకాలంలో ప్రారంభించుకున్నామని, అన్ని వైద్య పరికరాలు పనిచేసేలా చూసుకోవాలని, గర్భిణిలకు నిరం తరం సేవలు అందాలన్నారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న చిరంజీవి

## రక్తదానం చేయండి, ప్రాణాలు కాపాడండి: చిరంజీవి

**హైదరాబాద్ (అడ్డగుట్ట), జనవరి 11 ప్రభాతవార్త:** స్వచ్ఛతా పఖ్వాడా కార్య క్రమంలో భాగంగా చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రీజినల్ పాస్‌పోర్టు కార్యాలయంలో రక్తదాన శిబిరం జరిగింది. శిబిరాన్ని చిరంజీవి ప్రారంభించగా 57 మంది రక్తాన్ని దానం చేశారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లును చిరంజీవి అందించారు. ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని ఇవ్వడం పూర్వజన్మలో చేసుకున్న పుణ్యంగా భావించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ పాస్‌పోర్ట్ అధికారి దాసరి బాలయ్య, ఇరాన్, టర్కీ, యుఎఇ తదితర దేశాలకు చెందిన దౌత్య అధికారులు పాల్గొన్నారు.



గవర్నర్‌కు వినతిపత్రం అందజేస్తున్న టిపియుఎస్ నేతలు

## ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులు కల్పించేలా చూడాలి
### జీవో 317 బాధితుల సమస్యలను పరిష్కరించాలి
### గవర్నర్ తమిళసై సౌందరరాజన్‌కు టీపీయుఎస్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల అధ్వర్యంలో కొనసాగుతున్న పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందరరాజన్‌కు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీ యూఎస్) విజ్ఞప్తి చేసింది. రాష్ట్రంలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలతోపాటు.. పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వాని ఆదేశించాలని సంఘం నేతలు గవర్నర్‌కు విన్నవించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మంత్‌రావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్, ఏబీఆర్ఎస్ఎం ప్రతినిధి సూరం విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు అయిల్నేని నరేందర్‌రావు లు బుధవారం గవర్నర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. టీపీయూఎస్ రూపొందించిన 2023 డైరీని గవర్నర్ ఆవిష్కరించారు. రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో స్కావెంజర్ల నియామకం చేయాలని, ఉపాధ్యా యులకు పదోన్నతులు, బదలీలు నిర్వహించాలన్నారు. జీవో 317 బాధితుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. జీతాల చెల్లింపులో నమ్మశక్యంకానీ జాప్యం జరుగుతోందన్నారు. ప్రతినెల ఒకోట తేదినాడే వేతనాలు చెల్లించా లని, మెడికల్ రీయింబర్స్‌మెంట్‌వంటి పెండింగ్ బిల్లులు, సరెండర్, జీపీఎఫ్ లోన్‌లు,పార్ట్‌ఫైనల్ మరియు ఫైనల్‌పేమెంట్- రిటైర్ మెంట్ ప్రయోజనాలు నెలల తరబడి నిరీక్షించవలసి వస్తుందన్నారు. కొన్నిసార్లు అయితే ఏడాది కూడా అవుతుందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించేలా ఆదేశాలు జారీచేయాలని గవర్నర్‌ను తపస్ నేతలు కోరారు.

## అనుమతులు లేకుండా అడ్మిషన్లు తీసుకున్న ప్రైవేటు యూనివర్సిటీలపై చర్యలు తీసుకోవాలి
### ఉన్నత విద్యా మండలి ఛైర్మన్‌కు స్కూల్ టెక్నికల్ కాలేజ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అనుమతులు లేకుండానే ఈ ఏడాది 2022-23 విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు తీసు కున్న ప్రైవేటు యూనివర్సిటీలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్కూల్ టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయీస్ అసోసియేషన్(టీఎస్‌టీసీఈఏ) డిమాండ్ చేసింది. అనుమతులు లేకుండా అడ్మిషన్లు తీసుకున్న ప్రైవేటు యూనివర్సి టీలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రికి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అయినేని సంతోష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. గుర్తింపు లేకుండా ప్రైవేటు యూనివర్సిటీల పేరుతో అడ్మిషన్లు తీసుకొని తరగతులు నిర్వహిస్తున్న గురునానక్ యూనివర్సిటీ, శ్రీనిధి యూనివర్సిటీలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్టు సంతోష్ కుమార్ తెలిపారు. దీనిపై పూర్తి విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ సానుకూలంగా స్పందించి నట్టు వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు సాంకేతిక కాలే జీలు, మరియు స్కూల్స్‌లో పనిచేస్తున్న అధ్యాపకుల మరియు ఉపాధ్యా యుల హక్కుల కోసం తాము గత కొన్ని సంవత్సరాలుగా కృషి చేస్తున్నట్టు చెప్పారు. తమ అసోసియేషన్ రూపొందించిన 2023 క్యాలెండర్‌ను ఉన్నత విద్యామండలి ఛైర్మన్ లింబాద్రి ఆవిష్కరించినట్టు తెలిపారు.

## ఐదు ఎకరాల వరకే రైతు బంధు ఇవ్వాలి
### సీఎంకు వ్యవసాయ విస్తరణాధికారి లేఖ

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** వ్యవసాయం నిమిత్తం రైతు బంధు పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పెట్టుబడి సాయాన్ని ఐదు ఎకరాల లోపు ఉన్న వారికే వర్తింప చేయాలని ఒక వ్యవసాయ అధికారి నేరుగా ముఖ్యమంత్రికి లేఖ రాయడం చర్చనీయాంశమైంది. ఎకరానికి 5 వేల రూపా యల చొప్పున వానాకాలం, యాసంగి సీజన్లలో 10 వేల రూపాయల చొప్పు న ఎన్ని ఎకరాలు ఉన్నా వారందరికీ రైతు బంధు సాయాన్ని ప్రభుత్వం అందిస్తోంది. అయితే ఈ సాయాన్ని 5ఎకరాల వరకూ భూములున్న రైతుల కు మాత్రమే అమలు చేయాలని నల్లగొండ జిల్లా కట్టంగూరు వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈవో) కల్లేపల్లి పరశురాములు ఏకంగా సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. ఇందులో మిగిలిన సొమ్మును రైతులు పొలాలకు, చేల్లోకి వెళ్లే డొంకు, బండ్ల బాటల అభివృద్ధికి కేటాయించాలని సూచించారు. నగరాలుగా అభివృద్ధి చెందిన గ్రామాల్లో రియల్ ఎస్టేట్ భూములకు, పంటలు పండించ నటువంటి భూములకు రైతుబంధు ద్వారా వచ్చేడబ్బు వృధా అవుతున్నా యని తెలిపారు.ఈలేఖను తపాలా ద్వారా ప్రగతిభవన్‌కు పంపించారు.

## రేటు లేక నష్టాల బారిన టమాటా రైతులు

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో టమాటా ధరలు భారీగా పడిపోయాయి. నెల రోజు క్రితం కిలో 40 రూపాయల వరకూ ఉన్న ధర ప్రస్తుతం 5 రూపాయలకు తగ్గిపోయింది. ఇక పొలాల్లో అయితే రైతుల వద్ద కిలో 2 రూపాయలకు దళారులు, వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. దీంతో కూలీ చార్జీలు కూడా రాక రైతులు నష్టాల పాలై దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. రెండు నెలల క్రితం టమాటా 25 కేజీల ధర 900 రూపాయలు ఉండగా, ఇప్పుడు 50 రూపాయలే పలకడాన్ని రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. దీంతో రవాణా ఖర్చులు కాదు కదా కోత కూలీ, కూడా రావడం లేదని కన్నీటి పర్యాంతమవుతున్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-10

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి11:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి.బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 10 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో8,41,440పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడి చిన 24గంటలో కరోనావల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 5112 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,83,22,887మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,273మందికోలుకోగా (99.50శాతం)బుధవారం ఐదు గురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 56కు చేరింది. బుధ వారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 0 కేసులు నమోదయ్యాయి.

## యువత ఉత్పత్తిరంగంపై దృష్టి పెట్టాలి: జయేష్ రంజన్

**హైదరాబాద్ (నాంపల్లి), జనవరి 11 ప్రభాతవార్త :** తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఎఫ్‌టిసిసిఐ 106 సంవత్సరాల పురాతన, అత్యంత శక్తివంతమైన ప్రాంతీయ ఛాంబర్‌లలో ఒకటైన ఎఫ్‌టిసిసిఐ పోకర్ణ నైపుణ్య కేంద్రాన్ని బుధవారం తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ తెలంగాణ ప్రభుత్వ కళాశాల విద్యశాఖ కమిషన్ నవీన్ మిట్టల్, ఎఫ్‌టిసిసిఐ అధ్యక్షుడు అనిల్ అగర్వాల్, కె.భాస్కర్‌రెడ్డి, సీఈఓ కీర్తి నరవాణే తదితరులతో కలిసి రెడ్‌హి ల్స్‌లోని ఎఫ్‌టిసిసిఐ సురానా ఆడిటోరియంలో లాంఛనంగా ప్రారంభించి నేటి యువత ఉత్పత్తిరంగం, ఆ డొమైన్‌లో నైపుణ్యాలలో భారీకొరత ఉన్న నాలుగైదు రంగాలపై దృష్టిపెట్టాలని, అనుభవపూర్వక అభ్యాసంపై దృష్టి సారించాలని సూచించారు. నూతన యుగం తయారీ, సేవల రంగాలకు నైపుణ్యాభివృద్ధి చాలా అవసరమని, ఉపాధికల్పనకు అపారమైన అవకాశాలతో తెలంగాణ తయారీరంగంలో అత్యంత కీలకమైన రంగాలలో ఒకటిగా ఉందని, అయితే ఈ రంగంలో నైపుణ్యం కలిగిన మానవశక్తి తక్కువగా ఉందని వాపోయారు. కొత్తయుగం, డిజిటల్ టెక్నాలజీలు పరిశ్రమలకు ఎంతో ఉపయోగకరంగా మారుతున్న తరుణంలో అభివృద్ధి చెందుతున్న ఆధునిక సాంకేతికలలో మారుతున్న కాలానుగుణంగా మానవశక్తి నైపుణ్యాన్ని పెంపొందించడం, ఈ రంగంలో నైపుణ్యం కలిగిన శ్రామికశక్తి అవసరాలను తీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని జయేష్ రంజన్ స్పష్టం చేశారు. మెరుగైన ఉద్యోగావకాశాలకు, సహకారానికి డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ డీఈఈటీతో భాగస్వామ్యం చేసుకోవడానికి తోడ్పడుతానని ఆయన హామీనిచ్చారు. నవీన్‌మిట్టల్ ఇంజనీరింగ్ విద్యలో ట్రెండ్స్ గురించి ఆశ్చర్యపరిచే విషయాలను వెల్లడిస్తూ గత సంవత్సరం ఇంజనీరింగ్‌లో చేరిన 62వేల మంది విద్యార్థులు 44వేల మంది కంప్యూటర్ సైన్స్, 14,500మంది ఎలక్ట్రానిక్స్‌ను ఎంచుకున్నారని, మిగిలిన 3500 మంది ఇతర విభాగాలను ఎంచుకున్నారన్నారు. దీనినిబట్టి సమీప భవిష్య త్తులో కొన్నిరంగాలలో భారీనైపుణ్యాల అంతరాలను ఎదుర్కొనే దుస్థితి



ఎఫ్‌టిసిసిఐ పోకర్ణ స్కిల్ సెంబర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జయేష్‌రంజన్, నవీన్‌మిట్టల్, అనిల్‌అగర్వాల్, భాస్కర్‌రెడ్డి, కీర్తి తదితర అతిథులు

రావచ్చని హెచ్చరించారు. నైపుణ్యం అంతరాలను పెంచేందుకు ఆయన వివిధ కార్యక్రమాలను హైలైట్‌చేస్తూ అవి డివిడెండ్లను చెల్లిస్తూ దీర్ఘకాలికంగా ఉంటాయన్నారు. వివిధ పాలిటెక్నిక్ కళాశాలల నుండి డిప్లొమా విద్యార్థులు తమ కళాశాలల్లో 2 సంవత్సరాల సైద్ధాంతిక విద్యను పూర్తిచేసి అనంతరం ఆచరణాత్మక జ్ఞానాన్ని పొందేందుకు ఆల్ఫా యొక ద్వంద్వ విద్యాకేంద్రంలో చేరాలని తెలిపారు. అనిల్ అగర్వాల్ ఎఫ్‌టిసిసిఐ పోకర్ణ స్కిల్‌సెంటర్ ఎన్ఎస్‌డీసీ నుండి గుర్తింపుపొందే ప్రక్రియలో ఉందని, ఇది తమ డ్రీమ్ ప్రాజెక్టు అన్నారు. భవిష్యత్తు శ్రామికశక్తికి ఇది భారీమార్పు తెస్తుందని, ఇంజనీరింగ్ పట్టభద్రుల్లో 80శాతం ఉపాధి సామర్థ్యం ఉన్నవారు లేరని, ఈ సమస్యను పరిష్కరించడానికి పరిశ్రమ, విద్యాసంస్థ, ప్రభుత్వ సహకారాన్ని ఆయన కోరారు.ప్రయోగాత్మక అభ్యాసాన్ని సులభతరం చేయడానికి ఎఫ్‌టిసి సిఐ నాలుగు వేర్వేరు సంస్థలతో అవగాహన ఒప్పందాలపై సంతకం చేసింది. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో శిక్షణపొందిన వారికి ప్రాక్టికల్, హ్యాండ్ ఆన్ ట్రైనింగ్‌ను సులభతరం చేయడానికి భవిష్యత్తులో అనేక సంస్థలతో ఎంఓ యూలను నమోదు చేయాలని ఎఫ్‌టిసిసిఐ యోచిస్తున్నట్లు పేర్కొన్నారు.

## బిఆర్ఎస్‌తో కమ్యూనిస్టులకు భావసారూప్యత
### సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** భారతీయ జనతాపార్టీ(బీజేపీ)ని నిలువరించే విషయంలో భారత్ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్), కమ్యూనిస్టు పార్టీల భావజాలం, ఏజెండా ఒక్కటేనని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. మునుగోడులో బీజేపీని ఎలా అయితే అడ్డుకున్నామో.. ఖమ్మం జిల్లాలో కూడా అదేవిధంగా అడ్డుకుంటామన్నారు. పార్టీ రాష్ట్ర కార్యాలయం మగ్ధూమ్ భవన్‌లో రెండు రోజులపాటు జరిగిన సీపీఐ విస్తృతస్థాయి సమావేశాలు జరిగాయని.. వాటి అనంతరం బుధవారం కూనంనేని సాంబశివరావు పార్టీ జాతీయ నాయకులు చాడ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు పల్లావెంకట్‌రెడ్డి, పశ్యపద్మ, తక్కలపల్లి శ్రీనివాసరావు, బాలమల్లేష్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఆహ్వానం మేరకు ఈ నెల 18న ఖమ్మంలో జరిగే ఆ పార్టీ ఆవిర్భావ సభకు హాజరు కావాలని సీపీఐ, సీపీఐఎం పార్టీలు నిర్ణయించినట్టు ఆయన తెలిపారు. ఖమ్మం సభకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌తోపాటు రెండు పార్టీల రాష్ట్ర నాయకులు హాజరు కానున్నట్టు తెలిపారు. ఏప్రిల్ నెలలో సీపీఐ అధ్వర్యంలో లక్ష మందితో ఖమ్మంలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్టు కూనంనేని తెలిపారు. బీజేపీ తమకు ఉన్న అధికార బలంతో ఇతర పార్టీల నాయకులు అదిరించి, బెదిరించి అధికారంలోకి రావాలని చూస్తోందని మండిపడ్డారు. ఇప్పటికే బెదిరింపులు, ప్రలోభాల ద్వారా సుజనా చౌదరి, సీఎం రమేష్, వంటి వారు బీజేపీలో చేరారని.. తెలంగాణ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వంటి వారు కూడా చేరారని అన్నారు. ఇప్పుడు ఖమ్మంలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి లాంటి వాళ్ళతోపాటు అనేక మందిజాబితాలో ఉన్నారని సాంబశివరావు తెలిపారు. కమ్యూనిస్టుల జిల్లాగా పేరున్న ఖమ్మం జిల్లాలో తాము నిర్ణయాత్మక శక్తిగా ఉంటామని.. ఎవరు అధికారంలో ఉండాలో.. దిగిపోవాలనేది కమ్యూనిస్టుల పాత్రను బట్టి ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్ని కోట్లు ఖర్చు పెట్టినా ఎట్టి పరిస్థితుల్లోనూ బీజేపీని ఖమ్మంలోకి అడుగుపెట్టనియ్యబోమని స్పస్టం చేశారు. కమ్యూనిస్టుల ప్రభావం ఉన్న ఉమ్మడి నల్గొండ, కరీంనగర్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో ఖచ్చితంగా తమ వంతు పాత్రను పోషిస్తామని కూనంనేని సాంబశివరావు తెలిపారు. సీపీఐ, సీపీఎం రెండు పార్టీలు ఒకేతాటిపై ఉండాలని, ఉమ్మడి కార్యాచరణ ఉండాలని రెండు రోజుల క్రితం జరిగిన ఉమ్మడి పార్టీల రాష్ట్ర నాయకుల సమావేశంలో నిర్ణయించుకున్నట్టు కూనంనేని చెప్పారు. ఎన్నికలకు సంబంధించి కూడా ఉమ్మడిగా నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భావజాల పరంగా బీజేపీని నిలువరించడంలో బీఆర్ఎస్‌తో కలసి పయనిస్తున్నామని.. అంత మాత్రాన ప్రజా సమస్యలపై పోరాటాలు ఆపే ప్రసక్తేలేదన్నారు. ఎస్ఐ, కానిస్టేబుల్ అర్హతలపై తామే పోరాటం ప్రారంభించామని గుర్తు చేశారు. తెలంగాణ మాజీ సీఎస్ సోమేష్ కుమార్ క్యాడర్‌కు సంబంధించి హైకోర్టు తీర్పు విషయంలో తప్పొప్పుల జోలికి వెళ్లబోమని.. అయితే కోర్టు తీర్పు వచ్చిన వెను వెంటనే ఆయనను తెలంగాణ క్యాడర్ నుంచి కేంద్ర ప్రభుత్వం రిలీవ్ చేసిన తీరు అభ్యంతరంగా ఉందన్నారు.

## 29న అనురాగ్ సెట్-2023
### తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోనూ పరీక్ష నిర్వహణ
### మొదటి 10 ర్యాంకర్స్‌కు ఉచిత విద్య: అనురాగ్ యూనివర్సిటీ సీఇఓ నీలిమ



**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు యూని వర్సిటీగా 2020లో ప్రారంభమైన అనురాగ్ ప్రైవేటు యూనివర్సిటీ 2023-24 అడ్మిషన్ల కోసం ఈ నెల 29న అనురాగ్ సెట్-2023 నిర్వహిం చనున్నట్టు యూనివర్సిటీ సీఈవో నీలిమ తెలిపారు. ఇందుకు సంబంధించి దరఖాస్తులను ఈ నెల 28వరకు స్వీకరించనున్నారు. 29న అనురాగ్ సెట్-2023ను తెలంగాణతోపాటు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇందుకు సంబం ధించిన వివరా లను యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ రామచంద్రం, రిజిస్ట్రార్ సమీనా ఫాతిమా తోపాటు అనురాగ్ సెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ శ్రీని వాసరావుతో కలిసి బుధవారం మీడియాకు తెలిపారు. తమ యూనివర్సిటీలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం అనురాగ్ సెట్‌ప్రవేశ పరీక్షలో టాప్-10 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తామని, అలాగే టాప్ 11-25 ర్యాం కుల వారికి 50 శాతం ఫీజులో రాయితీ, 26 నుంచి 100 వ ర్యాంక్ పొం దిన విద్యార్థులకు ఫీజులో 25శాతం రాయితీగా అందిస్తామన్నారు.వర్సిటీలో అడ్మిషన్ తీసుకున్న మొదటి 500మంది విద్యా ర్థులకు ఉచితంగా ల్యాప్ టాప్‌లు ఇవ్వనున్నట్టు చెప్పారు. యూనివర్సిటీలో చదువుతున్న వారికి ప్లేస్‌మెంట్స్ ఎక్కువగా వస్తున్నాయ న్నారు. ఎంసెట్‌లో 1000 లోపు ర్యాంక్ వచ్చిన వారికి.. జేఈఈలో 25వేల ర్యాంక్ వరకు వచ్చిన వారికి 50 శాతం ఫీజులో రాయితీ ఇవ్వనున్నట్టు చెప్పారు. 10,001 నుంచి 15000 ఎంసెట్ ర్యాంక్‌తోపాటు, 25001వ ర్యాంక్ నుంచి 50వేల జేఈఈర్యాంక్‌వరకు ఫీజులో 25శాతం రాయితీ ఇవ్వనున్నట్టు ప్రకటించారు.

## బిజెపి టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏవిఎన్ రెడ్డి
### ప్రకటించిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మార్చిలో జరగనున్న మహబూబ్‌నగర్- రంగారెడ్డి- హైదరాబాద్ జిల్లాల శాసనమండలి టీచర్స్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా ఏవీఎన్ రెడ్డిని ప్రకటించింది. బీజేపీ తెలంగాణ రాష్ట్ర కమిటీ బుధవారం అధికారికంగా ప్రకటించింది. భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ తరుణ్ చుగ్, బీజేపీ జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాస్ నడ్డా అనుమతితో త్వరలో జరగనున్నన్న మహబూబ్‌నగర్- రంగారెడ్డి- హైదరాబాద్ జిల్లాల శాసనమండలి టీచర్స్ నియోజకవర్గ అభ్యర్థిగా ఏవీఎన్ రెడ్డిని ప్రకటించినట్టు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రటనలో తెలిపారు.




సెంట్రల్ జోన్ డిసిపినూతన కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కొత్వాల్ ఆనంద్

## సెంట్రల్ జోన్ డిసిపి నూతన కార్యాలయం ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** నగర పోలీసు విభాగంలోని సెంట్రల్ జోన్ డిసిపి నూతన కార్యాలయం బుధవారం ప్రారంభమయ్యింది. సిటీ కొత్వాల్ దీనిని ప్రారంభించారు. ఇంతకు ముందు సిసిఎస్ జాయింట్ సిపి కార్యాలయంగా వున్న దానినే మార్పులు, చేర్పులు చేసి సెంట్రల్ జోన్ డిసిపి ఛాంబర్‌గా మార్చారు. ఈ సం దర్భంగా జరిగిన కార్యక్రమంలో శాంతి భద్రతల అదనపు కొత్వాల్ విక్రం సింగ్ మాన్‌తో పాటు ట్రాఫిక్ అదనపు కొత్వాల్ సుధీర్ బాబు, సిసిఎస్ అండ్ సిట్ అదనపు సిపి ఏ.ఆర్ శ్రీ నివాస్ సెంట్రల్ జోన్ డిసిపి రాజేష్ చంద్ర సహా ఇతర అధికారులు పాల్గొన్నా రు. మరోవైపు ఇంత వరకు సెంట్రల్ జోన్ డిసిపి కార్యాలయం వున్న ట్రాఫిక్ కాంప్లెక్స్‌లోని భవనాన్ని పూర్తిగా ట్రాఫిక్ విభాగానికి కేటాయించారు. ఇక ముందు ట్రాఫి క్ కాంప్లెక్స్‌లో కేవలం ట్రాఫిక్ విభాగం అధికారులు మాత్రమే వుంటారు. ఇక్కడ ట్రాఫిక్ అదనపు సిపి సుధీర్ బాబు, డిసిపిలు ప్రకాష్ రెడ్డి, కరుణాకర్ ఇతర అధికా రులు వుంటారు. ఇదే సమయంలో బషీర్ బాగ్‌లోని పాత పోలీసు కమిషనర్ కార్యాలయాన్ని సిసిఎస్‌కు కేటాయిం చారు. దీంతో ఇప్పటి వరకు ట్రాఫిక్ కాంప్లెక్స్ నుంచి విధులు నిర్వహించిన సిసిఎస్ అండ్ సిట్ అదనపు సిపి ఏ.ఆర్ శ్రీ నివాస్, జాయింట్ సహా ఇతర అధికారులు ఇక్కడి నుంచి పనిచేస్తారు.

## సైబర్ నేరాలను అరికట్టడానికే సైబర్ అంబాసిడర్స్
### రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జనవరి 11 ప్రభాతవార్త :** ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో సైబర్ నేరాలు కూడా విచ్చలవిడిగా పెరిగి సమాజాన్ని పట్టిపీడ స్తున్నాయని హోంమంత్రి మహమూద్ ఆలీ పేర్కొన్నారు. సైబర్ నేరాలపట్ల పాఠశాల విద్యార్థి దశ నుండే పిల్లలకు సంపూర్ణ అవగాహన కల్పించి వాటిని అరికట్టడానికి ఏర్పాటు చేయబడ్డదే సైబర్ అంబాసిడర్స్ ప్లాట్ఫామ్ అని మంత్రి అన్నారు. సైబర్ నేరాలు పెరిగిపోవడానికి ముఖ్య కారణం అవగాహనా రహితంగా సెల్‌ఫోన్ల ప్రతీ ఒక్కరూ ఉపయోగించడమేనని, ఇది కొవిడ్ విజృంభణతో ముఖ్యం గా పిల్లల్లో మరింత ఎక్కువైందని, అందుకే వీటినుండి పిల్లల్ని రక్షించుకోవాలని, పిల్లల భవిష్యత్తే దేశభవిష్యత్, దానిపైనే ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు మహిళా భద్రతా విభాగం, తెలంగాణ రాష్ట్ర పాఠశాలల విద్యాశాఖ సంయుక్త ఆధ్వ ర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరిం చుకొని సైబర్ అంబాసిడర్స్ ప్లాట్ఫామ్ (సి.ఎ.పి) ప్రారంభోత్సవ కార్యక్రమం రవీంద్రభారతిలో బుధవారం మధ్యాహ్నం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి మహ్మద్ మహమూద్‌అలీ, విశిష్ట అతిథులుగా డిజిపి అంజనీకుమార్, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, అదనపు డిజిపి మహిళా భద్రతా విభాగం శీకా గోయల్, సూపరింటెండెంట్ పోలీస్ మహిళా భద్రతా విభాగం కె.సి.ఆర్. రఘువీర్, డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ మహిళా భద్రతా విభాగం బి.సుమతి, రొనాల్డ్ రోస్, పారిశ్రామికవేత్త రాజేంద్రప్రసాద్, పోలీసు ఉన్న తాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైబర్ అంబాసిడర్స్ ప్లాట్ఫామ్-సిఎపి లోగోను మహ్మూద్‌అలీ, సిఎపి ప్రత్యేక సంచికను అంజనీకుమార్, సిఎపి పోస్టర్‌ను వాకాటి అరుణ, శీకాగోయల్‌లు ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మహ్మూద్ అలీ ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత పటిష్టమైన పోలీస్‌శాఖ కార్యకలా పాలతో నేరాల రేటు చాలా వరకు తగ్గిందని, మహిళల రక్షణకు షీటీమ్స్, భరోసా సెంటర్లను ప్రారం భించి అహర్నిశలు సేవలందించడం జరుగుతుందని, రాష్ట్రాన్ని నేరరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ముఖ్య మంత్రి కెసిఆర్ 700కోట్లతో కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేశారని, సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా నలుగురు సైబర్ అంబాసిడర్స్ పిల్లలను, వారి టీచర్స్‌ను ఘనంగా సత్క రించారు. చివరిగా అందరితో సైబర్ నేరాల అరికట్టడంపై వాగ్దానం చేయించారు. సుమతి స్వాగతోపన్యాసంలో రాష్ట్రంలో సైబర్ సెక్యూరిటీపై 33 జిల్లాలలో 1650 పాఠశాలల్లో 3300మంది విద్యార్థులను సైబర్ అం బాసిడర్స్ ప్లాట్ఫామ్‌తో 10నెలలపాటు శిక్షణతో అవ గాహన కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. శీకాగో యల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో విద్యార్థులతో సైబర్ అంబాసిడర్స్ ప్లాట్ఫామ్‌ను ఏర్పాటు చేసి సహవిద్యార్థులు, తల్లిదండ్రులు, వారికంటే పెద్దలకు కూడా సైబర్ నేరాలపై అవగాహన, కష్టనష్టాల గురించి తెలియజెప్పడం జరుగుతుందని చెప్పారు. ఏదియేమైనా పిల్లలు, యువత సాధ్యమైనంత తక్కువగా సెల్‌ఫోన్లను వినియోగించడం మంచిదని హితవుపలికారు. ముఖ్యంగా అంతర్జాలం ద్వారానే అనేకరకాల మోసాలు జరుగు తున్నాయని, ఏదైనా ఇబ్బందివస్తే వెంటనే 100 లేదా 1930 నంబర్లలో ఉచితంగా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. రొనాల్డ్‌రోస్ సైబర్ నేరాలు జరుగుతున్న పద్ధ తులు, పరిణామాల గురించి వివరించి, వీటిని అరిక ట్టాల్సిన బాధ్యత అందరితోపాటు యువతరంపై ఎక్కు వగా ఉందన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జరుపుకొనే జాతీయ యువజన దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చుకోవడం ఎంతో సబబుగా ఉందని, మనం ఏపనిచేసినా బాగా ఆలోచించి చేయాలని, సమాజ దేశశ్రేయస్సును దృష్టిలో పెట్టుకోవాలన్నారు. అనంతరం వాకాటి కరుణ, రాజేంద్రప్రసాద్‌లు ప్రసంగించారు.



సిఎపి లోగోను, పోస్టర్లను ఆవిష్కరిస్తున్న మహమూద్‌అలీ, అంజనీకుమార్, శీకాగోయల్, సుమతి, కరుణ తదితర అతిథులు



## కొత్త సిఎస్ శాంతకుమారికి అభినందనలు తెలిపిన అర్వింద్ కుమార్

**హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త:** ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన శాంతికుమారిని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ,రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ అర్వింద్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసారు. బుధవారం బిఆర్‌కెఆర్ భవన్‌లో సాయంత్రం సిఎస్‌ను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## వారసత్వ కట్టడాల పరిరక్షణకు వికె బావా చేసిన కృషి అనిర్వచనీయం

### ఘన నివాళి అర్పించిన హెచ్ఎండిఎ యంత్రాంగం

**హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని వారసత్వ కట్టడాల పరిరక్షణకు జలవనరుల పరిరక్షణ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, దివంగత డా.వసంత్‌కుమార్ బావా చేసి అనిర్వచనీయమని పురపాలక వాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్ అన్నారు. బుధవారం హెచ్ఎండిఏ కార్యాలయంలో హుడా వ్యవస్థాపక వైస్ చైర్మన్ దివంగత వికె బావ సంస్మరణ సమావేశం జరిగింది. ఈకార్యక్రమానికి పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్‌తో పాటు ఆయనతో కలిసి పనిచేసిన ఆనాటి డైరక్టర్ శౌరే, చీఫ్ ప్లానింగ్ అధికారి ప్రభంజన్, హుడా సిపిఆర్ఓ కృష్ణ బాజీ, ఫోరం ఫర్ బెటర్ హైదరాబాద్ వ్యవస్థాపకులు వేదకుమార్, హుడా మాజీ డైరక్టర్ విశ్వనాథ్, హెచ్‌జిసిఎల్ ఎండి సంతోష్, హెచ్ఎండిఏ సెక్రటరీ చంద్రయ్య, చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్‌రెడ్డి, డైరక్టర్ శివశరనప్ప, ఎస్టేట్ అధికారి గంగాధర్, ఓఎస్‌డి రాంకిషన్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికె బావ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అరవింద్‌కుమార్ మాట్లాడుతూ వికె బావ దూరదృష్టితోటే హుడా నేడు హెచ్ఎండిఏగా ఎదిగిందన్నారు. వారసత్వ కట్టడాల పరిరక్షణకు, చెరువుల పరిరక్షణకు ఆయన ఆధ్వర్యంలో జరిగినకృషి మరువలేనిదని, అదే దృష్టితో దానిని హెచ్ఎండిఏ నిరంతరాయంగా కొనసాగిస్తుందన్నారు. హుడా ప్రత్యేక అధికారి, వైస్ చైర్మన్‌గా ఉన్నప్పుడు వనస్థలిపురం, రామచంద్రాపురం, సరూర్‌నగర్ వంటి ప్రాంతాల్ల హుడా లే అవుట్‌లను రూపొందించారన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు, జోనల్ ప్లానింగ్, ల్యాండ్ బ్యాంక్ వంటి కార్యక్రమాలు ఆయన ఆధ్వర్యంలో జరిగినవని, నేటికి హైదరాబాద్ పురోగతికి ఎంతో దోహదం పడ్డాయన్నారు.

## వివాదాలకు ఇక చెక్!

≫ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితులు,నాయకుల తీరు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సిఎల్పి నేత భట్టి విక్రమార్కతో విడివిడిగా సమావేశమయ్యారు. వీరిద్దరి నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ స్థితిగతుల గురించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత గీతారెడ్డి, వి.హనుమంతరావు, పొన్నాల లక్ష్మయ్య, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మధుయాష్కి, శ్రీధర్‌బాబు, జానారెడ్డి, చిన్నారెడ్డి, షబ్బీర్ అలీ, మహేశ్వర్‌రెడ్డి,, నిరంజన్, అంజన్‌కుమార్ యాదవ్, పొన్నం ప్రభాకర్, అజారుద్దిన్‌లతో సహా మరికొందరు నేతలతో సమావేశమయ్యారు. పలువురు నాయకులు ఠాక్రేతో వేర్వేరుగా భేటీ అయ్యారు. సాయంత్రం వరకు నాయకులతో వేర్వేరు సమావేశాలు నిర్వహించి ఠాక్రే సీనియర్ ఉపాధ్యక్షులు,రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులతోనూ భేటీ అయ్యారు. టిపిసిసి రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో పాల్గొని నేతలను దిశానిర్ధేశనం చేశారు. పార్టీలో అందరూ కలుపుకుని పోవాలని సూచించారు. వచ్చే ఎన్నికలే లక్ష్యంగా కష్టపడి పనిచేయాలని దిశానిర్ద్దేశనం చేశారు. పార్టీకి చెందిన 24 మంది నాయకులతో భేటీ కావాల్సి ఉండగ, కొందరు గైర్హాజరయ్యారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకుల మధ్య నెలకొన్న వివాదాలను పక్కన పెట్టి అందరూ ఏకతాటిపై నిలిచి పార్టీ కోసం పని చేయాలని తనతో సమావేశమైన నాయకులకు మాణిక్‌రావు ఠాక్రే స్పష్టం చేశారు. పార్టీ నాయకుల మధ్య తలెత్తిన విభేదాలు ఏంటీ? వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు,పార్టీ క్యాడర్‌లో ఉత్సాహాన్ని నింపేందుకు క్షేత్ర స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు,రాష్ట్ర నాయకత్వం అనుసరించాల్సిన వ్యూహాలు ఏంటని ఆరా తీసినట్లు తెలుస్తోంది. తాజా రాజకీయ పరిణామాలు అడిగి తెలుసుకోవడంతోపాటు పార్టీని బలోపేతానికి ఏయే కార్యక్రమాలు నిర్వహించాలని సలహాలు తీసుకుంటున్నారు. మానిక్‌రావ్ ఠాక్రేతో భేటీకి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,జగ్గారెడ్డిని ఆహ్వానించినట్లు సమాచారం. ఆ ఇద్దరు నాయకుల్లో వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అందుబాటులో లేకపోగా, కోమటిరెడ్డి వెంకటరెడ్డి అందుబాటులోనే ఉన్నప్పటికీ గాంధీభవన్‌కు రాలేదు. పార్టీ వర్గాలు ఫోన్ చేసి గాంధీ భవన్‌కు రమ్మని అడిగినప్పటికీ తాను గాంధీ భవన్‌కు రానని, ప్రవేటుగా కలిసి తన అభిప్రాయాలను వెల్లడిస్తానని తెలిపారు. తీవ్ర విమర్శలు చేసి షోకాజ్ నోటీసు అందుకున్న ఎంపీ వెంకటరెడ్డి గాంధీభవన్‌కు వచ్చే అవకాశాలు కనిపించడం లేదని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. గురువారం పార్టీ జిల్లా అధ్యక్షులతో ప్రత్యేకంగా సమావేశం కానున్న ఠాక్రే... పార్టీ అనుబంధ కమిటీల చైర్మన్లతోనూ భేటీ కానున్నారు. గురువారం సాయంత్రం పార్టీకి చెందిన ఇతర నాయకులను కలిసేందుకు కల్పించినట్లు గాంధీభవన్ వర్గాలు తెలిపాయి.

## 60రోజుల్లో 9000 మీటింగ్‌లు

### బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ సునీల్ బన్సాల్

**హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త:** తెలంగాణలో రానున్న 60రోజుల్లో తొమ్మిది వేల కార్నర్ సమావేశాలు పెట్టాలని బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ సునీల్ బన్సాల్ తెలిపారు. తెలంగాణ పర్యటనలో ఉన్న బిజెపి ఇంచార్జ్ పార్టీ నేతలు, కార్యకర్తలకు టార్గెట్ విదించారు. బుధవారం ఈ మేరకు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు మోడి విజయాలు, కెసిఆర్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలన్నారు. పట్టణాల నుంచి మారుమూల గ్రామాల వరకు ప్రతి ఇంటికి కమలం గుర్తు వెళ్లాలన్నారు. గురువారం నుంచే గ్రౌండ్ వర్క్ ప్రారంభించాలని జాయింట్ కన్వీనర్లు, ప్రభారీలు, విస్తరక్‌ల సమావేశంలో సునీల్ బన్సాల్ దిశానిర్ద్దేశనం చేశారు. ఉత్తర ప్రదేశ్‌లో సైతం ఇదే వ్యూహాన్ని అమలుచేశామన్నారు. అక్కడ రెండు సార్లు అధికారంలో వచ్చామని, ఇప్పుడు మళ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతోందన్నారు. తెలంగాణలో కూడా బిజెపి అధికారంలోకి వస్తుందన్నారు. కార్యకర్తలు, నేతలు అందరూ ప్రజల్లోనే ఉండాలని సూచించారు.

## సర్వం కోల్పోయా.. మా కలలన్నీ కుప్పకూలాయి!

**బెంగళూరు, జనవరి 11:** కర్ణాటక రాజధాని బెంగళూరులో మెట్రో పిల్లర్ కూలిన ఘటన తీవ్ర విషాదం నింపింది. ఈ ప్రమాదంలో తాను సర్వం కోల్పోయానంటూ బాధితుడు లోహిత్ కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లర్ కూలిపోవడంతో ఆయన తన భార్య తేజస్విని, రెండున్నరేళ్ల కుమారుడిని కోల్పోయారు.‘ ప్రమాద సమయంలో మా పిల్లలతో కలిసి బైక్ మీద వెళ్తున్నాం. పిల్లలను డేకేర్‌లో దింపి, మేం ఉద్యోగాలకు వెళ్తుంటాం. రోజులాగే వెళ్తుండగా సెకన్ల వ్యవధిలో ఈ ఘటన జరిగింది. నేను వెనక్కి తిరిగి చూస్తే నా భార్య, కుమారుడు కింద పడిపోయి ఉన్నారు. నా చేతుల్లో ఏమీ లేకుండా పోయింది. నేను సర్వం కోల్పోయాను.

# రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేయిర్ విజయవంతం

### ముగింపు వేడుకల్లో పాల్గొన్న మంత్రి అల్లోల, కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు

### ఆకట్టుకున్న సాంస్కృతిక నృత్యాలు

### అబ్బురపరిచిన విద్యార్థుల ప్రదర్శనలు

### విద్యార్థులను అభినందించిన జిల్లా ఎస్పీ



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** నిర్మల్ కేంద్రంలోని కొండాపూర్ సమీపంలో గల సేయింట్ థామస్ పాఠశాలలో కొనసాగుతున్న రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫేయిర్) బుధవారం రోజు ముగిశాయి. గత మూడు రోజులుగా కొనసాగుతున్న ఈ సైన్స్ ఫేయిర్‌లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు అందరిని అబ్బురపరిచాయి. ఈ విద్యా, వైజ్ఞానిక ముగింపు వేడుకల్లో రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్ర కరణ్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుంచి మొత్తం 708 మంది విద్యార్థులు, 708 మంది గైడ్ ఉపాధ్యాయులు, 33 జిల్లాల నుంచి జిల్లా వైజ్ఞానిక అధికారులు పాల్గొన్నారు. మొత్తం 451 ప్రదర్శనలు సైన్స్ ఫేయిర్‌లో 36 గదులలో ఏర్పాటు చేశారు. ఈ మొత్తం 257 ప్రదర్శనలు ఇన్స్పైర్ బ్లాక్‌లో 14 గదులతోపాటు సెమినార్ హాల్లో ఏర్పాటు, 29 ఉపాధ్యాయుల ప్రదర్శనలు, 5 ఛాత్ర ఉపాధ్యాయ ప్రదర్శనలు, 23గిరిజన పాఠశాలల ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా నిర్మల్ జిల్లాకు విద్యావైజ్ఞానిక ప్రదర్శన రావడం ఎంతో గొప్ప విషయమన్నారు.విద్యార్థుల ప్రదర్శనలు అందరిని ఎంతో ఆకట్టుకున్నాయని అన్నారు. అందరు అధికారుల సమన్వయంతో ఈ సైన్స్ ఫేయిర్‌ను విజయవంతంగా ముగించుకున్నామని అన్నారు. విద్యార్థుల మేధస్సును బయటకు తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. అలాగే ఈ సైన్స్ ఫేయిర్‌లో స్మార్ట్‌బైక్‌లో విద్యార్థులు ప్రదర్శించిన విధానం జిల్లా ఎస్పీని ఆలోచింప చేసింది. దీంతో జిల్లా ఎస్పీ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ, అదనపు కలెక్టర్ హేమంత్‌బోర్కడే, ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, డిఈవో రవీంధర్, 33 జిల్లాల విద్యార్థులు, గైడ్ టీచర్లు, సెక్టోరియల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బియ్యం పంపిణీ షురూ

### పేదల కోసం తపించే ముఖ్యమంత్రి

### కరోనా కష్టకాలంలో పదికిలోల బియ్యం, రెండునెలల పాటు రూ.1500లు ఉచితంగా అందించిన ప్రభుత్వం

### పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ ధరలు పెంచి నిలువుదోపిడి చేస్తున్న వాళ్ల పేదల గురించి మాట్లాడటం విడ్డూరం

### పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్



**హైదరాబాద్, జనవరి 11 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేదలకు ఉచిత బియ్యం పంపిణీ ప్రారంభమైంది. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు ఉచిత బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒకనప్రకటన విడుదల చేశారు. సాఫ్ట్‌వేర్‌లో మాడిఫికేషన్ కారణంగానే కొంత జాప్యం జరిగిందని వెల్లడించారు. డిసెంబరు వరకు కేంద్రం ఇచ్చిన ఐదు కిలోలకు అదనంగా రాష్ట్రం సొంతంగా భారం భరించి అన్ని కార్డుదారులకు పది కిలోలు ఉచితంగా వచ్చిందన్నారు. ఈ జనవరి నుంచి కేంద్ర నిర్ణయం ప్రకారం ఇవ్వడానికి సాఫ్ట్‌వేర్ మాడిఫికేషన్ చేయాల్సి వచ్చిందని తెలియజేసారు. గతంలో పిఎంజికేఏవై కింద కేంద్ర ఆలస్యంగా నిర్ణయం వెలువరించడం వల్ల 2021 మే నుంచి 2022 డిసెంబరు వరకు 20 నెలలకు ఒక్కో యూనిట్‌కి 200 కేజీలకు బదులు 203 కేజీలు అదనంగా ఇచ్చామని, తద్వార 2021మే, 2022 మే, జూన్ మాసాలలో రాష్ట్రం అదనంగా పంపిణీ చేసిన ఒక్కో కిలో ని ఈ జనవరి నుంచి మార్చి వరకు సర్దుబాటు చేయడంలో 2023 మార్చి వరకు ఒక్కో యూనిట్‌కి ఐద కిలోలు ఆ తరువాత 2023 ఏప్రిల్ నుంచి యధావిధిగా ఆరు కిలోల ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. రాష్ట్రం స్థిరంగా అందజేసే యూనిట్‌కి ఆరు కిలోలను కుటుంబం సభ్యుల పరిమితి లేకుండా కోటా ప్రకారమే పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రజలను ఎలాంటి తికమకకు గురిచేయవద్దని అన్నారు.

ఓవైపు పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ వంటి పేదలు నిత్యం వాడుకునే వాటి ధరల్ని పెంచుతూ వారినడ్డీ విరిస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం, ఉచిత బియ్యంపై మాట్లాడటం హాస్యస్పదమన్నారు. కరోనా సంక్షోభంలో పేదలకు ఉచిత బియ్యంతో పాటు రెండునెలల పాటు రూ.1500రూపాయలు, వలసకార్మికులకు సైతం రూ.500 రూపాయలు అందించామన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో కేవలం 54లక్ష 48వేల కార్డులకు మాత్రమే రేషన్ ఐదు కిలోల చొప్పున అందిస్తుంటే ముఖ్యమంత్రి కెసిఆర్ వందల కోట్ల భారం భరిస్తూ మరో 92లక్షల మందికి సొంతంగా ఆరుకిలలు బియ్యం పంపిణీచేస్తున్నారన్నారు.

## సంక్రాంతి పండుగ తర్వాత ఏపిలో బిఆర్ఎస్ భారీ బహిరంగ సభ

### కెసిఆర్‌ను కలిసిన మాజీ సిఎస్ రామ్మోహన్‌రావు, ఏపీపై చర్చ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి11:** తమిళనాడు మాజీ సిఎస్,జనసేన పార్టీ సలహాదారు,ప్రముఖ కాపు సమాజం నాయకులు ఆర్.రామ్మోహన్‌రావు బుధవారంనాడు ప్రగతి భవన్‌లో బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకంట్ల చంద్రశేఖరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జరిగిన సుదీర్ఘ భేటీలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు తదితర అంశాలపై చర్చ జరిగింది. తెలంగాణ సిఎస్‌గా శాంతి కుమారిని నియమించినందుకు బిఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్, బిఆర్ఎస్ ఏపీ నాయకుడు పార్థసారథి, ఆర్.రామ్మోహన్‌రావులు ప్రగతి భవన్‌లో సిఎం కెసిఆర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన శాంతి కుమారిని వవారు ఈ సందర్భంగా అభినందించారు. గతంలో తమిళనాడు సిఎస్‌గా పనిచేసిన ఆర్.రామ్మోహన్ రావు... ప్రస్తుతం పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని జనసేన పార్టీకి అడ్వైజర్‌గా ఉన్నారు. సంక్రాంతి తర్వాత ఏపీలో బిఆర్ఎస్ కార్యకలాపాలు ఊపందుకుంటున్నాయని పార్టీ నేతలు చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో భారత్ రాష్ట్ర సమితి ఆవిర్భావ సభను నిర్వహించాలని పార్టీ అధిష్ఠానం ఇప్పటికే నిర్ణయించింది. దీనికి పార్టీ అధినేత,సిఎం కెసిఆర్ హాజరుకానున్నారు.

**సిఎస్‌గా శాంతికుమారిని నియమించినదుకు మున్నూరు కాపు సంఘం హార్షం**

తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సిఎస్)గా శాంతికుమారిని నియమించినందుకుగాను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తం పటేల్ ఒక ప్రకటనలో హార్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సిఎస్ శాంతి కుమారిని వారు అభినందించారు. వెనుకబాటుకు గురిచేయబడ్డ కాపు సామాజిక వర్గాన్ని గుర్తించి,తగు విధంగా ప్రోత్సహిస్తున్న సిఎం కెసిఆర్‌గారే భారత దేశ భవితకు దిక్సూచి అని అనా న్నరు. సిఎం కెసిఆర్‌కు యావత్ సమాజం అంతా అండగా నిలవాల్సిన చారిత్రక అవసరం ఉందని పుటం పురుషోత్తం పటేల్ పేర్కొన్నారు.

## భారత్‌లో ముస్లింలకు ఎలాంటి భయం అక్కరలేదు

### ఆధిపత్య ధోరణి ప్రసంగాలు మానుకోవాలి : ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్



**న్యూఢిల్లీ, జనవరి 11:** భారతదేశంలో ముస్లింలకు ఎలాంటి భయాలు అక్కరలేదని, ఆధిపత్య ధోరణి చూపేలా చేసే ప్రసంగాలను మాత్రం వారు వదులుకోవాలని ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. ఆరెస్సెస్ అనుబంధ ఆర్గనైజర్, పాంచజన్య పత్రికలకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ అభిప్రాయాన్ని వెల్లడించారు. ఎల్‌జిబిటి వర్గాలను సమర్థిస్తూ సైతం మాట్లాడారు. సమాజంలో ఈ వర్గాలకు సముచిత స్థానం ఉండాలని, ఈ దిశగా సంఘ్ పరివార్ ప్రచారం చేస్తుందన్నారు. మన సమాజంలో వీరు కూడా భాగమే. మానవులు ఉన్నంతకాలం ఈ జీవన విధానం కొనసాగుతుంది. ఈ సమస్యల పరిష్కారానికి అనుసరించే మార్గాలన్నీ నిష్ఫలం అవుతాయి. కాబట్టి, సంఘ్ వారికి అండగా నిలుస్తుంది అన్నారు. గత వెయ్యేళ్లుగా హిందూసమాజం కూడా మేల్కొందని, యుద్ధంలో ఉన్నవవారు దూకుడు చూపడం సహజమన్నారు. గతంలో అఖండ భారతావనిగా ఉన్న ఇండియా ప్రధానమైన హిందూత్వ భావాన్ని మరచిన ప్రతిసారీ విభజనకు గురైందన్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే హిందుస్థాన్ అన్నది హిందుస్థాన్‌గానే కొనసాగాలన్నారు. దేశ ప్రయోజనాలు, హిందువుల బాగోగుల వరకు రాజకీయాల్లో మా జోక్యం ఉంటుంది. స్వయం సేవకుల చేతికి ఇపుడు రాజకీయ అధికారం వచ్చింది. ఓ రాజకీయ పార్టీ ద్వారా వారు ఈ స్థాయికి చేరుకున్న విషయం ప్రజలు మరచిపోయారు అని మోహన్ భగవత్ వివరించారు.

## హవ్వ! చెల్లికి అలా ముద్దు పెడతారా? రాహుల్ తీరును తప్పుపట్టిన యుపి మంత్రి



**న్యూఢిల్లీ, జనవరి 11:** భారత్ జోడో యాత్రపై బిజెపి, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం మరింత ముదురుతోంది. తాజాగా రాహుల్ తీరుపై ఉత్తరప్రదేశ్ మంత్రి, బిజెపి నేత దినేష్ ప్రతాప్ సింగ్ తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యంగా రాహుల్ గాంధీ తన సోదరి ప్రియాంక గాంధీ వాద్రాను ముద్దు పెట్టుకోవడంపై అభ్యంతరం వ్యక్తంచేశారు. బహిరంగ ప్రదేశాల్లో ముద్దు పెట్టి ప్రదర్శించడం సరికాదన్నారు. ‘ ఏ పాండవులు 50యేళ్ల వయసులో, అదీ ప్రజాసమూహంలో తన సోదరికి ముద్దు పెట్టారు?’ అంటూ ప్రశ్నలు సంధించారు మంత్రి దినేష్. భారత్ జోడో యాత్రలో భాగంగా ఇటీవల తన సోదరి ప్రియాంకా గాంధీతో కలిసి నడిచిన రాహుల్ గాంధీ, మీడియాతో మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్‌ని 21వ శతాబ్దపు కౌరవులు అంటూ పోల్చారు. దీనిపై తీవ్రంగా స్పందించిన మంత్రి దినేష్ ప్రతాజ్, రాహుల్ తీరును తప్పుపట్టారు.‘ ఆర్ఎస్ఎస్ ప్రచారక్‌లు కౌరవులు అయితే, మీరు పాండవులా? మరి ఏ పాండవ రాజు తన సోదరిని బహిరంగంగా ముద్దుపెట్టుకున్నారు? అదీ 50యేళ్ల వయసులో? ఇది మన సంస్కృతి కాదు. భారతీయ సంస్కృతి ఇలాంటి బహిరంగ చర్యలను అంగీకరించదు అంటూ దినేష్ ప్రతాప్ షాకింగ్ కామెంట్స్ చేశారు. కాగా 2019 లోక్‌సభ ఎన్నికల్లో రాయ్‌బరేలీ నుంచి పోటీ చేసిన దినేష్ ప్రతాప్ సింగ్ ఓడిపోయారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ ఓడిపోతారని, రాయ్‌బరేలీ నుంచి నిష్క్రమించే చివరి విదేశీయురాలు అవుతారని వ్యాఖ్యానించారు. రాయ్‌బరేలీని సందర్శించడానికి, నియోజకవర్గ ప్రజల బాగోగులు చూసుకునేందుకు సోనియా గాంధీకి ఆరోగ్యం సహకరించదు కానీ, భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీతో కలిసి నడిచేందుకు మాత్రం ఆరోగ్యం సహకరిస్తుంది అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 2024లో రాయ్‌బరేలీలో ఆమె ఓటమి తథ్యం అని జోస్యం చెప్పారు మంత్రి దినేష్.




## బిగ్ సి వార్షికోత్సవ ఆఫర్ రెండవ లక్కీడ్రా

**హైదరాబాద్, జనవరి 11, ప్రభాతవార్త:** 20వ వార్షికోత్సవం సందర్భంగా తాము ప్రకటించిన లక్కీ డ్రా ఆఫర్‌కు మంచి స్పందన వస్తోందని నెంబర్ 1 మొబైల్ రిటైల్ చెయిన్ బిగ్ సి ఫౌండర్ మరియు సిఎండి యం బాలుచౌదరి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో ఈ ఆఫర్‌లో మొత్తం 3 లక్కీ డ్రా తీయబడుతుందన్నారు. వీటిలో విజేతలుగా ఎంపికైన ఖాతాదారులకు 20 మారుతి సుజుకి ఆల్టో కార్లు, 20 బజాజ్ ప్లాటినా బైక్‌లు, 20 రిఫ్రిజరటర్లు, 20ఏసీలు, 20టీవీలను బహుమతులుగా అందచేస్తామని తెలిపారు. ఈ ఆఫర్ ఈ నెల 29వ తేదీ వరకూ కొనసాగుతుందని చెప్పారు. ఇందులో భాగంగా బుధవారం రెండవ లక్కీ డ్రా తీసి 7 మారుతి సుజుకి ఆల్టో కార్లు, 7 బజాజ్ ప్లాటినా బైక్‌లు, 7 రిఫ్రిజిరేటర్లు, 7ఏసీలు, 7 టీవీలు మొత్తం 35 మంది విజేతలను ప్రకటించినట్లు వివరించారు. వీటితో పాటు, ప్రతీ మొబైల్, టీవీ, ల్యాప్‌టాప్ కొనుగోలుపై 4 వేల రూపాయల వరకూ విలువ గలిన బహుమతి, 3 వేల రూపాయల వరకూ ఇన్‌స్టంట్ డిస్కౌంట్ మరియు సులభ వాయిదా పద్ధతిలో వడ్డీ, డౌన్‌పేమెంట్ లేకుండా మొబైల్ కొనే సౌకర్యం కూడా ఇస్తున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు, యాక్ససరీస్ కొనుగోలుపై కచ్చితమైన బహుమతి కూడా ఇస్తామన్నారు. బ్రాండెడ్‌యాక్ససరీస్‌పై 51 శాతం వరకూ డిస్కౌంట్, ఐఫోన్ 14 మొబైల్ కొనుగోలుపై 4 వేల రూపాయలు, శామ్‌సంగ్ మొబైల్స్‌కు 10 వేల రూపాయలు, వివో మొబైల్స్‌పై 2,500 రూపాయలు, అప్పో మొబైల్స్‌పై 10 శాతం, ఎంఐ మొబైల్స్‌పై 5 వేల రూపాయలు, రియల్‌మీ మొబైల్స్‌పై 3 వేల రూపాయల వరకూ క్యాష్ బ్యాక్, బజాజ్ ఫైనాన్స్ ద్వారా కొనుగోలుపై 6 వేల రూపాయల వరకూ ఇన్‌స్టంట్ క్యాష్ బ్యాక్ ఇవ్వబడుతుందని తెలిపారు.

## వ్యవస్థలో లోపంతో 400 విమానాల నిలిపివేత

### అమెరికా వైమానిక సేవల్లో సుదీర్ఘ అంతరాయం




**వాషింగ్టన్, జనవరి 11:** అమెరికాలో మొత్తం వ్యవస్థలో సాంకేతిక లోపంతో విమాన సర్వీసులన్నీ కూడా అత్యవసరంగా గ్రౌండింగ్‌చేసారు. ఫెడరల్ ఏవియేషన్ యంత్రాంగం (ఎఫ్ఎఎ) దేశవ్యాప్తంగా వ్యవస్థలో లోపాలను ఎదుర్కొనడంతో మొత్తం విమానాలన్నీ కూడా ఎక్కడికక్కడ ఎయిర్‌పోర్టుల్లోనే నిలిచిపోయాయి. ఎఫ్ఎఎ వ్యవస్థలో పైలట్లకు ఎప్పటికప్పుడు సంకేతాలు హెచ్చరికలు పంపిస్తుంటుంది. ఎయిర్‌పోర్టు సేవలకు సంబంధించి ఎలాంటిప్రమాదాలున్నా, లేక మార్పులున్నా కూడా ఫా వ్యవస్థ హెచ్చరిస్తుంటుంది. హఠాత్తుగా వ్యవస్థపనిచేయడం మానేసింది. ఎలాంటి సంకేతాలు పంపించడంలేదని ఎఫ్ఎఎ వెబ్‌సైట్‌లో సమాచారం ప్రకటించారు. సహజంగానే ఎఫ్ఎఎ తన నోటమ్ అంటే ఎయిర్‌సర్వీస్‌మిషన్లకు ఇచ్చే నోటీస్‌లలో ఇప్పటికే సమాచారం ఇచ్చింది. వ్యవస్థ విఫలం అయిందని, ఎంతసేపటికి పునరుద్ధరణ జరుగుతుందో చెప్పలేమని కూడా వివరించింది. సుమారుగా 400 విమానాలు రాకపోకల్లో జాప్యం జరిగాయి. అమెరికాకు వచ్చేవి, అమెరికానుంచి వెళ్లేవాటిలోకూడా ఈజాప్యం అసాధారణంగా కనిపించింది. ఉదయం 5.31 గంటలకు ఈ లోపం గుర్తించడంతో అన్ని విమాన ట్రాకింగ్ వెబ్‌సైట్‌లలోను ఈ సమాచారం వెల్లడి చేసారు. విమానట్రాకింగ్ వెబ్‌సైట్ ఫ్లైట్ అవేర్‌లో ఎప్పటికీ పునరుద్ధరణ జరుగుతుందన్నది స్పష్టంగా వెల్లడించలేదు. సాంకేతిక నిపుణులు ప్రస్తుతం వ్యవస్థపై పనిచేస్తున్నారని వివరించింది. అయితే అమెరికా విమాన రెగ్యులేటర్ ఎఫ్ఎఎ మాత్రం ఇందుకు సంబంధించి తదుపరిసమాచారం ఏదీ అందించలేదు. విమాన ఆపరేషన్లు, కార్యకలాపాలకు సంబంధించి విధుల్లో ఉన్న సిబ్బందికి ఇచ్చే సమాచారాన్ని నోటమ్‌గా ఎఫ్ఎఎ పేర్కొంటుంది. సుదీర్ఘ కార్యలకాపాలున్న అంతర్జాతీయ విమానాలు, రన్‌వే మూసివేత, సాధారణంగా పక్షులవల్లజరిగే ప్రమాద హెచ్చరికలు, తక్కువ ఎత్తులోనిర్మాణాలున్న ప్రాంతాలను ఈ నోటమ్‌ద్వారా సంకేతాలు హెచ్చరికలుచేస్తుంటారు.

## 80 కోట్ల నిరుపేద కుటుంబాలకోసం ప్రధానమంత్రి గరీబ్‌కల్యాణ్ అన్నయోజన పథకం

### జనవరినుంచే ప్రారంభం, యేడాదిపాటు ఉచిత బియ్యం పంపిణీ



**న్యూఢిల్లీ, జనవరి 11:** దేశవ్యాప్తంగా సుమారు 80 కోట్లమంది పేద కుటుంబాలకు అందించే బియ్యం పంపిణీ పథకానికి కేంద్రం ప్రధానమంత్రి గరీబ్‌కళ్యాణ్‌అన్న యోజన పథకం కింద పేరు మార్చింది. కొత్త స్కీమ్‌ను జనవరి ఒకటవ తేదీనుంచే అమలుచేస్తున్నట్లు తెలిపారు. ఈస్కీం కింద 80 కోట్లమంది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు బియ్యంపంపిణీచేస్తారు. కేంద్ర వినియోగదాఉల వ్యవహారాలు, ఆహార ప్రజాపంపిణీ మంత్రిత్వశాఖ ఈ స్కీంపై వివరణ ఇచ్చింది. 2023 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఈపథకనం కింద రెండులక్షల కోట్లరూపాయలు ఆహార సబ్సిడీకింద ఖర్చుచేస్తుందని, జాతీయ ఆహారసబ్సిడీపథకంతోపాటు ఇతర సంక్షేమపథకాలకు సైతం ఈమొత్తం వ్యయంచేస్తుందని మంత్రిత్వశాఖ వివరించింది. నిరుపేద కుటుంబాలకు ఆర్థికభారం లేకుండా ముందుఈ ఆహారపంపిణీపథకం ప్రారంభిస్తున్నట్లు వెల్లడించింది.

2020లో కరోనా మహమ్మారికాలంలో కేంద్రం పంపిణీచేసిన ఉచిత ఆహార ఉత్పత్తులపంపిణీ స్కీం తరహాలోనే ఈ కొత్తస్కీం ఉంటుంది. ఈ రెండుస్కీలమధ్య ఉన్న తేడా పరిశీలిస్తే నెలసరి ప్రతి కుటుం బానికి ఐదు కిలోల ఉచిత బియ్యం అందచేస్తారు. అయితే కార్డుదారులు సబ్సిడీరేట్లు చెల్లించాలి. బియ్యానికి ముడు రూపాయలు, గోధుమలకు రెండు రూపాయలు, తృణధాన్యాలకు కిలో ఒక్కింటికి రూపాయి చొప్పున చెల్లించాల్సి ఉండేది. ఇపుడు ఈ కొత్తస్కీంలోప్రభుత్వం ఈ సబ్సిడీ ధరలను కూడా ఎత్తి వేసింది. ఆహార ఉత్పత్తులను ఉచితంగానే అందిస్తుంది. ప్రధాని నరేంద్రమోడీ అద్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్‌కమిటీ సమావేశంలో ఈ సమీకృత ఆహారభద్రత పథకానికి ఆమోదం తెలిపారని, అంత్యోదయ అన్న యోజన, ఎఎవై, ప్రైమరీ హౌస్‌హోల్డ్ లబ్దిదారులకు జాతీయ ఆహారసరఫరా ఏజెన్సీ కింద ఏడాదిపాటు ఉచిత బియ్యం పంపిణీ అందచేసేందుకు కేంద్రం నిర్ణయించింది.ఈ కొత్తపథకానికి ప్రధానమంత్రి గరీబ్‌కల్యాన్‌యోజనగా పేరుపెట్టారు.



"మార్నింగ్ నిద్ర లేవటంతోనే హుషారైన 'వార్త'తో లేవటం స్టార్ట్ అయ్యింది. మనందరం గర్వపడేలా ఎంటైర్ ఇండియన్‌ఫిల్మ్ ఇండస్ట్రీ గర్వపడేలా గోల్డెన్ గ్లోబ్ అవార్డు 'నాటు నాటు .. ఒరిజినల్ స్కోర్ విభాగంలో ఎంఎం కీరవాణికి రావటం అందరికీ గర్వకారణం... మరోసారి ఎంఎం కీరవాణి గారికి, ఎస్ఎస్ రాజమౌళిగారికి, దానయ్యగారికి లిరిసిస్ట్ బోస్ గారికి, సింగర్స్‌కు అభినందనలు నటించి , డ్యాన్స్ చేసి మెప్పించిన తారక్, రామ్‌చరణ్‌లకు కూడ నా అభినందనలు. నాకు ఇది చాలా ప్రౌడ్ మూమెంట్.."

# కష్టపడకూడదు అనుకుంటే రిటైర్ అయిపోవటం బెటర్..

మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు బాబి కొల్లి మోస్ట్ అవైటెడ్ మూవీ 'వాల్తేరు వీరయ్య'.. అభిమానులకు,ప్రేక్షకులకు థియేటర్లలో పూనకాలు తెప్పించటానికి సిద్ధంగా ఉంది.. ఈచిత్రంలో చిరు సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్‌కు అనూహ్య స్పందన వచ్చింది.. ఈచిత్రం సంక్రాంతి కానుకగా ఈనెల 13న విడుదల కానుంది. ఈసందర్భంగా మెగాస్టార్ చిరంజీవితో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..

**'వాల్తేరు వీరయ్య' అంటూ వింటేజ్ 'చిరు'ను గుర్తుచేస్తున్నారు. ఆ యంగ్ ఏజ్ మళ్లీ వచ్చినట్టు ఉందా?**

ఆ కాన్ఫిక్ట్ నాలోనే ఉంది.. నాకిష్టమైన , కష్టపడి చేసేదైనా కమర్షియల్ ఆడియెన్స్, ఫ్యాన్స్ ఎలా అయితే స్పందిస్తారో.. దాన్నిఊహించుకుని ఇంకా బాగా చేస్తాను.. వైవిధ్యమైన పాత్రలు చేయాలని తపన పడతాను.. అందులో భాగంగానే విశ్వనాద్, బాపు గారితో శుభలేఖ నుంచి స్వయంకృషి, ఆపద్బాంధవుడు, లాంటి సినిమాలు చేసినా, మంత్రిగారి వియ్యంకుడు చేసినా. ఖైదీ చేసేటపుడు ఎంతో తపన పడిచేశా... ఇవన్నీ నా తాప త్రయం నుంచి వచ్చిన అవుట్ కమ్. అంతేకాక ఆడియెన్స్‌కి ఏం కావాలి? అనేది డెలివరీ చేయటం మన కర్తవ్యం అనుకునే వాడిని.. ప్రొడ్యూసర్లు, బయ్యర్లు బాగుండాలి అని ఫస్ట్ ప్రిఫరెన్స్ ఇచ్చేవాడిని.. కమ్ బ్యాక్ అనుకున్న సమయంలో ఎప్పటి నుంచో చేయాలి అనుకుంటున్న 'సైరా..' డిఫరెంట్ పాత్రలు , సాంగ్స్ హీరోయిన్స్ లేకుండా చేయాలి అనుకున్న దానికి 'గాడ్‌ఫాదర్' చేయటం జరిగింది. ఇవి చేస్తున్న పుడు శాటిస్ ఫ్యాక్షన్ ఉంటుంది.. అవి కూడ గౌరవప్రదంగా హిట్స్ అయ్యాయి.. ప్రేక్షకులు ఏం కోరుకుంటున్నారు అనే ప్రయత్నంలో ఈ 'వాల్తేరు వీరయ్య' సినిమా చేశాను.. ఇది 100శాతం అందరినీ అలరిస్తుంది.. వింటేజ్ చిరు ను అందరూ గుర్తుచేసుకుంటారు. ఇందులో ఒక రౌడీ అల్లుడు, ఒక ఘరానా మొగుడు, ఒక ముఠా మేస్త్రీ , అన్నయ్యలో ఎలా చేశానో,... ఇవన్నీ రీకలెక్ట్ చేసుకునేలా అవకాశం ఇచ్చిందీ చిత్రం.. మార్నింగ్ షూటింగ్‌కు వెళ్లినప్పటి నుంచి వైబ్రేట్ అవుతుండేవాడు. ఇది కదా మన ఏరియా అని అన్పిస్తుంది.. సినిమా చేస్తున్నం తసేపు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చింది.. షూటింగ్‌లో చాలా ఎంజాయ్ చేశాను. ఇంటికి వెళ్లాక తిని, పడుకోవటం కదా అన్పించింది.. షూటింగ్ అంటే అంత ఉత్సాహంగా వచ్చే వాడిని.. మొత్తానికి కారణం డైరెక్టర్ బాబీ.. తన నా నుంచి ఏం ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాడో అలా చేసేవాడిని.

**150 సినిమాలు చేశారు.. ఈ మేరకు మీకున్న అనుభవంతో డైరెక్టర్‌ని కన్విన్స్ చేసేటపుడు ఎలాంటి ఫ్రీడమ్ ఇస్తారు? డైరెక్టర్ కావాల్సింది రాబట్టుకోవటానికి మీరు ఎలాంటి వాతావరణం క్రియేట్ చేశారు?**

మీరు ఎపుడైనా గమనించారో లేదు.. నేను మానిటర్ వైపుచూశాను.. ఫైట్‌మాస్టర్, డ్యాన్స్ మాస్టర్ ఎవరైనా షాట్ ఓకే అన్నాకే అక్కడి నుంచి కదలు తాను.అప్పటి వరకు అలాగే ఉండిపోతా.. నేను చేసింది నాకు తెలిసిపోతుంది.. నేను నాకు ఒకే కోసం ఎదురు చూడను.. వాళ్ల ఒకే కోసం వెయిట్ చేస్తాను. ఒక కొత్త యాక్టర్‌ను డీల్ చేసేట పుడు ఎంత కంఫర్ట్ ఇస్తారో అలా డీల్ చేస్తాను. అమితాబ్ బచ్చన్‌గారు ఇంకా కష్టపడతారు.. ఎంతో మందికి ఇన్‌స్పిరేషన్. కష్టపడకూడదు అనుకుంటే రిటైర్ అయిపోవటం బెటర్.. స్టార్టింగ్ లో ఉన్న ఉత్సాహం ఇదే రోజున కూడ లేకపోతే రైటర్ అయిపోవటం కరెక్ట్ అని అంటున్నా.. కష్టపడాలి.. కష్టపడాలి అంటే నువ్వు ఆకలితో ఉండాలి. అర్ధాకలితో ఉండాలి .

**ఇన్నేళ్ల తర్వాత కూడ ఈ ఆకలి, కసి, ఇంకా ఏదో చేయాలి అని, ఆ ఎలిమెంట్ ఏంటి?**

కేవలం ప్రేక్షకుల ఆదరణ, వాళ్ల ఆదరిస్తున్నారు కాబట్టే ఈ డ్రైవింగ్ ఫోర్స్.. 250 అడుగుల నుంచి బంగి జంప్ చేస్తేనాకు కాళ్లు వణికాయి.. అయినా ఫ్యాన్స్ రియాక్షన్ ఊహించుకుని చాలా రిలాక్స్‌గా దూకాను.

**రవితేజతో మీ కంఫర్ట్ జోన్ ఎలా ఉంది?**

అప్పటికీ, ఇప్పటికీ ఉన్న ఇమేజ్‌కి డిఫరెన్స్ ఏమీచూపించడు.. అంతే సరదాగా, ఆరోజు ఎలా ఉన్నాడో , ఈరోజు కూడ అలాగే ఉన్నాడు.. అప్పటి క్రమశిక్షణ, అదే ఆహారపు అలవాట్లు, అదేవిధంగా ఉన్నాడు.

**నిర్మాతల గురించి?**

వాళ్ల లాంటి ప్రొడ్యూసర్స్ చాలా రేర్.. మిగతా వాళ్లను తక్కువ కామెంట్స్ చేసినట్టు కాదు. లాభాపేక్షతో కాకుండా, ఒక ప్యాషన్‌తో సినిమాలు చేస్తున్నారు. నేను వార్నింగ్ చేస్తుంటా.. వెనుకా ముందు చూసుకోకుండా ఖర్చు చేయటం కరెక్ట్ కాదు అని.. మీలాంటి నిర్మాతలు కావాలి, ప్రొటెక్ట్ చేసుకోవటం మా బాధ్యత. డైరెక్టర్‌కు అప్పటికీ చెబుతూనే ఉంటా. డైరెక్టర్స్ ఎక్కువ వర్క్స్ చేస్తే నిర్మాతల ఖర్చు మిగులుతుంది. ప్రొడ్యూసర్లు బాగుండాలి.

**చిరంజీవి సినిమా సంక్రాంతికి వస్తుంది అంటే. థియేటర్లలో మోత ఉంటుంది. ఈ సినిమా లాస్ట్‌కి ఎలా?**

మా సంస్థలోనే ఈ సంక్రాంతికి రెండు సినిమాలు అనగానే, హెల్దీగా ఫీల్ అయ్యా. బయర్లు ఇబ్బంది పడతారేమో అని , ఒక రోజు గ్యాప్ ఉంటే బావుంటుంది అని నేనే ముందు అడిగా..

**ఈసినిమాలో మీ షర్ట్స్ బాగున్నాయి. ట్రెండ్ అయ్యే అవకాశం ఉందా?**

గ్యాంగ్ లీడర్, కొన్ని చిత్రాల్లో ఇలా వాడాను.. సుస్మిత డిజైన్ చేసింది..చాలా బాగా వచ్చింది.. ట్రెండ్ అవుతాయో లేదో చెప్పలేను.

**30ఏళ్లుగా మీ గ్రేస్, స్టైల్ మారలేదు?**

ఎలాంటి టెక్నాలజీ, అడ్వాన్స్ వచ్చినా .. కంటెంట్‌ను ఎక్కువగా నమ్ముకుంటా.. బాబీ కూడ అంతే. అందుకే మాకు ఇద్దరికీ కుదిరింది.. అవసరం మేరకు టెక్నాలజీ వాడుకోవటం సబబు.. ఫ్యాన్‌గా ఇష్టపడినా సరే.. డైరెక్టర్‌గా బాబీ ఎక్కువ మార్కుల సంపాదించారు.నాకు ఏం కావాలి అనే దానికంటే కూడ, ఆడియెన్స్‌కి ఏం కావాలి ,మంచి కమర్షియల్ మూవీస్ చేయాలని ఉంది.. రవితేజ పాత్ర సినిమాకు , కథకి బాగుంటుంది అని అన్పించి తీసుకోవటం జరిగింది.. కథ మాత్రం మారలేదు.. ఫ్యాన్ బాయ్‌కి వచ్చిన ఐడియా అయ్యి ఉండొచ్చు.. అందుకే రవితేజ డైలాగ్ చెప్పిన డైలాగ్ థియేటర్లలో బాగుంటుంది అని అనుకుంటున్నా..

**బాబీ కథ చెప్పినపుడు మిమ్మల్ని ఇన్‌స్పైర్ చేసిన పాయింట్ ఏంటి?**

ఎమోషన్ ఏం ఉంది అని చూశా... అది చాలా బాగుంది.. ఎవరైనా కథ చెబుతుంటే అంతా వింటారు.. నేను చూస్తాను.

**శృతిహాసన్‌తో మీ డాన్స్,కెమిస్ట్రీ ఎలా ఉంది?**

మై ఫ్రెండ్, లెజెండ్ కమల్‌హాసన్ కూతురు . డిఎన్ఏలోనే డ్యాన్స్ ఉంటుంది. డ్యాన్స్ అలవోకగా చేస్తుంది.

**ఇపుడు కథల విషయంలో కోత ఉందా?**

లేదండీ. . చాలా కొత్త దర్శకులు మంచి మంచి కథలతో వస్తున్నారు.. అర్జున్‌రెడ్డి, ఉప్పెన, జాతిరత్నాలు, పెళ్లిచూపులు ఇవన్నీ మంచి కంటెంట్ ఉన్న కథలే కదా.. చాలా మంచి ప్రతిభ ఉన్న దర్శక, రచయితలు వస్తున్నారు. కథల విషయంలో కొరత లేదు.

**రీమేక్ సినిమాలు చేయటం రిస్క్‌తో కూడుకున్నదా?**

ఒక రీమేక్ కథ చేస్తున్నపుడు మన హీరో ఇందులో ఎలా ఉంటాడనే క్యూరియాసిటీ ఉంటుంది. గాడ్‌ఫాదర్ విజయానికి కూడ ఇదే. కొన్ని మంచి మార్పులు చేసి ఇది చేశాం.. అప్పటికే ఆ సినిమా మాతృక చూసినప్పటికీ గాడ్‌ఫాదర్‌ని కూడ ప్రేక్షుకులు ఆదరించారు. ఇపుడు వేదాలం రీమేక్ చేస్తున్నాను. దీన్ని కూడ చాల డిఫరెంట్‌గా ప్రజంట్ చేస్తున్నాం.

**దేవిశ్రీ మ్యూజిక్ గురించి?**

దేవిశ్రీ చాలా ఎనర్జిటిక్‌గా ఉంటాడు.. వాల్తేరు వీరయ్య మ్యూజిక్ చాలా మనసు పెట్టి చేశాడు.. నవ్వు శ్రీదేవి నేను చిరంజీవి పాట చాలా చిలిపితనంతో రాసి చేశాడు.. అలాగే బాస్ పార్టీ కూడ ఇందులో ఉండే పాటలన్నీ నాకు ఇష్టం. నీకేమో అందం ఎక్కువ పాట కూడా నాకు చాలా ఇష్టం.. నా ఫేవరేట్‌సాంగ్ ఇది.

**తదుపరి ప్రాజెక్టులు?**

ప్రస్తుతం మెహర్ రమేష్ దర్శకత్వంలో భోళాశంకర్ చేస్తున్నాను. నా తదుపరి ప్రాజెక్టుల వివరాలను త్వరలో తెలియజేస్తాను.

> విశ్వనాద్, బాపు గారితో శుభలేఖ నుంచి స్వయంకృషి, ఆపద్బాంధవుడు, లాంటి సినిమాలు చేసినా, మంత్రిగారి వియ్యంకుడు చేసినా. ఖైదీ చేసేటపుడు ఎంతో తపన పడిచేశా... ఇవన్నీ నా తాప త్రయం నుంచి వచ్చిన అవుట్ కమ్. అంతేకాక ఆడియెన్స్‌కి ఏం కావాలి? అనేది డెలివరీ చేయటం మన కర్తవ్యం అనుకునే వాడిని.. ప్రొడ్యూసర్లు, బయ్యర్లు బాగుండాలి అని ఫస్ట్ ప్రిఫరెన్స్ ఇచ్చేవాడిని..



> ప్రేక్షకులు ఏం కోరుకుంటున్నారు.. అనే ప్రయత్నంలో ఈ 'వాల్తేరు వీరయ్య' సినిమా చేశాను.. ఇది 100 శాతం అందరినీ అలరిస్తుంది.. . వింటేజ్ చిరు ను అందరూ గుర్తుచేసుకుంటారు. ఇందులో ఒక రౌడీ అల్లుడు, ఒక ఘరానా మొగుడు, ఒక ముఠా మేస్త్రీ , అన్నయ్యలో ఎలా చేశానో,... ఇవన్నీ రీకలెక్ట్ చేసుకునేలా అవకాశం ఇచ్చిందీ చిత్రం..

# మన తెలుగు 'నాటు..నాటు..'కు అంతర్జాతీయ గోల్డెన్ గ్లోబ్ పురస్కారం



జక్కన్న రాజమౌళి తెరకెక్కించిన ట్రెండ్ సెట్టర్ ఆర్ఆర్ఆర్ సినిమాలో మరో అంతర్జాతీయ పురస్కా రాన్ని సొంతం చేసుకుంది.. ఆస్కార్ తర్వాత అత్యంత గౌరవప్రదమైన అంతర్జాతీయ పురస్కారంగా పేరు న్న గోల్డెన్ గ్లోబ్ అవార్డు వేడుకలో తెలుగు సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి స్వరపరిచిన నాటు నాటు సాంగ్‌కు బెస్ట్ ఒరిజినల్ స్కోర్ అవార్డు లభించింది. అంతార్జాతీయ వేదికపై మన హిట్ సాంగ్ నాటు ..నాటు సాంగ్ రికార్డు సృష్టిం చింది.. ఈ అవార్డు దక్కటం పట్ల కీరవాణి సంతోషం వ్యక్తంచేశారు. చాలా సంతోషంగా ఉందని, ఈ సంతోష సమయాన్ని నా సతీమణితో పంచుకోవటం మరింత ఆనందంగా ఉందన్నారు. నా సోదరుడు రాజమౌళికి ఈ అవార్డు దక్కాలి అన్నారు. రాముల్ సిప్లిగంజ్‌కు ధన్యవాదాలు అన్నారు. నాకు మద్దతు ఇచ్చినవారందరికీ కూడ కృతజ్ఞతలు అని తెలిపారు. నా కుమారుడు కాలభైరవ కూడ అద్భుతమైన సహకారం అందించాడని పేర్కొన్నారు.





**దేవుడు ఇపుడు కరుణించి వరం ఇచ్చినట్టుగా అన్పిస్తోంది: పాట రచయిత చంద్రబోస్**



ఈ రోజు నా జీవితంలో మరచిపోలేని మధుర క్షణం. నాటు నాటు సాంగ్ విశ్వవేదికపై విజయాన్ని సొంతం చేసుకుంది.. రచయితగా ఎంతో సంతోషంగా ఉంది. ఇన్ని సంవత్సరాల సినీప్రస్థానంలో 850 సినిమాల్లో 3,600 పాటలకు సాహిత్యం అందించాను.. తొలిసాంగ్‌నుంచి ఇవాల్టి వాల్తేరు వీరయ్య పాట వరకు ప్రతిపాటకు కూడ ఒక తపస్సు మాదిరిగా కష్టపడతాను.. ఇన్నాళ్లకు అన్ని సార్లు తప్పస్సు చేస్తే దేవుడు ఇపుడు కరుణించి వరం ఇచ్చినట్టుగా అన్పిస్తోంది..

**గెలుపు మాత్రమే కాదు..అంతకు మించిన విజయం: యంగ్‌టైగర్ ఎన్టీఆర్**



త్రిపుల్ ఆర్‌కి అంతార్జాతీయ వేదిక రెడ్‌కార్పెట్‌పై యంగ్ టైగర్ ఎన్టీఆర్ స్పందించారు. రాజమౌళి గారితో పని చేయటం వల్ల ఆయన ట్రాక్ రికార్డును దృష్టిలోపెట్టుకోవటం వల్ల గమనిస్తే. తప్పకుండా మేం గెలుస్తామనే నమ్మకం ఏర్పడింది. ఇపుడు మేం చూస్తున్నది కేవలం గెలుపు మాత్రమే కాదు..అంతకుమించిన విజయం మెన్నామధ్య జపాన్ లోనూ, ఇపుడు అమెరికాలోనూ అంటూ పేర్కొన్నారు.

**బ్యూటీఫుల్ టార్చర్ ఇక్కడి దాకా తీసుకొచ్చాయి: రామ్‌చరణ్**



అందమైన టార్చర్, అద్భుతమైన లుక్ మమ్మల్ని ఇక్కడిదాకా నడిపిం చాయని మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ అన్నారు. తన ఫేవరేట్ మార్వెల్ స్టార్ కెప్టెన్ అమెరికా అని అన్నారు. నాటు నాటు పాట చిత్రీకరణలో యాక్షన్ సీక్వెన్స్‌లోలో ఎక్కువగా ఎవరు గాయపడ్డారు అన్న ప్రశ్నకు చరణ్ బదులిస్తూ దాని గురించి మాట్లాడటానికి ఇప్పటికీ నా మోకాళ్లు వణుకుతున్నాయని అన్నారు. అయినా చేశామని అన్నారు. అది అందమైన టార్చర్, ఆ కష్టం, ఆవిధానం లుక్ మమ్మల్ని ఇక్కడిదాకా నడిపించాయని అన్నారు. ఇక్కడ అందరి ముందు నిల్చుని మాట్లాడగలుగు తున్నామని అంటే దానికి కారణం అదే ..ధన్యవాదాలు అని అన్నారు.




## మార్చి 31న 'భూతద్ధం భాస్కర్ నారాయణ'



మంచి చిత్రాల్లో నటిస్తూ తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న యువ హీరో శివ కందుకూరి హీరోగా రాశీసింగ్ హీరోయిన్‌గా పురుషోత్తం రాజ్‌ని దర్శకు డిగా పరిచయం చేస్తున్నారు.. స్నేహల్ జంగాల, శశిధర్ కాశీ, కార్తీక్ ముదుంబై సంయుక్తంగా మిలియన్ డ్రీమ్స్ క్రియేషన్స్, విజయ సరాగ ప్రొడక్షన్స్ బ్యానర్లపై నిర్మించి చిత్రం భూతద్ధం భాస్కర్ నారాయణ.. ఈచిత్రం మార్చి31న విడుదల కానుంది.. ఈ మేరకు పోస్టర్ ద్వారా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. శ్రీచరణ్ పాకాల, విజయ్ బుల్గానిన్ సంగీతం అందించారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుపుకుంటోంది.

## 'యుగల్' పోస్టర్ విడుదల


శ్రీ లక్ష్మీ గణసుబ్రహ్మణ్యస్వామి ప్రొడక్షన్స్ పతాకంపై నూతన నటుడు, మెగా అభిమాని జీఎస్ఎన్ నాయుడు ప్రధానపాత్రలో ప్రమోద్‌కుమార్ కథ,స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఆర్.బాలాజీ నిర్మిస్తున్న చిత్రం యుగల్. ఈచిత్రం మొదటి ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు. అనంతరం హీరో నాయుడు మాట్లాడారు. మొదట్లో గన్ని అనే టైటిల్ ను అనుకున్నామని, కానీ టైటిల్ వేరే వాళ్ల వద్ద ఉంది. తర్వాత యుగల్ టైటిల్‌ను ఖరారుచేశామన్నారు.. ఈ చిత్రాన్ని రెండు భాగా లుగా చిత్రీకరిస్తున్నట్టు తెలిపారు. కెమెరా మెన్ ప్రేమ్ జై విన్సన్ట్ కుమార్, ఫిల్మ్‌ఛాంబర్ చీఫ్ సెక్రటరీ అనుపమ్‌రెడ్డి, రాహుల్, కథ, స్క్రీన్‌ప్లే , దర్శకత్వం వహిస్తున్న ప్రమోద్‌కుమార్ మాట్లాడారు.చిత్రాన్ని పవన్ కల్యాణ్‌గారి పుట్టిన రోజు సెప్టెంబర్ 2న విడుదల చేస్తున్నామని అన్నారు.




## 'క్షణం ఒక యుగం' ఫస్ట్‌లుక్ పోస్టర్

శ్రీ రూపా ప్రొడక్షన్ పతాకంపై మనీష్, మధునందన్, లావణ్య , అక్సా ఖాన్, అలివియా ముఖర్జీ హీరో,హీరోయిన్లుగా శివబాబు దర్శకత్వంలో రూప నిర్మించిన చిత్రం క్షణం ఒక యుగం.. అన్ని కార్యక్రమాలుపూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది.. ఈసందర్భంగా మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను బ్లాక్‌బస్టర్ దర్శకుడు నక్కిన త్రినాధరావు విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. పోలీసు ఇన్వెస్టిగేషన్ గెటప్‌లో ఉన్న రూప పోస్టర్ బాగుందన్నారు.. నిర్మాత రూప మాట్లాడుతూ, సినిమాచాలా బాగా వచ్చిందన్నారుఅందరూ ఫుల్ సపోర్ట్ చేశారన్నారు.







# వంటే ఆసరాగా పట్టుదలతో..

**నష్టాలు.. కష్టాలు ఆమెని ఎంతగా బాధించాయంటే 'ఇక చనిపోవడమే మార్గం' అనుకొనేంతగా! అయితే చివరి నిమిషంలో మలుపు తిరిగిందామె జీవితం. ఈసారి ఆమె కడగళ్లపైన తిరుగుబాటు బావుటా ఎగరేశారు. వంటే ఆసరాగా పట్టుదలతో తలరాతనే మార్చుకున్నారు. బిర్యానీతో జైత్రయాత్ర సాగిస్తోన్న మాధురి ప్రయాణాన్ని తెలుసుకుందాం.**

మాది వంకమామిడి. నాకు నలుగురు అన్నదమ్ములు. అమ్మానాన్నలు చీరలపై బ్లాక్ ప్రింటింగ్ వేసి అమ్మేవారు. చిన్నప్పట్నుంచీ వాళ్లకు సాయంగా ఉండేదాన్ని. ముగ్గురం కలిసి రోజూ 15 చీరల వరకు ప్రింటింగ్ వేసేవాళ్లం. అందులో కొన్నింటిని కళాంజలికిస్తే, మరికొన్ని ఇంటికొచ్చి కొనుక్కొనేవారు. ఇంటర్ అయ్యాక కొయ్యలగూడేనికి చెందిన భాస్కర్‌తో పెళ్లైంది. మావారు మగ్గంపని చేయించిన డ్రస్ మెటీరియల్లు, పట్టు చీరలు ఎగ్జిబిషన్స్‌లో విక్రయించేవారు. మా బాబుకి నాలుగేళ్లు వచ్చేంతవరకూ నేనూ ఆయనతో వెళ్లేదాన్ని. కానీ అప్పటికే పోటీ పెరగడంతో అమ్మకాలు అంతగా ఉండేవి కావు. సమయానికి ఆమె వచ్చింది... సొంతంగా ఏదైనా చేద్దామని 25 కాసుల బంగారం అమ్మి వస్త్ర దుకాణాన్ని ప్రారంభించా. ఆ వ్యాపారంలో అప్పులే మిగిలాయి. అవి తీర్చడానికి ఉన్న ఇల్లు అమ్మేశాం. చేతిలో చిల్లిగవ్వ లేక.. పస్తులుండాల్సిన పరిస్థితి. నా ఇబ్బందుల్ని పుట్టింటి వాళ్లకి కూడా చెప్పుకోలేక చనిపోదామనుకున్నా. బాబుని అత్తింటి వాళ్లు ఎలాగూ ఆదరిస్తారన్న నమ్మకంతో మావారు, నేను ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధమయ్యాం. ఇంతలో దేవతలా మా తోటి కోడలు బియ్యం మూటతో వచ్చింది. మా కష్టం తెలిశాక మావారి తరఫువారంతా అండగా నిలబడ్డారు. మా ఆడపడుచు నన్ను మహిళాస్వయం సహాయక బృందం కార్యాలయానికి తీసుకెళ్లి రూ.3వేలు కట్టి సభ్యురాలిని చేసింది. రుణం తీసుకొని ఏదో ఒకటి చేద్దామని భరోసా ఇచ్చింది.

అనుకున్నట్టుగానే మూడు నెలల్లో నాకూ, తనకు, మరొకరికి కలిపి రూ.1,20,000 రుణం మంజూరైంది. వాళ్లిద్దరూ ఆ మొత్తం నన్నే తీసుకొని ఏదైనా వ్యాపారం చేసుకోమన్నారు. ఆ రోజు బోరున ఏడ్చా. నాకు తిరిగి జీవితాన్నిచ్చిన క్షణాలవి. నా చేతివంట రుచిగా ఉంటుందని, అదే ప్రయత్నించమని సలహా ఇచ్చారు. దాంతో ఎగ్జిబిషన్లలో క్యాంటిన్ పెట్టడానికి అనుమతి పొందాం. తొలి ప్రయత్నంగా 2017లో హైదరాబాద్ ఎగ్జిబిషన్ లో క్యాంటిన్ పెట్టాం కొంత ధైర్యం వచ్చింది.

**ఖాళీ చేతులతో...** ఆ తర్వాతి ఏడాది హైదరాబాద్ దమ్ బిర్యానీ రుచిని చూపించడానికి కేరళ వెళ్లాం. అక్కడ కురిసిన భారీవర్షాలకు రూ. లక్ష ఖరీదు చేసే సామాన్లన్నీ నీటిలో కొట్టుకుపోయాయి. ఖాళీ చేతులతో ఇంటికొచ్చాం. మరో ప్రయత్నం చేద్దామని 2019లో ఢిల్లీ ఎగ్జిబిషన్‌కెళ్లాం. మా బిర్యానీకి ఊహించని స్పందన. మొదటిరోజున 30 కేజీలు చేస్తే 5 గంటల్లోనే ఖాళీఅయ్యింది. రెండో రోజున 50 కేజీలు చేస్తే సాయంత్రానికి సేల్ అయ్యింది. తర్వాత 10 రోజులపాటు రోజూ 100 కేజీల చొప్పున బియ్యం, చికెన్ వేసి హైదరాబాద్ బిర్యానీ చేస్తే సాయంత్రమయ్యే సరికి మెతుకు మిగిలేదా కాదు. ఆ ఒక్క ఎగ్జిబిషన్‌లోనే రూ. 12 లక్షలకుపైగా బిర్యానీ విక్రయించాం. ఊహించని లాభం అది. మళ్లీ వెనక్కి చూడలేదు. నా బిర్యానీకి మంచి పేరొచ్చింది. తెలంగాణ, ఆంధ్రాసహా ఢిల్లీ, బెంగళూరు, మద్రాసు, కేరళ, లఖ్‌నవూ వంటి 25కుపైగా ఎగ్జిబిషన్లలో బిర్యానీతో లాభాలను అందుకున్నా. 20మందికి పైగా ఉపాధినిస్తున్నా. పోయిన బంగారాన్ని కొనుక్కున్నా. బాబును బాగా చదివిస్తున్నా. దేశవ్యాప్తంగా ఎగ్జిబిషన్లకు హాజరవ్వాలనేది నా లక్ష్యం. ఎగ్జిబిషన్లు అన్ని వేళలా ఉండవు కాబట్టి..ఓ క్యాంటిన్ కూడా నడుపుతున్నాం. కష్టాలొచ్చాయని ప్రాణాలు తీసుకోవడం తప్పు. ఆ రోజు మేం చనిపోయుంటే నా కొడుకు అనాథయ్యేవాడు. అందుకే కష్టంలో ఉన్నామని ఎవరైనా అంటే.. పరిష్కారం చనిపోవడం కాదని చెబుతా. సహనంతో మరొక్క అడుగు వేయడానికి కష్టపడితే.. కొత్త జీవితం మనకోసం ఎదురుచూస్తుంటుంది. తిరిగి విజయం సాధించొచ్చు. దానికి నేనే ఉదాహరణ కదా.



# 27వ పాశురం

## తిరుప్పావై

కూడారై వెల్లుమ్‌శీర్ గోవిన్దా! ఉందన్నై
ప్పాడి ప్పఱైకొణ్డు యామ్ పెఱు శమ్మానమ్
నాడుపుకళుమ్ పరిశినాల్ నన్హాక,
శూడగమే యొన్లనైయ పల్ కలనుమ్ యామణివోమ్,
ఆడైయుడుప్పోమ్ అదన్ పిన్నే పాల్ శోఱు
మూడ నెయ్ పెయ్‌తు ముళంగై వళివార
కూడియిరున్దు కుళిర్‌న్దేలో రెమ్బావాయ్॥

**ఇరవై ఏడవ పాట**

క్రూరుడైనను నినుకూడి సేవింపకోరు
గోపాల నీ గొప్ప మహిమ చేత
గోవింద నిను కొలచి గొప్ప వరములపొంది
లోకమంతట ఖ్యాతిగాంచినాము
చేతగాజులు తొడిగి, చెవులకమ్మలు తొడిగి
అరవంకీలు తొడిగి, హారముల తొడిగి
కాలగజ్జెలు తొడిగి కడియముల తొడిగి
పట్టు వస్త్రము కట్టి ఆపైన పాల అన్నము వండి
నెయ్యి మోచేయి కారునట్లు ఆరగించి ఆడిపాడి
కలసి ఉండాలి ఇకపైన కృష్ణ మనము
లోకులందరు మా గొప్పతనము మెచ్చుచుండ
మేము నోచిన మా నోము పండుచుండ !



**భావం:** శత్రువులను జయించు వాడా, కళ్యాణ గుణ సంపదలు కలవాడా, గోవిందాయను నామము గలవాడా, 'పఱ'యను సాధనము పొందుతాము. లోకమంతయు ప్రశంసించు మాదిరిగా మాకు ఈ వస్తువులిమ్ము. చెవులకు దిద్దులు, చేతికి కంకణములు, దండకడియములు అనేక రకములైన ఆభరణములు మాకుండాలి. అందమైన వస్త్రములుండాలి. రుచికరమైన పరమా న్నము, పాలతో నెయ్యి బాగా వేసి మోచేతిదాకా కారునట్లుండవలెను. నీతో కలిసి ఆరగించాలి. అదే మాకు సుఖము. సంతోషము అంటూ గోపికలు తమ ప్రతిఫలమును తెలుపుతున్నారు. **ఫలం:** జనన, మరణ ఝంఝాటం తప్పటం కొరకు

# సంక్రాంతి అరిసెలు



సంక్రాంతి దగ్గరకు వస్తోంది. పిల్లలకు పరీక్షలు వచ్చేశాయి. ఆ తర్వాత సెలవులు వస్తాయి. పండక్కి కొత్త దుస్తులు వస్తాయి. ఇంటికి రుచుల దినుసులు వస్తాయి. వంటింట్లో రుచులు మొలకెత్తుతాయి. ఈ రుచులకు ఇప్పుడే బాణలి పెట్టండి పండగ వరకు తాజాగా ఉంటాయి.

**అరిసెలకు కావలసినవి :**

బియ్యం -ఒకటింపావు కిలో బెల్లం - కిలో. నువ్వులు - టేబుల్ స్పూన్,గసగసాలు - టేబుల్ స్పూన్ నెయ్యి లేదా నూనె - ముప్పావు కేజీ.

**తయారీ :** • బియ్యాన్ని ముందు రోజు రాత్రి కడిగి నానబెట్టాలి. ఉదయాన్నే నీళ్లను వంపేసి తడిగా ఉన్నప్పుడే దంచాలి. • సన్నని రంధ్రాలున్న జల్లెడతో జల్లించి ఒక పాత్రలో వేసి అదిమి మూత పెట్టాలి. •. బెల్లాన్ని పొడి చేయాలి. • పెద్ద పాత్రలో ఒక గ్లాసు నీరు, బెల్లం పొడిని వేసి పాకం వచ్చేదాకా మరగనిచ్చి బియ్యప్పిండి వేసి కలుపుకోవాలి. • బాణలిలో నెయ్యి వేడి చేయాలి.

• పాకంపిండిని పెద్ద నిమ్మకాయంత తీసుకుని తసగసాలు, నువ్వులలో అద్ది పాలిథిన్ పేపర్ మీద పలుచగా తట్టి బాణలిలో వేయాలి.

• రెండువైపులా దోరగా కాలిన తర్వాత తీసి అరిశెల పీట మీద వేసి అదనంగా ఉన్న నెయ్యి కాలిపోయేటట్లు వత్తాలి.

• అరిశెల పీటకు బదులుగా రంధ్రాలున్న చెక్క గరిటెలు కూడా వాడవచ్చు.

• వీటితో బాణలిలో నుంచి తీసేటప్పుడే వత్తి అదనపు నేతిని బాణలి లోకి జారేటట్లు వచ్చు.

**గమనిక ...** • అరిశెమెత్తగా రావాలంటే పాకం లేతగా ఉన్నప్పుడు బియ్యపిండి కలుపుకోవాలి. • గట్టిగా ఎక్కువ తీపితో కావాలనుకుంటే పాకాన్ని కాస్త ముదరనివ్వాలి.



• ఒక ప్లేటులో నీళ్ల పోసి ఉడుకుతున్నబెల్లం మిశ్రమాన్ని స్పూనుతో కొద్ది తీసుకుని నీటిలో వేయాలి.

• దీనిని చేత్తో నొక్కి రౌండ్ చేయాలి. జారి పోకుండా రౌండ్ వచ్చిందంటే పాకం వస్తున్నట్లు. • ఆ రౌండ్‌ను పైకెత్తి ప్లేటు మీద వేసినప్పుడు మెత్తగా జారిపోకుండా అలాగే ఉంటే పాకం వచ్చినట్లు.

•. ఆ రౌండ్‌ను పైకెత్తి ప్లేటు మీద వేసినప్పుడు మెత్తగా జారి పోకుండా అలాగే ఉంటే పాకం వచ్చినట్లు. • ముదురు పాకం కావాలనుకుంటే ఆ రౌండ్ ప్లేటుకు తగిలినప్పుడు ఠంగున శబ్దం వచ్చే దాకా పాకం పట్టుకోవాలి. 8. అరిశెలు పదిహేను రోజుల వరకు తాజాగా ఉంటాయి. • తినే ముందు పెనం మీద వేడి చేస్తే అప్పుడు చేసిన అరిశెలో వేడిగా, మెత్తగా మారుతాయి. ❑

# చలిలో చర్మ సమస్యలు



చలికాలంలో చర్మ సమస్యలు ఎక్కువగా ఎదురవుతుంటాయి. వాటి నుంచి బయటపడేందుకు ఉపయోగపడే కొన్ని టిప్స్..

- చర్మం పొడారిపోకుండా ఉండడానికి చల్లని నీళ్ల కాకుండా గోరువెచ్చటి నీళ్ల వాడాలి.
- బొప్పాయి పండు ముక్కలను గుజ్జుగా చేసి అందులో ఒక నిమ్మ చెక్క పిండి పేస్టులా చేయాలి. ఆ మిశ్రమాన్ని చర్మానికి రాసుకుంటే చలికాలంలో స్కిన్ తాజాగా, మెరుస్తూ ఉంటుంది.
- ఈ సీజన్‌లో కూడా బయటకు వెళ్లే ముందు చర్మానికి సన్‌స్క్రీన్ రాసుకోవాలి.
- చర్మాన్ని రోజులో ఎన్నిసార్లు మాయిశ్చరైజ్ చేసుకుంటే అంత మంచిది.
- చలికాలంలో పెదవులు పొడిబారిపోతుంటాయి. వాటిపై చర్మం పగులుతుంది. లిప్‌బామ్ లేదా నెయ్యి రాసుకుంటే పెదవులు మృదువుగా మారతాయి.
- ఈ సీజన్‌లో పదేపదే మృతకణాలను తొలగించవద్దు.
- తక్కువ సమయంలో స్నానం ముగించడం వల్ల కూడా చర్మం పొడిబారకుండా చూసుకోవచ్చు. ❑

# ముత్యాల ముగ్గు



మౌనిక
ఖజామల్‌పూర్




15 చుక్కలు
8 వచ్చేవరకు
మధ్య చుక్కలు



కావేరి
జాహిరాబాద్







ఎం. సుమలత
జిజెసి, జెడ్‌హెచ్‌బి

17 చుక్కలు
7 వరుసలు
7 వచ్చువరకు

# ఇంటినీ స్వచ్ఛంగా..

వంట చేసేప్పుడు విడుదలయ్యే పొగ, ఇంటి మొక్కలకు కొట్టే పురుగు మందులు, క్యాండిల్స్ నుంచి వచ్చే పొగ, వంటింటి పరికరాల్లో పేరుకొనే దుమ్ము. ఇవన్నీ కాలుష్య కారకాలేదనట. దీనికి నిద్రలేమి, ఒత్తిడి వంటివీ తోడైతే ఆరోగ్యంపై దుష్ప్రభావాలు పడతాయంటున్నారు నిపుణులు. కాబట్టి.. ఇంటినీ స్వచ్ఛంగా మలుచుకోమటున్నారు. అందుకు తోడ్పడే చిట్కాలే ఇవి.

- దుమ్ము భయంతో చాలామంది కిటికీలను బంధించే ఉంచుతారు. దీంతో రూమ్ ఫ్రెష్‌నర్లు, వంట వాసనలు, దుమ్ముతో కూడిన గాలి బయటికి వెళ్లదు. ఫలితంగా ఎన్నో అనారోగ్యాలు తలెత్తుతాయి. అందుకే రోజులో కొద్దిసేపు కిటికీలను తెరవాలి.



అప్పుడప్పుడూ కబోర్డులు, డ్రాలనూ తెరిచి ఉంచాలి.

- కార్పెట్లు, రగ్గులపై దుమ్ము తేలిగ్గా చేరుతుంది. వాటిని వారానికోసారైనా శుభ్రం చేస్తుండాలి. డోర్‌మ్యాట్ వంటి వాటిని రెండు రోజులకోసారి మారుస్తూ ఉండాలి.
- వంట పూర్తయ్యాకా అయిదు నిమిషాలపాటు ఎగ్జాస్ట్ ఫ్యాన్‌ను వేసి ఉంచాలి. చిమ్నీ, అవెన్, మిక్సీ వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను వారానికోసారి శుభ్రం చేయడం తప్పనిసరి.
- చెక్క, తర్వగా భూమిలో కలిసిపోయే వాటితో చేసిన ఫర్నిచర్‌కు ప్రాధాన్యమిస్తే.. రసాయనాలు, అవి గాలిలో విడుదలవుతాయన్న భయముండదు. కర్టెన్లు, కార్పెట్‌లు, కుషన్ కవర్లు మొదలైన వాటికి మైక్రోబియల్ వస్త్రాలను ఉపయోగించడం మేలు. సూక్ష్మజీవులు, కలుషితాల సమస్య ఉండదు.
- ఇంట్లో స్వచ్ఛమైన గాలినిచ్చే మొక్కలకు ప్రాధాన్యమివ్వండి. ఐవి, స్పైడర్ ప్లాంట్, వెదురు లాంటివి ఇందుకు ఉత్తమ ఎంపిక. ఎక్కువ స్థలం లేదనిపిస్తే చిన్న మొక్కలతో నిండిన టెరారియమ్స్‌కి ప్రాధాన్యమివ్వొచ్చు. ఇంటికి అందాన్నిస్తాయి. గాలినీ స్వచ్ఛంగా మారుస్తాయి.

# కౌన్సెలింగ్‌లో మార్పు సాధ్యం

**వ్యథ**



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

**ప్రశ్న:** మా అమ్మాయికి 17 ఏళ్ళు. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నది. గత మూడు నెలలుగా విచిత్రంగా ప్రవర్తిస్తోంది. తన ఎడమ భాగం నిస్సత్తువగా మారిపోతున్నదంటుంది. ఎడమ చేయి స్పర్శకోల్పోయిందని చెపుతున్నది. మెదడులో ఎడమవైపు అలజడిగా ఉందని చెపుతుంది. తల విపరీతంగా నొప్పికి గురవుతున్నదంటుంది. తనకు ఏదీ తెలియడం లేదు. అర్థం కావడం లేదని ఏడుస్తుంది. గుండె వేగంగా కొట్టుకుంటుదని, ఊపిరి అందడం లేదని నోటితో గాలి పీల్చుకుంటుంది. ఆ దశలో శరీరం అంతా చెమటతో తడిచిపోతుంది. చాలా సేపటి తరువాత కోలుకుంటుంది. ఏమైందని ప్రశ్నిస్తే తనకేమి అర్థం కావడం లేదని బాధపడుతుంది. ఇవన్నీ ఏదో ఆవాహలక్షణాలని భూత వైద్యులకు చూపించాం. వారు అమ్మాయికి గాలి సోకిందని, పక్కింటిలో చనిపోయిన బాలుడి ఆత్మ ఆవహించి ఉండవచ్చని చెప్పారు. ఇద్దరి వద్ద మంత్రాలు వేయించి, తాయెత్తులు కట్టించినప్పటికి పెద్దగా మార్పు కనిపించలేదు. మూడవ వ్యక్తి ఏదో మంత్రం వేసి గాలిని బయటకి పంపేశారు. అయినా ఆమెలో పెద్దగా మార్పు రాలేదు. అయితే ముందుకంటే కొంత మెరుగయ్యింది. ఎందుకైనా మంచిదని న్యూరాలజిస్టు వద్దకు వెళ్ళాం. ఆయన అన్ని రకాల పరీక్షలు చేసి అమ్మాయి శారీరకంగా ఏదో మానసిక సమస్యతో బాధపడుతున్నదని, సైకియాట్రిస్టుకు చూపమని సలహాఇచ్చారు. దీంతో మాకు కొన్ని అనుమానాలు తలెత్తాయి. శరీరంలో ఎలాంటి లోపం లేకపోతే ఎడమ చేయి ఎందుకు అప్పుడప్పుడు స్పర్శ కోల్పోతుంది. విపరీతమైన తలనొప్పి రావడం, ఊపిరి అందకుండా పోవడం, విపరీతంగా చెమట పట్టడం లాంటివి ఎందుకు జరుగుతున్నాయి. మెదడులో ఎలాంటి సమస్య లేకపోతే మానసిక సమస్య ఎలా తలెత్తుతుంది. ఇలాంటి ప్రశ్నలు ఉదయించడంతో మరొక డాక్టరుకు చూపుదామని అనిపిస్తుంది. అలాగే మరింత అనుభవం ఉన్న భూత వైద్యునికి చూపడం మేలనిపిస్తుంది. ఈ మానసిక సంఘర్షణవల్ల మేము కూడా నీరసించిపోతున్నాం. ఇదిలా ఉండగా అమ్మాయి మెడిసిన్ చదవాలన్న ఉద్దేశ్యంతో ఇంటర్‌లో బైపిసి గ్రూపు తీసుకున్నది. ఈ సమస్యవల్ల మూడు నెలలుగా కాలేజీకి వెళ్ళలేదు. ఇప్పుడు కూడా వెళ్ళలేని పరిస్థితిలో ఉంది. ఈ దశలో ఆమె సమస్య ఏమై ఉంటుంది. ఆమెకు తగిన చికిత్స ఏది? చదువు కొనసాగిస్తే మంచిదా, కాదా అన్నది వివరించండి. అలాగే ఆమెను సాధారణ వ్యక్తిగా మార్చి మెడిసిన్‌లో సీటు సాధించేలా చేయవచ్చా అన్నది కూడా తెలపండి.

– ఒక సోదరి, గుంటూరు.



**జవాబు:** అమ్మా! మీరు అందించిన వివరాల ప్రకారం మీ అమ్మాయి మానసిక సమస్యతో బాధపడుతున్నదని భావించాలి. శారీరక లోపాలు ఏవీ లేకుండా శరీరంలో కనిపించే మార్పులు, నొప్పులను సైకోసొమాటిక్ డిజార్డర్ అంటారు. అంటే మనసు విపరీతమైన ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్, అలజడి, వ్యాకులతకు గురైనప్పుడు దాని ప్రభావం శరీరంపై ఉంటుంది. చేతులు, కాళ్ల చెమట పట్టడం, గుండె వేగంగా కొట్టుకోవడం, ఊపిరి అంద కుండా పోవడం శరీరంలో నొప్పులు కనిపించడం లాంటి పలు లక్షణాలు కనిపిస్తే సైకోసొమాటిక్ సమస్యగా గుర్తించాలి. కాగా మనసుకు మూలం మెదడు అయినప్పటికి ప్రతి మానసిక సమస్యకు మెదడులో లోపం ఉండదు. కొన్నిసార్లు మెదడులో లోపాలు కొన్ని రుగ్మతలకు మూలం కావచ్చు. మనసును ప్రభావితం చేసే అంశాలు చాల ఉంటాయి. ఆలోచనలు, దృక్పథం, పరిసరాలు, అనుభవాలు, భయం, ఆందోళన, ఇష్టం, అయిష్టం, నమ్మకాలు లాంటి కొన్ని అంశాలు మనసును ప్రభావితం చేస్తుంటాయి. ఒకే సమస్య ఎదురైనప్పుడు ఒక్కొక్కరు ఒక్కో విధంగా స్పందిస్తుంటారు. అంటే అలా స్పందించడానికి ఆలోచనలు దృక్పథం నమ్మకాలే మూలం. ఇక్కడ మెదడు పనితీరు ప్రధానం కాదు. అయితే మెదడు రసాయనాలలో కలిగే మార్పులు మాత్రం కొన్ని లక్షణాలకు ప్రాతిపదికగా మారతాయి. అంటే ఈ విషయం కొంత సంక్లిష్టంగా అనిపిస్తుంది. మెదడు బాగున్నప్పుడు ఒక సంఘటనకు ఒక్కొక్కరిలో ఒక విధమైన ప్రవర్తన లేదా లక్షణాలు ఎందుకు కనిపిస్తాయన్న అనుమానం వస్తుంది. మన మెదడు హార్డువేరు అయితే మనసు సాఫ్ట్‌వేరు అనుకోవాలి. పలువురి వద్ద ఒకే కంపెనీ కంపూటర్లు ఉన్నప్పటికి వారి వారి వృత్తికి అనుగుణంగా అందులో సాఫ్ట్‌వేర్‌ను ఇన్‌స్టాల్ చేసుకుంటారుకదా! అలాగే వ్యక్తులు తమ తమ ఆశలు, ఆకాంక్షలు, ఇష్టాలు లక్ష్యాలు, నమ్మకాలు ఇతర అంశాలకు అనుగుణంగా మనసు అనే సాఫ్ట్‌వేర్ నిర్మాణం చేసుకుంటారు. కాబట్టి ఆవాహాలను నమ్మడం మానేసి, న్యూరాలజిస్టు చెప్పినట్టు మీ అమ్మాయికి సైకియాట్రిస్టుకు చూపండి. లేదా అంతకంటే ముందు సైకాలజిస్టుకు చూపితే మంచిది. అతను మీ అమ్మాయి మానసిక స్థితిని విశ్లేషించి అవసరమైతే కౌన్సెలింగ్ చేసి సమస్యను తగ్గిస్తారు. మీ అమ్మాయి చదువుపట్ల భయం పెంచుకుని ఉండవచ్చు లేదా ఆమెకు కళాశాల, స్నేహితుల వద్ద ప్రతికూలతలు ఎదురై ఉండవచ్చు. అవమానం, అవహేళన, వేధింపులకు గురై ఉండే అవకాశాలు ఉన్నాయి. సైకాలజిస్టు ఆమెకు ఎదురైన సమస్యలను గుర్తించి, ఆమె స్పందించే తీరును విశ్లేషించి, తట్టుకునే శక్తిని సమకూర్చగలరు. సమస్య తీవ్రంగా ఉంటే సైకియాట్రిస్టును కలిసి మందులు వాడండి. కాగా ఆమె తెలివి తేటలు, జ్ఞానం, జ్ఞాపకశక్తి ఏకాగ్రత స్థాయిని అంచనా వేస్తే తప్ప మెడిసిన్‌లో సీటు వస్తుందా రాదా అని చెప్పలేం. ఇలాంటి మానసిక గందరగోళం ఎదుర్కొంటూ చదువులో రాణించడం కష్టమనే చెప్పాలి. కాబట్టి ముందు ఆమె సమస్యను పరిష్కరించి మంచి మార్గదర్శకం చేయిస్తే చదువులో రాణిస్తుంది. ❑

మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.
మెయిల్: cheli@vaartha.com

## ఢిల్లీకేపిటల్స్ పంత్ రాకపై గంగూలీ అప్‌డేట్!

**న్యూఢిల్లీ:** ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన టీమిండియా కీపర్ బ్యాటర్‌రిషబ్‌పంత్‌పై బిసిసిఐ మాజీ చీఫ్ గంగూలీ అప్‌డేట్ ఇచ్చాడు. ఐపిఎల్‌సీజన్‌లో ఢిల్లీ కేపిటల్స్ డైరెక్టర్ ఆఫ్‌క్రికెట్‌గా గంగూలీ బాధ్యతలుచేపట్టిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో పంత్‌గురించిన కీలక అప్‌డేట్ వచ్చాడు. తను ఢిల్లీ కేపిటల్స్ మేనేజ్‌మెంట్‌తో టచ్‌లో ఉన్నట్లు గంగూలీ వెల్లడించాడు. నాకు తెలిసినంతవరకూ రిషబ్‌పంత్ ఈ ఐపిఎల్ ఆడటంలేదు. జట్టుకు మాత్రం మంచి సీజన్ లభిస్తుంది. అయితే రిషబ్‌పంత్ ఇలా గాయపడటం మాత్రం ఢిల్లీకేపిటల్స్‌పై చాలాప్రభావం చూపిస్తుందని గంగూలీ అన్నాడు. 2019లో కూడా ఢిల్లీకేపిటల్స్‌కు సలహాదారుగా ఉన్న దాదాకు పంత్‌తో మంచి అనుబంధం ఉంది. తర్వాత బిసిసిఐ అధ్యక్షుడిగా రావడంతో గంగూలీ ఢిల్లీకేపిటల్స్‌కు వీడ్కోలుపలికాడు. ఇపుడు మళ్లీ ఆజట్టుతో కలిసాడు. ఐపిఎల్‌లో ఢిల్లీ ఫ్రాంచైజీతోనే అరంగేట్రంచేసాడు. 2021లో ఆజట్టుసారథిగా రాణించిన పంత్ జట్టును ప్లేఆఫ్స్‌కు తీసుకెళ్లాడు. గత ఏడాది మాత్రం ఆఫీట్‌సాధించలేదు. తృటిలో ఆజట్టు ప్లేఆఫ్స్ కోల్పోయింది. ఈఏడాదిఐపిఎల్‌సీజన్‌కు పంత్ దూరం అవుతున్నాడు. ముంబయిలోని కోకిలాబెన్ అంబాని ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న ఆతడు ఇటీవలే మోకాలికి శస్త్రచికిత్సను కూడాచేయించుకున్నాడు.

## రంజీలో పృథ్వీషా ట్రిపుల్‌సెంచరీ



**ముంబయి:** టీమిండియాలో చోటుకోసం ఎదురు చూస్తున్న యువక్రికెటర్ పృథ్వీషా రంజీల్లో సంచలనం సృష్టించాడు. అసోంతో జరుగుతున్న మ్యాచ్‌లోట్రిపుల్ సెంచరీతో సత్తాచాటాడు. ముంబయి తరపున ఆడుతున్న షా 383 బంతుల్లో 379 పరుగులుచేసాడు. ఈక్రమంలో 49 ఫోర్లు, నాలుగు సిక్స్‌లుబాదాడు. క్వాడ్రపుల్ సెంచరీకూడా చేసేలా కనిపించిన ముంబయి క్రికెటర్ 17 పరుగుల దూరంలో ఔట్ అయ్యాడు. ముంబయి తరపున అత్యధిక స్కోరు సాధించిన క్రికెటర్‌గా పృథ్వీషా నిలిచాడు. ఫస్ట్‌క్లాస్‌క్రికెట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరుచేసిన రెండోభారతక్రికెటర్‌గా షా నిలిచాడు. అత్యధికంగా మహారాష్ట్రకు చెందిన నింబాల్కర్ 1948:49 రంజీసీజన్‌లో సౌరాష్ట్రపై 443 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇప్పటివరకూ రెండోస్థానంలో ఉన్న సంజయ్‌మంజ్రేకర్ 377ను పృథ్వీషా వెనక్కినెట్టేసాడు. తొలిరోజు ఆటముగిసేసమయానికి 240 పరుగులతో నాటౌట్‌గా ఉన్న పృథ్వీషా. రెండోరోజు ట్రిపుల్‌సెంచరీసాధించాడు. 2021జులై తర్వాత భారత జట్టుకు ఎంపికకాని షా ఈసీజన్‌కు ముందు ఒత్తిడిలో ఉన్నాడు. అసోంపై ట్రిపుల్‌సెంచరీబాదడంద్వారా సెలక్టర్లు తనవైపు కచ్చితంగా చూడాల్సినపరిస్థితిని కల్పించాడు. మరో ఎండ్‌లోకెప్టెన్ అజింక్య రహానె సైతం సెంచరీతోసత్తాచాటాడు. దీనితోముంబై 600 పరుగులకుపైగా పరుగులుచేసింది. రంజీట్రోఫీల్లో ట్రిపుల్‌సెంచరీ, విజయ్‌హజారే ట్రోఫీలో డబుల్‌సెంచరీ, సయ్యద్‌ముస్తాక్ ఆలీట్రోఫీలో సెంచరీచేసిన ఏకైక క్రికెటర్‌గా పృథ్వీషా రికార్డు సృష్టించాడు. రంజీల్లో ట్రిపుల్‌సెంచరీబాదిన పృథ్వీషాపేరును ఆసీస్‌తోజరిగే బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీకి సెలక్టర్లుపరిశీలనలోకి తీసుకునే ఛాన్స్ ఉంది.

## ఐసిసి ర్యాంకింగ్‌లో సూర్యభాయ్




**న్యూఢిల్లీ:** ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న సూర్య శ్రీలంకపై ఓ అర్ధసెంచరీ, ఓ సెంచరీ బాదడంద్వారా తనస్థానం మరింత పటిష్టంచేసుకున్నాడు. ఈక్రమంలోనే 900 రేటింగ్ పాయింట్లు దాటేసాడు. ఈఘనత సాధించిన తొలి భారత క్రికెటర్‌గా సూర్య రికార్డుసృష్టించాడు. సూర్యమరో భారీ ఇన్నింగ్స్ ఆడితే టి20ల్లో అత్యధిక రేటింగ్ పాయింట్లుసాధించిన ఆటగాడిగా డేవిడ్‌మలాన్‌పేరిట ఉన్న రికార్డునుబ్రేక్‌చేయగలడు. ఇప్పటివరకూ ఇద్దరు ఆటగాళ్లు డేవిడ్‌మలాన్, ఆరోన్‌ఫించ్‌లు మాత్రమే టి20ల్లో 900కిపైగా రేటింగ్ పాయింట్స్‌సాధించారు. ప్రస్తుతం సూర్యఖాతాలో 908 పాయింట్లుఉన్నాయి. అత్యధికంగా డేవిడ్‌మలన్ 915 పాయింట్లుసాధించాడు. సూర్య టి20ల్లో మరో అద్భుత ఇన్నింగ్స్‌ఆడితే మలాన్ రికార్డుబ్రేక్‌చేసేస్తాడు. ఆరోన్‌ఫించ్ 2019 జులైలో 900 పాయింట్లనుసాధించగా మలాన్ 2020 చివరిలో 915 పాయింట్లుసాధించాడు. ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో రెండోస్థానంలో ఉన్న మహ్మద్‌రిజ్వాన్ ఖతాలో ప్రస్తుతం 836 రేటింగ్‌పాయింట్లు ఉన్నాయి. మిగిలిన వారెవ్వరికీ 800 రేటింగ్ పాయింట్లుకూడా లేవు. గతంలో విరాట్‌కోహ్లీ టి20ల్లో 897 రేటింగ్ పాయింట్లు సాధించడమే ఇప్పటివరకూ భారత్ తరపున రికార్డుగా ఉంది. కెఎల్‌రాహుల్ 854 రేటింగ్‌పాయింట్లుసాధించాడు. భారత్ తరపున మూడు ఫార్మాట్లలోను అత్యధిక రేటింగ్ పాయింట్లుసాధించిన క్రికెటర్‌గా కోహ్లీ రికార్డు సాధించాడు. టెస్టుల్లో అత్యధికంగా 917 రేటింగ్ పాయింట్లుసాధించిన కోహ్లీ వన్డేల్లో 911 రేటింగ్ పాయింట్లుసాదించాడు. టెస్టుల్లో భారత్ తరపున 900 రేటింగ్ పాయింట్స్ సాధించిన ఆటగాళ్లు కోహ్లీ, గవాస్కర్లుమాత్రమే.

## నేనొక చెత్తప్లేయర్ని...

### సూర్యతో చిట్‌చాట్‌లో విరాట్ కోహ్లీ

**ముంబయి:** భారత దిగ్గజంక్రికెటర్ విరాట్‌కోహ్లీ కొత్త ఏడాదిన సక్సెస్‌ఫుల్‌గ్రారారంభించాడు. 2022నుసెంచరీతో ముగించిన కోహ్లీ 2023ను సెంచరీతోఆరంభించాడు. రెండేళ్లుగా ఆశించినస్థాయిలోలేని కోహ్లీ కొత్త ఏడాదిమాత్రం మంచి ఫామ్‌లో కనిపించాడు. శ్రీలంకపై సెంచరీతోప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్‌గా నిలిచినకోహ్లీ మూడేళ్లలో తొలిసారి సెంచరీతో కొత్త ఏడాది ఆరంభించానన్నాడు. వరల్డ్‌కప్‌తోపాటు ఆసీస్‌తో జరిగే టెస్టులోకూడా ఇదే ఊపు ఉంటుందన్నధీమా వ్యక్తంచేసాడు. ఈ ఏడాది తొలిమ్యాచ్‌లో సెంచరీచేసా. ఈమ్యాచ్‌లో దాదాపు చివరివరకూ బ్యాటింగ్‌చేసానను. మానసిక ప్రశాంతత ఇలా ఆడేందుకు ఉపకరిస్తోంది. ఫామ్ బాగున్నపుడు అంతా బాగుంటుంది కానీ ఎక్కువకాలం ఆడుతున్న కొద్దీ జనం అంచనాలుపెరిగిపోతాయి.

సరిగా ఆడలేకపోతే అసహనానికి లోనవుతాం. నావిషయంలో అదేజరుగుతుంది. నేను బాగా ఆడలేకపోయాను. నేనొక చెత్తప్లేయర్‌ను ఇవన్నీ నేను అంగీకరించాలని సూర్యతో చిట్‌చాట్‌లోకోహ్లీ వెల్లడించాడు. కష్టకాలంలో నాభార్య అనుష్క, నా సన్నిహితులు నాకు ఎంతో మద్దతుగానిలిచారని, కొద్దిరోజులు రిలాక్స్ అయ్యాక ఆసియా కప్‌లో ఆడానని, ప్రాక్టీస్‌ను ఎంజాయ్‌చేయడం మొదలుపెట్టానన్నాడు. నిరాశలో ఉన్నపుడు మనల్ని మనం మరింత ముందుకునెట్టేబదులు రెండు అడుగులు వెనక్కివేయాలి. మనం ఎంతోదూరం ప్రయాణించాలన్న విషయం గుర్తుంచుకోవాలనికోహ్లీ చెప్పాడు. మొదటి వన్డే అనంతరం సూర్యకుమార్ యాదవ్‌తో కోహ్లీ సుదీర్ఘ చిట్‌చాట్ కొనసాగించాడు.





## నో ఛేంజ్.. సేమ్‌టీమ్!

### నేడు కోల్‌కతాలో రెండో వన్డే

**కోల్‌కత్తా:** శ్రీలంకతో మూడు వన్డేలసిరీస్‌లో బోణీచేసిన టీమిండియా మరో పోరుకు సిద్ధం అవుతోంది. కోల్‌కత్తాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా గురువారం జరిగే రెండో వన్డేలో అమీతుమీకి సిద్ధం అయింది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించి మరోమ్యాచ్ మిగిలుండగానే 2:0తో సిరీస్‌కైవసంచేసుకోవాలన్న పట్టుదలతో ఉంది. ఈ మ్యాచ్‌గెలుపుతో మూడో వన్డేలో బెంచ్‌బలం పరీక్షించాలన్న లక్ష్యంతోఉంది. మరోవైపు శ్రీలంక ఈమ్యాచ్‌లో ఎలాగైనా గెలిచిసిరీస్‌రేసులో నిలుస్తామని ధీమగా ఉంది. ఈమ్యాచ్‌పై ఇపుడు సర్వత్రా ఆసక్తితో ఉంది. డబుల్‌సెంచరీ హీరో ఇషాన్‌కిషన్, సెంచరీ హీరో సూర్యకుమార్‌యాదవ్ లేకుండానే తొలివన్డే బరిలోకి దిగిన టీమిండియా టాపార్డర్ బ్యాటర్ల వీరవిహారంతో అద్భుత విజయం నమోదుచేసింది. ఇద్దరికీ తోడు బంగ్లాదేశ్‌పర్యటనలో సత్తాచాటిన కుల్దీప్‌యాదవ్‌కు కూడా అవకాశం ఇవ్వకపోవడంపై విమర్శలున్నాయి. అయితే తుదిజట్టులో 11 మంది ఆటగాళ్లనే ఆడించే అవకాశం ఉండటంతో టీమ్ కాంబినేషన్ మేనేజ్‌మెంట్‌కు తలనొప్పిగా మారింది. తొలివన్డేలో అందరూ అద్భుతంగా రాణించారు. ఎలాంటి మార్పులులేకుండానే బరిలోకి దిగేఛాన్స్ ఉంది. దాంతో సూర్య, ఇషాన్, కుల్దీప్ యాదవ్‌లకు మరోసారి నిరాశే ఎదురవుతుంది. ఓపెనర్లుగా శుభ్‌మన్‌గిల్, రోహిత్‌శర్మలు తొలివన్డేలో సత్తాచాటారు తొలివికెట్‌కు ఏకంగా 143 పరుగులభారీ భాగస్వామ్యం తెచ్చారు. ఇద్దరూ అర్ధశతకాలు బాదారు. రెండో వన్డేలో కూడా వీరే ఓపెనర్లు. కోహ్లీ పాతక ఓహ్లీలా బౌలర్లపై విరుచుకుపడుతున్నాడు. నాలుగోస్థానంలో బరిలోకి దిగిన శ్రేయస్ అయ్యర్ విఫలం అయానా ఆతడికి మరో ఛాన్స్ ఇస్తారు. కెఎల్‌రాహుల్ తక్కువపరుగులేచేసిన కోహ్లీతోకలిసి కీలక భాగస్వామ్యం అందించాడు. మిడిల్ ఓవర్లలో అండగా నిలిచాడు. ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యా విఫలం అయినా వైస్‌కెప్టెన్ అయిన ఆతడిని తీసే సాహసంచేయరు. బౌలింగ్‌లో హార్థిక్ కీలకం కాబట్టి పక్కన పెట్టే ఛాన్సేలేదు. అక్షర్‌పటేల్ బౌలింగ్ బ్యాటింగ్‌లలో విఫలం అవుతున్నాడు. ఒకవేళ పక్కనపెడితే వాషింగ్టన్‌సుందర్‌జట్టులోకి వస్తాడు. తొలివన్డేలో సత్తాచాటిన పేసర్లు మహ్మద్ సిరాజ్, ఉమ్రాన్ మాలిక్, మహ్మద్‌షమీల ప్లేస్‌లకు ఢోకాలేదు. యుజ్వేంద్రచాహల్ తన మార్కు చూపించడంలేదు. ఆతడిస్థానంలో ఇస్తే కుల్దీప్‌యాదవ్‌కు ఇవ్వవచ్చు. ఇక రెండో వన్డేకు భారత్‌జట్టు రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్, హార్థిక్‌పాండ్యా, అక్షర్‌పటేల్/వాషింగ్టన్‌సుందర్, మహ్మద్ షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమ్రాన్‌మాలిక్, కుల్దీప్‌యాదవ్‌లుంటారు.

## సన్‌ఫార్మాకు అమెరికా ఝలక్

**న్యూఢిల్లీ, జనవరి 11:** దేశంలోని అగ్రగామి ఫార్మా కంపెనీల్లో ఒకటిగా గుర్తింపు పొందింది సన్‌ఫార్మా. దేశీయ అవసరాలను తీర్చుతూ విదేశాలకు కూడా కీలక మందులను ఎగుమతి చేస్తోంది. అయితే ఈ క్రమంలో అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కంపెనీకి వార్నింగ్ లెటర్ పంపింది. అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ సన్‌ఫార్మాకు చెందిన గుజరాత్ హాలోల్ ఫెసిలిటీలో తయారీ యూనిట్లో ఉల్లంఘనలను ఎత్తిచూపుతూ కంపెనీకి హెచ్చరిక లేఖను జారీ చేసింది. ఉత్పత్తుల బ్యాచ్‌ల్లో వ్యత్యాసాలను పరిశీలించడంలో వైఫల్యం, ఔషధాల తయారీలో శుభ్రపరచని పరికరాలను ఉపయోగించడం, కాలుష్యాన్ని నిరోధించడంలో విఫలమవడం వంటి కీలక ఉల్లంఘనలను ఎత్తిచూపింది. గుజరాత్ ప్లాంట్‌లో గుర్తించిన వరుస వైఫల్యాలను ఎఫ్‌డిఎ తన లేఖలో హైలైట్ చేసింది. కంపెనీ హాలోల్ ఫెసిలిటీలో పూర్త



యిన ఔషధాల కోసం కరెంట్ గుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టీస్ (సిజిఎంపి) నిబంధనలలో ముఖ్యమైన ఉల్లంఘనలను ఎఫ్‌డిఎ ఎత్తిచూపింది. తయారీ, ప్రాసెసింగ్, ప్యాకింగ్, హోల్డింగ్ కోసం కంపెనీ పాటిస్తున్న పద్ధతులు, సౌకర్యాలు లేదా నియంత్రణలు సిజిఎంపికి అనుగుణంగా లేనందున ఉత్పత్తులు కల్తీ చేయబడ్డాయని సన్‌ఫార్మా మేనేజింగ్ డైరెక్టర్ దిలీప్ షాంఘ్వీకి రాసిన లేఖలో పేర్కొంది. నవంబరు 2021లో తీవ్రమైన లోపాలను రెగ్యులేటరీ గుర్తించినట్లు తెలుస్తోంది. వివిధ బ్యాచ్‌లలో తయారైన మందులను రీకాల్ చేయడానికి కంపెనీ ఐదు నెలలు వేచి ఉండటాన్ని తప్పుబట్టారు. దీనివల్ల రోగులు ప్రమాదంలో పడే అవకాశం ఉందని అప్పట్లో ఆందోళన వ్యక్తం చేశారు. హాలోల్ తయారీ యూనిట్లో కాలుష్యాన్ని నిరోధించడానికి సన్‌ఫార్మా తగిన విధానాలను అనుసరించలేదని ఎఫ్‌డిఎ తన లేఖలో ఎత్తిచూపింది. పర్యావరణ పరిస్థితులను పర్యవేక్షించేందుకు తగిన వ్యవస్థను ఏర్పాటు చేయడంలో విఫలమైందని వెల్లడించింది. దీనిపై వివరణ ఇవ్వాలంటూ కొంత గడువు కూడా ఇచ్చింది. ఈ వార్తతో సన్‌ఫార్మా షేరు కొంత ఒడుదుడులకు లోనవుతోంది.

## ఇపిఎఫ్ఒ నుంచి కుటుంబానికి పెన్షన్

**న్యూఢిల్లీ, జనవరి 11:** ప్రైవేటు రంగంలో పనిచేసే వారికి ఉద్యోగుల భవిష్య నిధి (ఇపిఎఫ్) పేరుతో ఓ సామాజిక భద్రతా పథకాన్ని కేంద్ర కార్మిక శాఖ పరిధిలో ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ నిర్వహిస్తుంటుంది. ఇపిఎఫ్ సభ్యులు 58-60 యేళ్లకు రిటైర్ అయిన తర్వాత నుంచి ప్రతి నెలా పెన్షన్ అందుకోవడానికి అర్హులు. ఇందుకోసం ఉద్యోగుల భవిష్య నిధితోపాటు, పెన్షన్ స్కీమ్ కూడా ఒకే ఖాతా కింద కొనసాగుతుంటాయి. అయితే ఇపిఎఫ్ఒకు సంబంధించి చాలా ఫీచర్లు ఉన్నాయి. ఇపిఎఫ్‌లో ఉన్న ముఖ్యమైన ఫీచర్లలో ఒకటి, ఉద్యోగి దురదృష్టవశాత్తూ మరణిస్తే, అతడిపై ఆధారపడిన కుటుంబం




లేదా తల్లిదండ్రులు జీవించినంత కాలం పింఛను పొందేందుకు అర్హులు. ఉద్యోగి లేదా ఉద్యోగిని కోల్పోయిన తల్లిదండ్రులకు జీవించి ఉన్నంత కాలం పింఛను ఇవ్వాలని ఇపిఎఫ్ఒ నిబంధనలు చెబుతున్నాయి. కాకపోతే కొన్ని షరతులు ఇందుకు వర్తిస్తాయి. ఇందులో ప్రధానమైనది ఉద్యోగి మరణించే నాటికి పదేళ్ల సర్వీస్ పూర్తిచేసి ఉండాలి. ఒకవేళ ఉద్యోగి సర్వీస్‌లో ఉండగా, ఏదైనా ప్రమాదం లేదా వ్యాధి కారణంగా వైకల్యం పాలైనా కానీ జీవించి ఉన్నంత కాలం పింఛన్‌కు అర్హులు. ఉద్యోగి పనిచేయలేని విధంగా వైకల్యం పాలైతే పింఛను పొందేందుకు 10 యేళ్ల సర్వీసు పూర్తి చేయాలన్న నిబంధన లేదు. ఉద్యోగి వేతనం నుంచి 12శాతం ఇపిఎఫ్ఒకు వెళుతుంది. సంస్థ కూడా ఉద్యోగి తరపున 12శాతం చందా అందిస్తుంది. అందులో 8.33 శాతమే భవిష్యనిధికి వెళుతుంది. మిగిలిన 3.67 శాతం పింఛను ఖాతాకు వెళుతుంది. దీని నుంచే పెన్షన్ చెల్లింపులు చేస్తారు.

## అలాంటి ప్రయాణికులను అనుమతించొద్దు:ఎయిర్ ఇండియా

**న్యూఢిల్లీ, జనవరి 11:** రెండు దురదృష్టకర సంఘటనలతో టాటా గ్రూప్‌కు చెందిన ఎయిర్ ఇండియా మేనేజ్‌మెంట్‌లో చురుకుదనం వచ్చింది. ఇదే తరహా మరో ఘటనకు చోటు ఇవ్వరాదన్న ఉద్దేశ్యంతో కొన్ని మార్గదర్శకాలు జారీచేసింది. దురుసు ప్రవర్తనతో కూడిన ప్రయాణికుల గురించి వెంటనే సమాచారం అందించాలంటూ క్యాబిన్ క్రూ సిబ్బందికి ఆదేశాలు జారీచేసింది. ఎవరైనా ప్రయాణికుడు, ప్రయాణికులతో తోటి ప్రయాణికులకు రిస్క్ ఉంటుందని భావిస్తే వారి ప్రయాణానికి నిరాకరించాలని డ్యూటీ మేనేజర్స్, స్టేషన్ మేనేజర్‌కు సూచించింది. ప్రయాణికుల మధ్య దురుసు ఘటన ఏదైనా చోటు చేసుకుంటే, తర్వాత వారు రాజీపడినా, సంబంధిత ఘటనపై విమానం ల్యాండ్ అయిన వెంటనే ఎయిర్ పోర్ట్ అధికారులకు లిఖిత పూర్వకంగా రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ఎయిర్ ఇండియా అంతర్జాతీయ విమాన సర్వీసుల్లో మద్యం సేవించిన ఇద్దరు ప్రయాణికులు తోటి ప్రయాణికులపై మూత్ర విసర్జన చేసిన ఘటనలు వెలుగు చూడడం తెలిసిందే. వీటి తర్వాత ఎయిర్ ఇండియా తీవ్ర విమర్శలపాలైంది. వీటిపై తాము వెంటనే స్పందించి ఉండాల్సిందని టాటా గ్రూప్ చైర్ పర్సన్ చంద్రశేఖరన్ కూడా వ్యాఖ్యానించడం విశేషం.



## మారుతి నుంచి ఎలక్ట్రిక్ కారు

**ముంబై, జనవరి 11:** మారుతీ సుజుకీ ఒక ప్రత్యేకమైన డిజైన్‌తో ఎలక్ట్రిక్ కారును రూపొందించింది. దీన్ని ఆటో ఎక్స్‌పో 2023 కార్యక్రమంలో భాగంగా ప్రదర్శించింది. పోటీ సంస్థలైన టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, హ్యుండాయ్ తదితర సంస్థలు ఇప్పటికే ఎలక్ట్రిక్ కార్లను ఆవిష్కరించగా, కార్ల మార్కెట్‌లో సగానికిపైగా వాటా ఉన్న దిగ్గజ సంస్థ మారుతీ సుజుకీ ఎలక్ట్రిక్ కారును తీసుకురాలేదు. ప్రజలు ఎలక్ట్రిక్ కార్ల వినియోగం పెరిగిన తర్వాత ఈ విభాగంలో మోడళ్లను తీసుకొస్తామని మారుతీ సుజుకీ లోగడే ప్రకటించింది. అందులో భాగంగా తొలి ఎలక్ట్రిక్ కారును వాహనాల ఎగ్జిబిషన్‌లో ఆవిష్కరించింది. ఈ కారు డిజైన్ మిగతా వాటికి భిన్నమైన లుక్స్‌తో ఉండడాన్ని గమనించొచ్చు. కాకపోతే ఈ కారుకు సంబంధించి పూర్తి వివరాలను మారుతీ సుజుకీ వెల్లడించలేదు. 4,300 మిల్లీమీటర్ల పొడవు, 1,800 ఎంఎం వెడల్పు, 1,600 ఎంఎం ఎత్తుతో ఇది ఉంది. దీని పేరు ఈవీఎక్స్ ఎలక్ట్రిక్. ఈ కారులో 60 కిలోవాట్స్ అవర్ బ్యాటరీ ప్యాక్ ఉపయోగించారు. ఒక్కసారి చార్జ్‌తో 550 కిలోమీటర్ల




దూరం ప్రయాణించొచ్చు. రెండేళ్లలో ఈ కారు మార్కెట్లోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

## వాణిజ్యం

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఎఫ్ఐఐల అమ్మకాలు, ఇండెక్స్ హెవీవెయిట్ రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో బలహీనమైన ధోరణి మధ్య బుధవారం ప్రారంభ ట్రేడ్‌లో ఈక్విటీ బెంచ్‌మార్క్‌లు ప్రతికూలంగా ఆరంభమైనాయి. సెన్సెక్స్ 309 పాయింట్లు నష్టపోయి 60వేల స్థాయిని కోల్పోగా, నిఫ్టీ కూడా 89 పాయింట్లు నష్టపోయి 17,824 వద్దకు చేరుకుంది. ఆ తర్వాత నష్టాలను తగ్గించుకుని చివరికి సెన్సెక్స్ కేవలం 10పాయింట్లు నష్టపోయి 60,105వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 18 పాయింట్లు కోల్పోయి 17,895 వద్ద నిలిచింది. హిండాల్కో, సన్‌ఫార్మా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బిపిసిఎల్ వంటి షేర్లు లాభపడ్డాయి. భారతీఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్, సిప్లా,



దివీస్‌ల్యాబ్స్, అపోలో హాస్పిటల్స్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. గ్రేటర్ నోయిడాలో బుధవారం ఆటో ఎక్స్‌పో ప్రారంభం నేపథ్యంలో ఆటో స్టాక్స్‌పై ఇన్వెస్టర్లు ఫోకస్‌పెట్టారు. డాలరుతో మారకంలో రూపాయి విలువ 25పైసలు పెరిగి రూ.81.56 వద్ద నిలిచింది.

## నాతో ఐదేళ్లు పనిచేస్తే మెర్సెడెజ్ కారు: అష్నీర్ గ్రోవర్


**ముంబై, జనవరి 11:** 40 యేళ్లకే రెండు స్టార్టప్‌లను విజయవంతంగా ప్రారంభించిన అష్నీర్ గ్రోవర్, ఇప్పుడు మూడో స్టార్టప్ మొదలుపెట్టే పనిలో ఉన్నారు. భారత్ పే బోర్డు సిఇఒగా కొన్ని అవకతవకలకు పాల్పడినట్లు



ఆయనతోపాటు ఆయన భార్య మాధురి జైన్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీంతో కంపెనీలో వాటాలున్నప్పటికీ, కంపెనీకి దూరమయ్యారు. దీనిపై న్యాయస్థానంలో పోరాడుతున్నారు. షార్క్ ట్యాంక్ ఇండియా కార్యక్రమం ఏర్పాటులోనూ గ్రోవర్ పెట్టుబడులు పెట్టారు. ఇప్పుడు తాను సొంతంగా మూడో స్టార్టప్ ఆరంభిస్తున్నట్లు ప్రకటించిన ఆయన, ఆసక్తి కలిగిన వారు ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. తన కొత్త ప్రాజెక్ట్ పూర్తి దేశీయ విధానంతో ఉంటుందని ప్రకటించారు. తమ కంపెనీలో భారతీయులు ఎవరైనా పెట్టుబడులు పెటొచ్చని గ్రోవర్ తెలిపారు. వెంచర్ కేపిటలిస్టులు, ప్రైవేటు ఈక్విటీ ఇన్వెస్టర్లను దగ్గరకు రానివ్వబోమని తేల్చి చెప్పారు. మార్కెట్‌ను షేక్ చేసే వ్యాపారంతో మూడో స్టార్టప్‌ను చడీచప్పుడూ లేకుండా ప్రారంభించే పనిలో ఉన్నాం. మేము పనులను భిన్నంగా చూస్తున్నాం. కొత్త కంపెనీ కేవలం 50 మందితోనే ప్రారంభమవుతుంది. తదుపరి టోడు-ఫోడులో భాగం కావాలంటే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. మేము ఏం ప్రారంభిస్తున్నామన్నది బిలియన్ డాలర్ల ప్రశ్న అని గ్రోవర్ ప్రకటించారు. తన కొత్త స్టార్టప్‌లో ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకునే ప్రతి ఒక్క ఉద్యోగికి మెర్సెడెజ్ బెంజ్ కారును కానుకగా ఇస్తానని ఆయన వాగ్దానం చేశారు.

## గూగుల్‌పై స్టేకు ఎన్‌సిఎల్‌ఎటి నిరాకరణ

**న్యూఢిల్లీ, జనవరి 11:** ప్రముఖ టెక్ సంస్థ గూగుల్‌కు మరో షాక్ తగిలింది. ప్లేస్టోర్ విషయంలో కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఇచ్చిన ఉత్తర్వులపై మధ్యంతర ఆదేశాలు ఇచ్చేందుకు నేషనల్ కంపెనీ లా అప్పీలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌ఎటి) నిరాకరించింది. జరిమానా మొత్తం రూ.936.44 కోట్లలో 10శాతం సొమ్మును నాలుగు వారాల్లో తమ రిజిస్ట్రీ వద్ద డిపాజిట్ చేయాలని ఆదేశించింది. ఎన్‌సిఎల్‌ఎటిలో వారం వ్యవధిలోనే గూగుల్‌కు రెండు వరుస ఎదురుదెబ్బలు తగలడం




విశేషం. ప్లే స్టోర్ విధానాల్లో గుత్తాధిపత్యాన్ని గూగుల్ దుర్వినియోగం చేస్తుండడంతో సిసిఐ రూ.936.44 కోట్ల భారీ జరిమానా విధించింది. అనైతిక వ్యాపార కార్యకలాపాల నిరోధానికి చర్యలు చేపట్టాల్సిందిగా, నిర్దేశిత సమయంలోగా తన ప్రవర్తన మార్చుకోవాల్సిందిగా సిసిఐ ఆదేశించింది. అలాగే థర్డ్-పార్టీ బిల్లింగ్/ యాప్‌ల కొనుగోలుకు చెల్లింపు సేవలను వినియోగించుకోకుండా యాప్ డెవలపర్లను అడ్డుకోరాదని ఆదేశించింది. ఆండ్రాయిడ్ విషయంలో విధించిన జరిమానాపై గూగుల్ వేసిన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. జనవరి 16న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరపనుంది. సిసిఐ విధించిన రూ.1338 కోట్ల అపరాధ రుసుముపై స్టే ఇవ్వడానికి నిరాకరిస్తూ ఎన్‌సిఎల్‌ఎటి జారీచేసిన ఆదేశాలను సుప్రీంకోర్టులో గూగుల్ సవాలు చేసిన విషయం విదితమే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.